RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను

జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.

9959236324 9951247932

PUBLISHED FROM : HYDERABAD | సంపుటి : 10 సంచిక : 309 | బుధవారం 11 - 06 - 2025 | ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న ముదిరాజ్ | అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ | పేజీలు : 08 | వెల : 2 రూ/-

## నదిలో స్నానానికి వెళ్లి 8 మంది యువకులు మృతి

బనాస్ నదికి స్నానానికి వెళ్లిన 11 మంది యువకులు

ముగ్గురు సురక్షితం వారి పరిస్థితి స్థిరం

సంఘటన స్థలానికి వెళ్లిన జైపూర్ కలెక్టర్ జితేంద్ర కుమార్




2లో

## ఆస్ట్రియా స్కూల్లో కాల్పులు 10 మంది మృతి




గ్రాజ్ నగరంలోని ఓ పాఠశాలలో కాల్పుల ఘటన

కనీసం 10 మంది మృతి, పలువురికి తీవ్ర గాయాలు

నిందితుడైన విద్యార్థి స్కూల్ టాయిలెట్‌లో కాల్చుకుని ఆత్మహత్య

మృతుల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉన్నట్లు ఓఆర్ఎఫ్ కథనం

## కాళేశ్వరం కమిషన్ ముందు విచారణకు మాజీ సీఎం కేసీఆర్!



- ఉదయం 11 గంటలకు కమిషన్ ముందు హాజరు కావాలని గతంలోనే ఆదేశాలు
- ఓపెన్ కోర్టు కాకుండా ఇన్ కెమెరా ముందు విచారణకు హాజరు కానున్నట్లు తెలుస్తోంది
- మాజీ ముఖ్యమంత్రి హెూదాలో విచారణకు హాజరయ్యేలా కమిషన్ అవకాశం

కాళేశ్వరం కమిషన్ విచారణల క్లైమాక్స్‌కు చేరుకుంది. మొత్తం వ్యవహారంలో చివరగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను విచారించనుంది కమిషన్. బుధవారం(జూన్ 11) ఉదయం 11 గంటలకు కమిషన్ ముందు హాజరు కావాలని గతంలోనే ఆదేశాలందాయి. 5వ తేదీకి బదులు 11వ తేదీన విచారణకు కేసీఆర్ హాజరు అవుతానంటూ లేఖ రాశారు కేసీఆర్. కమిషన్‌కు సమాచారం ఇవ్వడంతో కేసీఆర్ విజ్ఞప్తిని కాళేశ్వరం కమిషన్ అంగీకరించింది. కాళేశ్వరం కమిషన్ ఎదుట విచారణకు హాజరుపై మాజీ సీఎం - మిగతా 2 లో

## కాంగ్రెస్ పెద్దలతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ

- ఢిల్లీలో కాంగ్రెస్ అధిష్టానంతో కీలక సమావేశం
- మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, కేసీ వేణుగోపాల్‌లతో సీఎం రేవంత్ భేటీ
- మంత్రివర్గ విస్తరణ, శాఖల కేటాయింపు, పీసీసీ కార్యవర్గం, కార్పొరేషన్ పదవులు, ఎస్సీ వర్గీకరణ, బీసీ కులగణన వంటి విషయాలు పై చర్చ
- కొందరు మంత్రుల శాఖలలో మార్పులపై చర్చ



తెలంగాణ సీఎం రేవంత్ రెడి ఢిల్లీలో పర్యటిస్తున్న సంగతి తెలిసిందే. అందులో భాగంగా నేడు కాంగ్రెస్ అధిష్టానంతో కీలక సమావేశం నిర్వహించారు. మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, కేసీ వేణుగోపాల్‌లతో సీఎం రేవంత్ జరిపిన భేటీ. రెండు గంటల పాటు సుదీర్ఘంగా సాగిన ఈ సమావేశంలో ప్రధానంగా మంత్రివర్గ విస్తరణ, శాఖల కేటాయింపు, పీసీసీ కార్యవర్గం, కార్పొరేషన్ పదవులు, ఎస్సీ వర్గీకరణ, బీసీ కుల గణన వంటి విషయాలు చర్చించినట్లు తెలుస్తోంది. ఇటీవల తెలంగాణలో జరిగిన మంత్రివర్గ విస్తరణ నేపథ్యంలో, కొత్త మంత్రులకు శాఖల కేటాయింపు, కొందరు మంత్రుల శాఖలలో - మిగతా 2 లో

## వేల మంది ముష్కరులకు పాక్ శిక్షణ




- ఎక్కడున్నా వారిని వదిలిపెట్టబోం
- పాక్ ఉగ్రవాదాన్ని ఆయుధంగా వాడడంలో ఆరితేరిన దేశమని ఎద్దేవా
- భారత వైమానిక దాడులు పాక్ సైనిక మౌలిక సదుపాయాలను తీవ్రంగా దెబ్బతీశాయి
- పాక్‌కు భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ స్ట్రాంగ్ వార్నింగ్

పాకిస్థాన్‌పై భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ మండిపడ్డారు. భవిష్యత్తులో ఉగ్రవాదులు రెచ్చగొట్టే చర్యలకు పాల్పడితే గట్టిగా బదులి స్తామని హెచ్చరించారు. టెర్రరిస్టులు ఎక్కడ ఉన్నా తిరిగి దాడి చేయడానికి వెనుకాడబోమని స్పష్టం చేశారు. ఈయూతో ఉన్నత స్థాయి వాణిజ్య చర్చల కోసం బ్రస్సెల్స్‌కు వెళ్లిన జైశంకర్, అక్కడ ఓ వార్తాపత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ వ్యాఖ్యలు చేశారు. - మిగతా 2 లో

## జులై మొదటివారంలో ఇంజనీరింగ్ కౌన్సెలింగ్ ఆగస్టు 14 నుంచి తరగతులు!

ఆగస్టు 14లోపు ఇంజనీరింగ్ కౌన్సెలింగ్ పూర్తి

ఆ తర్వాత తరగతులు ప్రారంభం

నాలుగు విద్యాసంస్థలకు నోటీసులు

రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్ వెల్లడి




## ఏటా 3 పంటల విధానం తీసుకురావాలి

- వ్యవసాయ శాఖ అధికారులకు సీఎం సూచన
- ఖరీఫ్ పంటలను తుఫాన్ల నుంచి రక్షించుకునేలా పంటకాలాన్ని ముందుకు తీసుకురావాలి
- గోదావరి, కృష్ణా డెల్టా ప్రాంతాలకు ఈ ఏడాది ముందుగానే సాగునీరు విడుదల
- 365 రోజులు సాగుభూములు పచ్చగా ఉండేలా చూడాలి
- వ్యవసాయ శాఖ అధికారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష




ఖరీఫ్ పంటలను తుఫాన్ల నుంచి రక్షించుకునేలా పంటకాలాన్ని ముందుకు తీసుకురావాలన్న ముఖ్య మంత్రి చంద్రబాబు ఆదేశాలతో వ్యవసాయ శాఖ అధికారులు కార్యాచరణ మొదలుపెట్టారు. ఇందుకు అనుగుణంగా గోదావరి, కృష్ణా డెల్టా ప్రాంతాలకు ఈ ఏడాది ముందుగానే సాగునీరు విడుదల చేశారు. అధికారులు ఈ మేరకు వివరాలను ఉండవల్లి క్యాంపు కార్యాలయంలో జరిగిన వ్యవసాయ శాఖ సమీక్షలో ముఖ్యమంత్రికి తెలిపారు. పశ్చిమ గోదావరి, ఏలూరు, కోనసీమ, తూర్పుగోదావరి, కాకినాడ, కృష్ణా జిల్లాల్లో భూములకు కాలువల ద్వారా ఇప్పటికే నీరు విడుదల చేశామని, జూలై మొదటివారంలో గుంటూరు, బాపట్ల, ప్రకాశం జిల్లాలకు నీరు ఇచ్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని వివరించారు. అలాగే రాష్ట్రంలో ఖరీఫ్ సీజన్‌లో ప్రధానంగా వరి, కందులు, వేరుశనగ, ప్రత్తిసాగు చేస్తుండగా - మిగతా 2 లో

## జాతీయ మహిళా కమిషన్ నిర్ణయం అభినందనీయం

- అమరావతి మహిళలపై వీవీఆర్ కృష్ణంరాజు నీచమైన వ్యాఖ్యలు
- జాతీయ మహిళా కమిషన్, ఛైర్‌పర్సన్ విజయ రహాత్కర్‌కు మంత్రి లోకేశ్ ప్రశంసలు
- కృష్ణంరాజుపై తక్షణ విచారణ, కఠిన చర్యలకు ఎన్‌సీడబ్ల్యూ ఆదేశం
- మహిళల త్యాగాలను అవమానించడం నేరంతో సమానమన్న లోకేశ్
- బాధితులకు సత్వర న్యాయం జరగాలని డిమాండ్




అమరావతి మహిళలపై చానల్లో జర్నలిస్టు వీవీఆర్ కృష్ణంరాజు చేసిన దారుణమైన, అవమానకరమైన వ్యాఖ్యల పట్ల ఏపీ మంత్రి నారా లోకేశ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంలో తక్షణం స్పందించి, కఠిన చర్యలకు ఉపక్రమించిన జాతీయ మహిళా కమిషన్ (ఎన్‌సీడబ్ల్యూ) ఛైర్‌పర్సన్ విజయ రహాత్కర్‌కు ఆయన ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఎన్‌సీడబ్ల్యూ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని తెలిపారు. అమరావతి కోసం పోరాడుతున్న మహిళా రైతులను కృష్ణంరాజు 'వేశ్యలు' అంటూ సంబోధించడం సిగ్గుచేటని, వారి త్యాగాలను అవమానించడమే కాకుండా ఇది నేరపూరిత చర్య అని నారా లోకేశ్ పేర్కొన్నారు. ఇటువంటి నీచమైన వ్యాఖ్యలు సమాజంలో మహిళల గౌరవానికి భంగం కలిగిస్తాయని స్పష్టం చేశారు. జాతీయ మహిళా కమిషన్ ఈ విషయంపై నిర్దిష్ట కాలపరిమితితో కూడిన విచారణకు, కఠినమైన చట్టపరమైన చర్యలకు ఆదేశించడం సరైన నిర్ణయమని లోకేశ్ అభిప్రాయపడ్డారు. ఇటువంటి చర్యల ద్వారా మహిళా వ్యతిరేకతను, అసభ్యకరమైన ప్రవర్తనను ఎంతమాత్రం సహించేది లేదనే బలమైన సందేశం వెళుతుందని ఆయన తెలిపారు. "అమరావతి ఉద్యమానికి మహిళలు వెన్నెముక వంటివారు. వారి పోరాటానికి, - మిగతా 2 లో

# మొదటిపేజీ తరువాయి

## జాతీయ మహిళా కమిషన్ నిర్ణయం అభినందనీయం



త్యాగాలకు మేమంతా అండగా నిలుస్తాం" అని నారా లోకేశ్ స్పష్టం చేశారు. అమరావతి మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారికి తగిన శాస్తి జరగాలని, బాధితులకు త్వరితగతిన న్యాయం అందించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందని లోకేశ్ ఉద్ఘాటించారు. మహిళల ఆత్మగౌరవాన్ని కించపరిచే ఎటువంటి చర్యలనైనా తీవ్రంగా పరిగణించి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.c

## నదిలో స్నానానికి వెళ్లి 8 మంది యువకులు మృతి



రాజస్థాన్‌లోని టోంక్ జిల్లాలో ఘోర ప్రమాదం జరిగింది. బనాస్ నదిలో స్నానం చేయడానికి వెళ్లి 11 మంది యువకులు అందులో మునిగిపోయారు. వీరిలో 8మంది యువకులు మరణించారని, ముగ్గురు ప్రాణాలతో బయటపడ్డారని టోంక్ ఎస్పీ వికాస్ సంగ్వాన్ పేర్కొన్నారు.పోలీసుల సమాచారం ప్రకారం, విహారయాత్రకు వచ్చిన 11 మంది యువకులు స్నానం చేయడానికి బనాస్ నదిలో దిగారు. అకస్మాత్తుగా ప్రవాహం పెరిగింది. దీంతో ప్రవాహంలో చిక్కుపోయిన వారు, అందులోనే మునిగిపోయారు. సమాచారం అందిన వెంటనే, స్థానిక అధికారులు, పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలను ముమ్మరం చేశారు. స్థానిక గజ ఈతగాళ్లు, విపత్తు నిర్వహణ బృందం సహాయంతో అధికారులు గాలింపు చర్యలు చేపట్టారు.8 మంది చనిపోయారని, ముగ్గురు సురక్షితంగా రక్షించామని వారి పరిస్థితి స్థిరంగా ఉందని ఎస్పీ తెలిపారు. విహార యాత్రకు వచ్చిన యువకులందరూ జైపూర్ నివాసితులుగా చెబుతున్నారు. సంఘటన సమాచారం అందిన వెంటనే, జైపూర్ కలెక్టర్ డాక్టర్ జితేంద్ర కుమార్ సోని టోంక్‌కు బయలుదేరారు.ఈ సంఘటనపై సీఎం భజన్‌లాల్ శర్మ ఎక్స్ వేదికగా విచారం వ్యక్తం చేశారు. బనాస్ నదిలో మునిగి యువకులు మరణించడం చాలా విచారకరమన్నారు. సమాచారం తెలిసిన వెంటనే అధికారులను అప్రమత్తం చేశానని, సహాయ చర్యలు చేపట్టాలని ఆదేశించినట్లు పేర్కొన్నారు.

## కాంగ్రెస్ పెద్దలతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ



మార్పులపై చర్చ జరిగింది. సీనియర్ మంత్రులు వివిధ శాఖలను నిర్వహిస్తున్న నేపథ్యంలో, కొన్ని శాఖలను ఇతరులకు బదిలీ చేసే అంశంపై కూడా సంప్రదింపులు జరిగాయి. నిన్న టీపీసీసీ కార్యవర్గ నియామకాలు చేపట్టగా.. పదవులు దక్కని వారికి న్యాయం చేసేందుకు వివిధ రాష్ట్ర రంగ సంస్థలకు చైర్మన్ పదవులను కట్టబెట్టే దిశగా చర్చలు జరిగాయి. తెలంగాణలో ఎస్సీ వర్గీకరణ, బీసీ కుల గణనకు సంబంధించి జనంలో ప్రాచుర్యం కల్పించేందుకు రాష్ట్రంలో భారీ బహిరంగ సభలు ఏర్పాటు చేసి, ఈ సభలకు రాహుల్ గాంధీ, ఖర్గే వంటి సీనియర్ నాయకులను ఆహ్వానించే ప్రతిపాదనలు జరిగాయని సమాచారం.మెదక్‌లో ఎస్సీ వర్గీకరణ సభ, సూర్యాపేటలో బీసీ కుల గణన సభలను నిర్వహించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్టు తెలుస్తోంది. అలాగే నాలుగు వర్కింగ్ ప్రెసిడెంట్ పదవుల భర్తీ, స్థానిక సంస్థల ఎన్నికలు, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం వంటి అంశాలు ఈ సమావేశంలో చర్చకు వచ్చినట్లు సమాచారం.

## జులై మొదటివారంలో ఇంజినీరింగ్ కౌన్సెలింగ్




జులై మొదటి వారంలో ఇంజినీరింగ్? కౌన్సెలింగ్ ఉంటుందని ఉన్నత విద్యామండలి ఛైర్మన్? బాలకిష్టారెడ్డి తెలిపారు. ఆగస్టు 14 లోపు ఇంజినీరింగ్? కౌన్సెలింగ్? ప్రక్రియ పూర్తి అవుతుందని అన్నారు. అలాగే ఆగస్టు 14 నుంచి ఇంజినీరింగ్? తరగతులు ప్రారంభిస్తామని స్పష్టం చేశారు.బీ కేటగిరీ సీట్ల అంశంపై ఇంకా స్పష్టత రాలేదన్నారు. బీ కేటగిరీ సీట్ల కేటాయింపుపై ప్రభుత్వానికి లేఖ రాశామన్నారు. సిలబస్? మార్పుపై కసరత్తు చేస్తున్నామని, కోర్సుల ఎంపికపై విద్యార్థులకు హెల్ప్?లైన్? ఏర్పాటు చేస్తామని చెప్పుకొచ్చారు. నాలుగు విద్యాసంస్థలు అనుమతి లేకుండా నడుపుతున్నారని, ఈ అనధికార విద్యాసంస్థల్లో విద్యార్థులు చేరుతున్నారని పేర్కొన్నారు. ఆ నాలుగు విద్యాసంస్థలకు లీగల్? నోటీసులు ఇచ్చామని వెల్లడించారు. నెక్స్ట్‌వేవ్, బైట్ ఎక్స్‌ఎల్ టెక్ ఎడ్?, లీప్ స్టార్ట్, ఇంటెల్లిపాత్ సంస్థలకు నోటీసులు ఇచ్చామన్నారు.వివరణ కోసం ఈనెల 13 వరకు విద్యాసంస్థలకు గడువు ఇచ్చామన్నారు. డీమ్డ్? వర్సిటీలతో ఒప్పందం చేసుకున్నట్లు విద్యాసంస్థలు తెలుపుతున్నాయని అన్నారు. అలాగే ఇంజినీరింగ్? విద్యార్థుల నుంచి ఫీజులు వసూలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. డీమ్డ్? యూనివర్సిటీల అంశం కోర్టు పరిధిలో ఉందని బాలకిష్టారెడ్డి తెలిపారు. ఉన్నత విద్యామండలిలో సంస్కరణలపై ప్రభుత్వానికి ప్రతిపాదించామని ఉన్నత విద్యామండలి ఛైర్మన్? బాలకిష్టారెడ్డి వెల్లడించారు.

**జేఈఈ కౌన్సెలింగ్ కాకుండా కౌన్సెలింగ్ చేపట్టలేం :** జేఈఈ కౌన్సెలింగ్ కాకుండా రాష్ట్రంలో కౌన్సెలింగ్? చేపట్టలేమని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులకు కౌన్సెలింగ్?కి సమయం ఉండటంతో కళాశాలల గురించి తెలుసుకోవాలన్నారు. మేం చేపట్టిన అన్ని సెట్? పరీక్షలు విజయవంతం అయ్యాయని చెప్పారు. బీ కేటగిరీ సీట్లలపై ఇంకా స్పష్టత రాలేదని, బీ కేటగిరి సీట్ల అంశం ప్రభుత్వం వద్ద ఉందని తెలిపారు. తల్లిదండ్రులు అనవసరంగా బీ కేటగిరీ సీట్ల కోసం డబ్బులు వృథా చేసుకోవద్దని సూచించారు. ఈ కేటగిరీ సీట్ల అంశంపై ప్రభుత్వానికి లేఖ రాశామన్నారు. సిలబస్? మార్పుపై కసరత్తు చేస్తున్నామని రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్? తెలిపారు.

# ఏటా 3 పంటల విధానం తీసుకురావాలి

మొదటిపేజీ తరువాయి



వేరుశనగ, ప్రత్తి సాగు తగ్గుతూ వస్తోందని, కందుల సాగుమాత్రం పెరిగిందని, వరి సాగు స్థిరంగా కొనసాగుతోందని అధికారులు చెప్పారు.

**ఇక నుంచి ఏటా 3 పంటలు**

365 రోజులు సాగుభూములు పచ్చగా ఉండేలా చూడాలని... ఇందుకోసం 3 పంటల విధానం తీసుకురావాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. వచ్చే ఏడాది వేసవిలో ఉత్తర కోస్తా, గోదావరి, కృష్ణా డెల్టా ప్రాంతాల్లోని 5 లక్షల ఎకరాల్లో వేసవి పంటలు వేయాలని చెప్పారు. అనంతపురం వంటి జిల్లాల్లో 365 రోజుల్లో కేవలం 4 నెలలే పంటలు సాగు చేసి, 8 నెలల పాటు భూములు ఖాళీగా వదిలేస్తున్నారని...దీనివల్ల భూసారం దెబ్బతింటోందని, అలాకాకుండా మిగిలిన 8 నెలలు కూడా ఏదో ఒక పంట సాగు చేసే పరిస్థితులు కల్పించాలని చెప్పారు. వచ్చే వేసవిలో జలవనరుల లభ్యత ఉన్న 141 మండలాల్లోనూ పంటల సాగు జరిగేలా రైతుల్ని సన్నద్ధం చేయాలన్నారు. ఇందులో 19 మండలాలు రిజర్వాయర్లు, 57 మండలాలు చెరువులు, 65 మండలాలు భూగర్భ జలాలపై ఆధారపడి ఉన్నాయని... వీటిని వినియోగించుకుని దిగుబడులు సాధించాలన్నారు. అలాగే వరిలో అధిక డిమాండ్ ఉన్న సన్నరకాలను పండిచేలా రైతులను ప్రోత్సహించాలని చెప్పారు.

**వరి రైతు లాభపడేలా చర్యలు :**

వరి రైతుకు ఆదాయం మరింత పెరిగే మార్గాలు చూడాలని అధికారులకు చెప్పిన ముఖ్యమంత్రి... వరిలో అంతర పంటగా గట్లపై కూరగాయలు, పండ్ల మొక్కలు పెంచే విధానాన్ని ప్రయోగాత్మకంగా అమలు చేయాలన్నారు. రైతుల పొలం మధ్యలో వెడల్పుగా అదనపు గట్లు వేసేలా అవగాహన కల్పించాలన్నారు. అవసరమైతే ఈ గట్లు నరేగా నిధులతో ఏర్పాటు చేయాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు. అలాగే వరిపంట మధ్యలో లేదా, పంట చుట్టూ ఆక్వాకల్చర్, హార్టీకల్చర్ సాగును కూడా ప్రయత్నించాలన్నారు.

**కొనుగోళ్లతో పొగాకు రైతుల్లో సంతృప్తి :**

హెచ్డీ బర్లీ పొగాకు కొనుగోళ్లు పర్చూరు ఏఎంసీలో ప్రారంభించామని, దీనిపై రైతుల్లో సంతృప్తి వ్యక్తమైందని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. హెచ్డీ బర్లీ స్థానంలో ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. కోకో, మామిడి కొనుగోళ్ల వివరాలను ఈ సందర్భంగా ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. మరోవైపు వాట్సాప్ గవర్నెన్స్ మన మిత్ర ద్వారా కొత్తగా వ్యవసాయ శాఖకు సంబంధించి 3 సేవలు అందుబాటులోకి తెచ్చామని వెల్లడించారు. పంటల బీమా, వ్యవసాయ యాంత్రీకరణ, మార్క్‌ఫెడ్‌కు సంబంధించిన సేవలను ఇకపై వాట్సప్ ద్వారా రైతులు పొందే అవకాశం కలిగిందన్నారు. రైతులకు ఆఫ్ లైన్, ఆన్ లైన్ లో కూడా వ్యవసాయ విజ్ఞానంపై అవగాహన పెంచాలని ముఖ్యమంత్రి అన్నారు.

**ఎరువుల వినియోగం తగ్గాలి :**

ఎరువులు, పురుగుమందుల వినియోగాన్ని తగ్గించి... భూసారాన్ని కాపాడేందుకు కృషి చేయాలి. ఎక్కడా ఎరువుల కొరత లేకుండా చూడాలి... ఎరువులు, పురుగుమందుల వినియోగంపై తాజా సమాచారం ఉండాలి. రాష్ట్రంలో గత ఏడాది పంటకాలంలో 39 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు వినియోగించగా, ఈ ఏడాది దానిని 35 లక్షల మెట్రిక్ టన్నులకు తగ్గించేలా చూడాలి. పల్సెస్, మిల్లెట్స్ సాగు పెరగాలి. ఈ సీజన్‌లో రైతులు కోరిన 24 గంటల్లో బ్యాంకులు రుణాలు ఇవ్వాలి.' అని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు.

# ఆస్ట్రియా స్కూల్లో కాల్పులు... 10 మంది మృతి



మొదటిపేజీ తరువాయి

ఆస్ట్రియాలోని రెండో అతిపెద్ద నగరమైన గ్రాజ్‌లో మంగళవారం తీవ్ర విషాదం చోటుచేసుకుంది. ఇక్కడి బోర్గ్ డ్రెయిర్‌షుట్జెన్‌గాస్సే పాఠశాలలో ఓ విద్యార్థి జరిపిన కాల్పుల్లో పలువురు మరణించగా, మరికొందరు గాయపడ్డారు. అనంతరం నిందితుడైన విద్యార్థి పాఠశాల టాయిలెట్‌లో కాల్చుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలుస్తోంది. ఈ ఘటనతో నగరం ఒక్కసారిగా ఉలిక్కిపడింది.స్థానిక కాలమానం ప్రకారం మంగళవారం ఉదయం 10 గంటల ప్రాంతంలో ఈ దారుణం జరిగింది. పాఠశాల భవనం లోపలి నుంచి తుపాకీ కాల్పుల శబ్దాలు వినిపించడంతో వెంటనే పోలీసులకు సమాచారం అందింది. ఆస్ట్రియా ప్రభుత్వ ప్రసార సంస్థ ఓఆర్ఎఫ్ కథనం ప్రకారం, ఈ కాల్పుల్లో కనీసం 10 మంది మరణించగా, పలువురు గాయపడ్డారు. అయితే, మృతుల సంఖ్యను అధికారులు ఇంకా అధికారికంగా ధృవీకరించలేదు. మరణించిన వారిలో విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు కూడా ఉన్నారని స్థానిక మీడియా తెలిపింది. కాల్పులు జరిపిన విద్యార్థి కూడా మరణించిన వారిలో ఉన్నాడని గ్రాజ్ నగర మేయర్ ఎల్కే ఖర్ వెల్లడించారు."డ్రెయిర్‌షుట్జెన్‌గాస్సేలోని ఫెడరల్ అప్పర్ సెకండరీ పాఠశాలలో ఈ కాల్పులు జరిగాయని" ఆస్ట్రియా పోలీసులు సోషల్ మీడియా ద్వారా ధృవీకరించారు. ప్రజలు ఆ ప్రాంతానికి దూరంగా ఉండాలని, అధికారుల సూచనలు పాటించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం, పాఠశాలను పూర్తిగా ఖాళీ చేయించి, విద్యార్థులు, సిబ్బంది అందరినీ సురక్షిత ప్రాంతానికి తరలించినట్లు పోలీసులు ఎక్స్ ద్వారా తెలిపారు. గాయపడిన విద్యార్థులకు పాఠశాలకు సమీపంలోని హెల్మట్ లిస్ట్ హాల్ అనే ఈవెంట్స్ వేదిక వద్ద వైద్య సహాయం అందిస్తున్నారు. ఈ ఘటనపై పోలీసులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. గ్రాజ్ నగరం ఆస్ట్రియాలో ఆగ్నేయ ప్రాంతంలో ఉంది. ఇక్కడ సుమారు 3 లక్షల మంది ప్రజలు నివసిస్తున్నారు.

# వేల మంది ముష్కరులకు పాక్ శిక్షణ

మొదటిపేజీ తరువాయి




**'టెర్రరిజాన్ని ఆయుధంగా వాడడంలో ఆరితేరిన దేశం పాక్'**

"ఉగ్రవాదులు పాకిస్థాన్?లో ఉంటే అక్కడికే వెళ్లి దాడుల చేస్తాం. పాక్ ఉగ్రవాదాన్ని ఆయుధంగా వాడడంలో ఆరితేరిన దేశం. పాక్?తో యుద్ధంలో జరిగిన విమానాల నష్టంపై సరైన సమయంలో తగిన అధికారులు వెల్లడిస్తారు. భారత వైమానిక దాడులు పాక్ సైనిక మౌలిక సదుపాయాలను తీవ్రంగా దెబ్బతీశాయి. రఫేల్ ఎంత ప్రభావవంతంగా ఉందో తెలియాలంటే పాకిస్థాన్‌లో నాశనమైన వైమానిక స్థావరాలే రుజువు. మే 10వ తేదీ ఉదయం మేము ఈ ఎనిమిది పాకిస్థాన్ వైమానిక స్థావరాలపై దాడి చేశాం. నా మాట నమ్మకపోతే పాక్ వైమానిక స్థావరాల ధ్వంసమైన ఫొటోలు గూగుల్?లో అందుబాటులో ఉన్నాయి. అందులో మీరు ఆ రన్ వేలు, హ్యాంగర్లను చూడొచ్చు."

**జైశంకర్, భారత విదేశాంగ మంత్రి – ఉగ్రవాదులకు జైశంకర్ స్ట్రాంగ్ వార్నింగ్**

పాకిస్థాన్ సరిహద్దు వెంబడి ఉగ్రవాదులకు శిక్షణ ఇవ్వడం, మోహరించడం కొనసాగిస్తోందని జైశంకర్ మండిపడ్డారు. వేలాది ఉగ్రవాదులకు బహిరంగంగా శిక్షణ ఇస్తోందని ఆరోపించారు. ముష్కరులకు ట్రైనింగ్ ఇచ్చి పొరుగు దేశాలపై ఉసిగొల్పుతోందని విమర్శించారు. ఉగ్రవాదులు పహల్గాం ఉగ్రదాడి లాంటి అనాగరిక చర్యలను కొనసాగిస్తే తప్పకుండా ప్రతీకారం తీర్చుకుంటామని హెచ్చరించారు. ఆ ప్రతీకారం ఉగ్రవాద సంస్థలు, ఉగ్రవాద నాయకత్వంపై ఉంటుందని స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు.

**ఉగ్రవాదుల దాడిలో 26 మంది మృతి**

ఈ ఏడాది ఏప్రిల్ లో పహల్గాంలో అమాయక పర్యటకులపై ముష్కరులు కాల్పులు జరపడంతో 26 మంది మరణించారు. ఈ ఉగ్రదాడికి పాకిస్థాన్ మద్దతు ఇచ్చిందని భారత్ ఆరోపించింది. ఈ ఆరోపణలను పాక్ తోసిపుచ్చింది. దీంతో ఇరుదేశాల మధ్య ఘర్షణ వాతావరణం ఏర్పడింది. ఈ క్రమంలో పాక్, పీఓకే లోని ఉగ్రస్థావరాలపై భారత్ మే 7న వైమానిక దాడులకు పాల్పడింది. ఈ ఘటనలో వందలాది ముష్కరులు చనిపోయారు. ఆ తర్వాత ఇరుదేశాలు పరస్పర దాడులు చేసుకున్నాయి.ఈ యుద్ధంలో రెండు దేశాలు తామే విజయం సాధించామని చెప్పుకున్నాయి. అనేక భారత యుద్ధ విమానాలను కూల్చేసినట్లు పాక్ ప్రగల్భాలు పలికింది. ఆ వాదనను భారత్ తిరస్కరించింది. ఆ తర్వాత భారత సీనియర్ అధికారి విమాన నష్టాలను అంగీకరించారు. అయితే కచ్చితమైన నష్టాన్ని వెల్లడించలేదు. కాగా, భారత్- పాక్ మధ్య మే 10న కాల్పుల విరమణ ఒప్పందం కుదిరింది.

# కాళేశ్వరం కమిషన్ ముందు విచారణకు మాజీ సీఎం కేసీఆర్!



మొదటిపేజీ తరువాయి

కేసీఆర్ కీలక నిర్ణయం తీసుకున్నారు. కాళేశ్వరం కమిషన్ ఇచ్చిన నోటీసులపై 11వ తేదీన హాజరవుతానని కాళేశ్వరం కమిషన్‌కు కేసీఆర్ సమాచారం అందజేశారు. ఆయన అభ్యర్థనను పరిగణనలోకి తీసుకుని అంగీకరించిన కాళేశ్వరం కమిషన్ విచారణ తేదీని 11వ తేదీకి వాయిదా వేసింది. ఇక ఇప్పటివరకు 17 మందిని విచారించిన కమిషన్ తదుపరి కేసీఆర్‌ను విచారణ బుధవారం చేయనుంది. రాజకీయ ప్రముఖులుగా అప్పటి ప్రభుత్వంలో మంత్రులుగా ఉన్న ఈటెల రాజేందర్ ,హరీష్ రావును ఆర్థిక, టెక్నికల్ అంశాలపై విచారించింది.ఇప్పుడు కేసీఆర్‌పై ప్రశ్నల వర్షం కురిపించనుంది కాళేశ్వరం కమిషన్. కమిషన్ ఇచ్చిన నోటీసులకు ఇవ్వాల్సిన సమాధానంపై కేసీఆర్ సుధీర్ఘ కసరత్తు చేస్తున్నట్లుగా సమాచారం. కాళేశ్వరంతో పాటు అనుబంధ ప్రాజెక్టుల నిర్మాణాల్లో జరిగిన అవినీతిని బయట పెట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో కాళేశ్వరం కమిషన్‌ను ఏర్పాటు చేసింది. ఈ క్రమంలోనే ప్రాజెక్టు నిర్మాణ సమయంలో సీఎంగా ఉన్న కేసీఆర్‌తో పాటు ఇరిగేషన్ శాఖ మంత్రిగా పని చేసిన హరీష్ రావు , ఆర్థిక శాఖ మంత్రిగా విధులు నిర్వర్తించిన ఈటెల రాజేందర్‌లను విచారణకు హాజరు కావాలంటూ కమిషన్ ఇటీవలే వారికి నోటీసులు జారీ చేసింది. ఈ నేపథ్యంలోనే హరీష్ రావు, బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్ కమిషన్ ముందు హాజరయ్యారు.కమిషన్ చైర్మన్ గా ఉన్న జస్టిస్ పీసీ ఘోష్ ఇప్పటివరకు చేసిన విచారణకు సంబంధించి అనుమానాలను, ప్రశ్నలను కేసీఆర్‌కు సంధించనున్నారు. ఇప్పటివరకు విచారణ ఒక ఎత్తు ఇప్పటి నుంచి ఒక ఎత్తు అని పొలిటికల్ సర్కిల్‌లో చక్కర్లు కొడుతోంది. కాళేశ్వరం అంతా తానీ అను చాలాసార్లు కేసీఆర్ చెప్పుకున్నారు. బీఆర్ఎస్ పార్టీ కూడా పదేపదే కాళేశ్వరం ప్రాజెక్టుకు చీఫ్ ఇంజనీర్ కేసీఆర్ అంటూ చెప్పుకొచ్చింది. ప్రధానంగా కేసీఆర్‌కు మూడు ప్రశ్నలు వేయనుంది కమిషన్.

1. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఉన్నప్పుడే మేడిగడ్డ బ్యారేజ్ కుంగిపోయింది. అప్పుడు సీఎంగా మీకు ప్రాథమికంగా వచ్చిన సమాచారం ఏంటి?
2. బ్యారేజీ కుంగిపోయిందన్న విషయం తెలియగానే అప్పటికప్పుడు ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏంటి?
3. బ్యారేజీ కుంగుబాటు తర్వాత ఎందుకని అక్కడికి ఎవరిని వెళ్లనివ్వకుండా రహస్యంగా ఉంచారు?
4. ఈ ప్రశ్నలతో పాటు కాళేశ్వరంలో ప్రాజెక్టు రీ డిజైనింగ్ సంబంధించి తీసుకున్న నిర్ణయాలు ఏంటి?
5. అప్పటి కేబినెట్‌లో ఉన్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆరోపిస్తున్నట్లుగా కాళేశ్వరం ప్రాజెక్టుకు కేబినెట్ ఆమోదం లేదా? ఉంటే దానికి ఆధారాలు ఏమైనా ఉన్నాయా?

ఇలా కేసీఆర్‌కు కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన అనేక కీలక ప్రశ్నలు అడగనున్నారు కమిషన్ చీఫ్ పీసీ ఘోష్.

మరోవైపు బీఆర్ఎస్ పార్టీ కూడా విచారణను ఎదుర్కోవడానికి సిద్ధమవుతూనే.. దీన్ని బల ప్రదర్శనకు వేదికగా వాడుకుంటుంది. బుధవారం ఉదయం 9 గంటలకు ఎర్రవెల్లి ఫామ్ హౌస్ నుంచి కేసీఆర్ బయలుదేరి 11 గంటలకి బీఆర్‌కే భవన్‌లో ఉన్న కాళేశ్వరం కమిషన్ కార్యాలయానికి చేరుకుంటారు. దాదాపుగా రాష్ట్రంలో ఉన్న బీఆర్ఎస్ ముఖ్య నేతలు అంతా ఇక్కడికి రానున్నారు. వేలాది మందితో బీఆర్‌కే భవన్ చుట్టుపక్కల ప్రాంతం నిండిపోయేలా ప్లాన్ చేసింది గులాబీ పార్టీ. జన సమీకరణతో పాటు కేసీఆర్ వెంట కమిషన్ కార్యాలయంలోకి కేటీఆర్, హరీష్ రావు, ఇతర మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు పిల్లలు ఉంటారని తెలుస్తోంది. ఇప్పటికే పోలీసులు హరీష్ రావు విచారణ సందర్భంగా కాళేశ్వరం కమిషన్ ముందున్న రోడ్డును పూర్తిగా బ్లాక్ చేశారు. ఇప్పుడు కేసీఆర్ విచారణ సందర్భంగా జీహెచ్ఎంసీ నుంచి సచివాలయం రోడ్డు వరకు పోలీసులు పూర్తిగా తమ ఆధీనంలోకి తీసుకున్నారు.ఇదిలావుంటే, ఇప్పటికే కాళేశ్వరంపై పీసీ ఘోష్ కమిషన్ 200మందికి పైగా విచారించి ఇప్పటికే 400 పేజీల నివేదికను సిద్ధం చేసింది. గత ప్రభుత్వ హయాంలో కీలక బాధ్యతలలో కొనసాగిన మాజీ సీఎస్.సోమేష్‌కుమార్, స్మిత సబర్వాల్, రజత్‌కుమార్ వంటి వారిని బహిరంగ విచారణకు పిలిచింది. ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు కాళేశ్వరంగా రూపాంతరం చెందడం మొదలు, ప్రాజెక్టు డిజైన్‌లు, అనుమతులు, నిధులకు సంబంధించిన కీలక సమాచారాన్ని రికార్డు చేసింది. ముఖ్యంగా ప్రాజెక్టు వ్యయాన్ని లక్ష కోట్లకు పెంచడంపై ఆరా తీసింది. నిర్మాణం పూర్తి కాకుండానే బకాయిల చెల్లింపుపై కూడా కూపీలాగింది. ఇక మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ విచారణతో కాళేశ్వరం కమిషన్ విచారణ తుది అంకం పూర్తి కానుంది. మొత్తంగా కాళేశ్వరం విచారణ ఎపిసోడ్‌లో బుధవారం కేసీఆర్ ఎంక్వయిరీ బిగ్ డే గా మారనుంది.

## వీ డీ సీ నూతన కమిటీఎన్నిక



**తనూర్/జూన్ 10/తెలంగాణ సేన న్యూస్ :** తనూర్ :మండలం హంగర్గ గ్రామంలో ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా ఈ సంవత్సరం కూడా వీడీసీ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది సమస్త గ్రామస్తుల తరపునుండి అధ్యక్షులుగా బొల్లిపెల్లి ధర్మపురి ఉపాధ్యక్షులు జాదవ్ ఆనందరావు పటేల్ క్యాషియర్ డాక్టర్ స్వామి లక్ష్మణప్ప తాతాజీ మాధవ్ జాయింట్ క్యాషర్ తిమ్మాపురి గోపాల పటేల్ బొల్లిపల్లి గంగాధర్ తాతాజీ గణపత్ వీళ్ళందరూ కమిటీ సభ్యులుగా నియమించడం జరిగింది అదేవిధంగా మంగళవారం రోజు పోచమ్మ బోనాలు బండార కార్యక్రమం జరుగుతున్నది.

## ఉద్యోగుల జీతాలు చెల్లించండి

### కలెక్టర్ కు సమర్పించిన వినతి పత్రం

### బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఏవి కిరణ్



**భువనగిరి ప్రతినిధి ,తెలంగాణ సేన న్యూస్ ,జూన్ 10:** ఉద్యోగులకు జీతాలు చెల్లించాలి అని ,కలెక్టర్ హనుమంతరావుకు బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఏవి కిరణ్ వినతి పత్రం సమర్పించారు. మంగళవారం పురపాలక సంఘంలో ఎన్ ఎం ఆర్ ల ఔట్ సోర్సింగ్, పారిశుధ్య , నీటి సరఫరా కార్మికుల, డాటా ఎంట్రీ ఆపరేటర్ లు ఇతర సిబ్బంది మార్చి 2025 కు సంబంధించిన వేత నాల విషయమై కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. అందుకు స్పందించి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు అని తెలిపారు. నేటికి కూడా వేతనాలు సదర్ కార్మికులకు జమ కాలేదని తెలియజేయగా, ఇట్టి విషయమై ఆర్థిక శాఖ వారికి తెలియజేయడం జరిగిందని పని పురోగతిలో కలదని వీలైనంత త్వరలో వారికి వేతనాలు జమ చేయబడుతాయని కలెక్టర్ తెలిపినట్లు పేర్కొన్నారు. మాజీ మున్సిపల్ చైర్మన్ ఎన్నబోయిన ఆంజనేయులు ,రచ్చ శ్రీనివాస్ , తదితరులు పాల్గొన్నారు.

## గాలివానకు విరిగిన విద్యుత్ పోల్లు తెగిన వైర్లు..



**లోకేశ్వరం,జూన్ 10/ ( తెలంగాణ సేన న్యూస్):**మండలంలోని సోమవారం రాత్రి గాలివానతో కురిసిన వర్షానికి జోహార్ పూర్ లెవెన్ కె.వి ఫీడర్ కు సంబంధించిన మూడు విద్యుత్ పోల్లు విరిగిపడిపోవడం జరిగింది తక్షణమే లైన్మెన్ సాయి బాబా స్పందించి పై అధికారులతో మాట్లాడి విద్యుత్ పోల్లు వేసి మరమ్మతులు చేయడం జరిగింది అనంతరం అక్కడక్కడ విద్యుత్ సరఫరా ఆగిపోవడంతో అనంతరం పలు ప్రాంతాలకు వెళ్లి తెగిన వైర్లకు కొత్త వైర్లు వేసి మరమ్మతులు చేశారు. సందర్భంగా లైన్మెన్ మాట్లాడుతూ..వర్షాకాలం రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని పంట పొలాలకు వెళ్లే రైతులు వర్షం పడితే బోరు డబ్బాలను విద్యుత్ వైర్లు ముట్ట వద్దని గాలివానకు వ్యవసాయ పంట పొలాల్లో గ్రామంలో ఎక్కడైనా విద్యుత్ తెగి కింద పడితే తక్షణమే సబ్ స్టేషన్ కు సమాచారం అందించాలని అన్నారు. గ్రామాల్లో ఇండ్లకు వెళ్లి వైర్లు కట్ అయి ఉంటే కొత్త వైర్లు వేసుకోవాలని విద్యుత్ అధికారులకు సమాచారం అందించి గ్రామంలో విద్యుత్ వైర్ల కింద ఉన్న చెట్ల కొమ్మలను కొట్టివేయాలని అన్నారు. మరమ్మతులు లోకల్ ఆపరేటర్లు పట్ట సాయిలు, పుట్టి సతీష్,తదితరులు ఉన్నారు.

## అదుపుతప్పి ఆటో బోల్తా



**ముధోల్: 10జూన్(తెలంగాణ సేన న్యూస్)** ముధోల్:మండలంలోని బోరిగాం గ్రామా నికి చెందిన రోడ్డ ముత్యం (50) అనే వ్యక్తి ఆటో అదుపు తప్పి మంగవారం మృతి చెం దినట్లు ఎస్సై బిట్ల పెర్సిస్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాలు ప్రకారం మృతుడు ముత్యం లోకేశ్వరం మండలంలోని అంత్యక్రియలకు వెళ్లి తిరిగి వస్తుండగా మండలంలోని కనకపూర్ - వడ్తాల్ మధ్యలో ఆటో అదుపు తప్పి తలకి తీవ్ర గాయాలయ్యాయి. 108 అంబులెన్స్ లో బైంసా ఆస్పత్రి తరలించారు. దీంతో చికిత్స పొందుతూ ముత్యం మృతి చెందినట్లు తెలిపారు. మృతునికి భార్య లక్ష్మి కుమార్తె కుమారుడు ఉన్నారు భార్య లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.


## శ్రీ తులసి రామాయణ కథ



ముధోల్: 10జూన్(తెలంగాణ సేన న్యూస్) : ముధోల్:మండల కేంద్రమైన ముధోల్ లోని శ్రీ పశుపతినాథ్ శివాల యం ఆవరణలో శ్రీ తులసి రామాయణం కథను శ్రీ చైతన్య మహారాజు ఆధ్వర్యంలో నిర్వ హించడం జరుగుతుందని గ్రా మ విడిసి అధ్యక్షులు విట్టల్ తెలిపారు. మంగళవారం శ్రీ తులసి రామాయణ భక్తులు గ్రామంలో శివాలయం నుండి హనుమాన్ ఆలయం, మహా లక్ష్మి మందిరాలకు ఊరేగింపు గా తులసిమాత, ఘటాలను శివాలయంలో స్థాపించారు. ఈ సందర్భంగా ఏడు రోజులపా టు ఆలయంలో శ్రీ తులసి రామాయణ కథ,సాయంత్రం 5 గంటల నుండి 6 గంటల వరకు హనుమాన్ చాలీసాను నిర్వ హించడం జరుగుతుందన్నా రు. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరుకావా లని కోరారు.ఈ కార్యక్రమంలో విడిసి అధ్యక్షులు విట్టల్, ఉపా ధ్యక్షులు పల్లె నాగేష్, కోశాధి కారి వెంకటేష్, కార్యదర్శి దశర థ్, జానకిరామ్, జయరాం, తా టివార్ రమేష్, ధర్మన్న, గ్రామ పెద్దలు తడితులున్నారు.

## రంగంలోకి దిగిన 'శివంగులు'

### సోమవారం రాత్రి కురిసిన వర్షం సహాయక చర్యల్లో పాల్గొన్న శివంగి టీం





**నిర్మల్ /జూన్ 10 /తెలంగాణ సేన న్యూస్ :** సోమవారం రాత్రి నిర్మల్ పట్టణాన్ని వణికించిన ఈదురు గాలులు, భారీ వర్షానికి బ్రహ్మపురి, షేక్సా పేట్ వంటి కాలనీల్లో పెద్దపెద్ద చెట్లు విరిగి రోడ్డు మీద అడ్డంగా పడిపోవడం వలన ఆటోలు లారీలు ఇంకా వేరే వాహనాలు ధ్వంసం అయ్యాయి. ఈ పరిస్థితిని గమనించిన జిల్లా ఎస్పీ జి. జానకి షర్మిల తక్షణమే స్పందించి, నిర్మల్ జిల్లా ప్రత్యేక మహిళా బృందమైన శివంగి టీమ్ ను రంగంలోకి దింపారు. శివంగి బృందం వెంటనే స్పందించి అక్కడికి చేరుకుని అక్కడున్న పరిస్థితులను చక్క దిద్ది, రోడ్డు కు అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించి, అక్కడ ఇబ్బంది పడిన వృద్ధులకు, ప్రజలకు సహాయం అందించారు . ఈ సహాయక చర్యల్లో, రోడ్డుకు అడ్డంగా ఉన్న వాటిని తొలగింపు కార్యక్రమం లో నిర్మల్ పట్టణ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, ఆర్ఐ అడ్మిన్ రామ్ నిరంజన్ రావ్,ఆర్ ఐ శేఖర్, ఆర్ ఎస్సై రాజశేఖర్ లు, 12 మంది శివంగి మహిళా బృందం పాల్గొన్నారు.

### ఆపరేషన్ కగార్ నిలిపివేయాలని జూన్ 14న

# జరిగే మహాధర్నాను జయప్రదం చేయండి

### సీపీఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ




**పోచంపల్లి, తెలంగాణ సేన న్యూస్:** అడవి సంపదను కార్పొరేట్లకు, విదేశీ శక్తులకు అప్పనంగా కట్టబెట్టాలని ఆలోచనతో కేంద్ర బిజెపి ప్రభుత్వం దాదాపు ఆర్నెల్లుగా చేస్తున్న మారణ హోమం ఆపరేషన్ కగార్ ని వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ, బిజెపి మినహా అన్ని పార్టీల అఖిలపక్షం ఆధ్వర్యంలో జూన్ 14న హైదరాబాద్ ఇందిరాపార్కు వద్ద తలపెట్టిన మహాధర్నాను విజయవంతం చేయాలని సీపీఐ(ఎం-ఎల్)న్యూడెమోక్రసీ పోచంపల్లి పట్టణ నాయకులు పగడాల శివ పిలుపునిచ్చారు. పోచంపల్లి పట్టణ కేంద్రంలో, మహాధర్న విజయవంతంపై ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పగడాల శివ మాట్లాడుతూ, ఈ దేశ యూనియన్ ప్రభుత్వాన్ని పరిపాలిస్తున్న బిజెపి నరేంద్ర మోడీ అమిత్ షా లు ఆపరేషన్ కగారు పేరుతో ఈ దేశంలో ఉన్న ఆదివాసులను, గిరిజనులను విచక్షణారహితంగా చంపేస్తున్నారని, మధ్యభారతంలో ముఖ్యంగా ఛత్తీస్గఢ్, మధ్యప్రదేశ్, ఝార?ండ్, ఒరిస్సా తదితర రాష్ట్రాల అడవుల్లోని ఖనిజ సంపదను ఆదానీ, అంబానీ లాంటి కార్పొరేట్లకు, అమెరికా లాంటి విదేశీ శక్తులకు కారుచౌకగా అప్పజెప్పడానికి, వారి చర్యలకు అడ్డుగా ఉన్న ఆదివాసులని అడవుల్లోంచి వెళ్ళగొట్టడానికి మావోయిస్టుల పేరుతో వందల మందిని చంపివేస్తున్నారని, అలా చంపిన తర్వాత వారి శరీరాలని అంతిమ సంస్కారాలకు సైతం కుటుంబాలకి ఇవ్వడం లేదని, హిందువుల బంధువులం, హిందూ ధర్మాన్ని గురించి మాట్లాడే బిజెపి వారికి, చనిపోయిన శరీరాలకి అంతిమ సంస్కరాలు వారి కుటుంబ సభ్యులే నిర్వహించాలని కనీస ధర్మాన్ని మరిచిపోయి, శరీరాన్ని ఇవ్వకుండా రాక్షసంగా ప్రవర్తిస్తున్నారని, ఇలాంటి చర్యలని ప్రజలు ప్రజాస్వామ్యవాదులు మేధావులు ఖండించాలని, కేంద్ర ప్రభుత్వం ఈ దేశ పౌరులపై జరుపుతున్న రాక్షసకాండను తక్షణమే నిలిపివేయాలని, మధ్యభారతంలోని సాయుధ బలగాలను వెనక్కి తీసుకోవాలనే డిమాండ్లపై ఈ నెల 14న హైదరాబాద్ ఇందిరా పార్కులో అన్ని పార్టీల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహాధర్నాకు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోతగళ్ల నరసింహ, గోరుగంటి ముత్యాలు, పాక లింగస్వామి, బోదాసు యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకం ఎత్తివేయాలని కుట్ర చేస్తున్న మోదీ ప్రభుత్వం

### సమస్యలు పరిష్కరించి పెండింగ్ వేతనాలు విడుదల

### తె.వ్య.కా. సం. ఆధ్వర్యంలో కలెక్టర్ కు వినతి పత్రం

### జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నరసింహ



**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్, జూన్ 10. :** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని ఎత్తివేయాలని, కుట్ర చేస్తుందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నరసింహ ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు.ఉపాధి హామీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ హనుమంతరావుకు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని, సంవత్సరానికి 200 రోజుల పని దినాలు కల్పించి, రోజు కూలీ,రూ .600 ఇవ్వాలని డిమాండ్ చేశారు పోరాడి సాధించుకున్న ఉపాధి హామీ పథకాన్ని మున్సిపల్ పట్టణాలు, నగర పంచాయతీల లో ఉపాధి హామీ పనులను పేదలకు, వ్యవసాయ కూలీలకు కల్పించాలని, ఉపాధి హామీ కార్మికులకు గడ్డపార, తట్ట, పారా, కొడవలి, గొడ్డలి లాంటి పనిముట్లు ఇవ్వాలని, పని ప్రదేశంలో కార్మికులకు త్రాగడానికి మంచినీరు ప్రతి గ్రామ పంచాయతి నుంచి అందించాలని, పని ప్రదేశంలో నీడ కోసం టెంట్, ప్రమాదంలో గాయ పడితే చికిత్స కోసం మెడికల్ కిట్టు ఏర్పాటు చేయాలని, నూతన జాబు కార్డు కొరకు దరఖాస్తు చేసుకున్న వారందరికి ఇవ్వాలని, నూతన పేర్లను కూడా చేర్చాలని, ఖాళీగా ఉన్న ఫీల్డ్ భర్తీ చేయాలని, పని ప్రదేశంలో కూలీలను రోజుకు రెండు సార్లు ఫోటో తీసే విధానాన్ని రద్దు చేయాని, సమ్మర్ అలవెన్సులు, నాలుగు కిలోమీటర్ల దూరం దాటితే లోకల్ ఆటో చార్జీలు చట్ట ప్రకారం ఇవ్వాలని, ఆధార్ కార్డుతో లింక్, ఆన్ లైన్ పేమెంట్ చెల్లింపులు, కొలతల ఆధారంగా వేతనాలు ఇచ్చే పద్ధతిని రద్దు చేయాలని, చేసిన పనికి వారం వారం పే స్లిప్పులు ఇవ్వాలని, ఫీల్డ్ అసిస్టెంట్లకు పెండింగ్ వేతనాలు ఇవ్వాలి, ఫీల్డ్ అసిస్టెంట్ ల ను పర్మినెంట్ చేసి నెలకు, రూ.25 ఇవ్వాలని, వాచర్ ల ను, సీనియర్ మేట్లను ప్రత్యేకంగా గుర్తించాలని, సంవత్సరం మొత్తం పనులు కల్పించాలని, అర్హత కలిగిన వారికని ఎఫ్.ఏ.లు గా ప్రమోషన్ ఇవ్వాలని, పని ప్రదేశంలో ప్రమాదం జరిగి కార్మికులు గాయ పడితే ఏ ఆసుపత్రి కలోనైనా ఉచిత వైద్యం చేయించాలని, పని చేయని రోజులలో కూడా కూలీ డబ్బులు చెల్లించాలని, పని ప్రదేశంలో ప్రమాదం జరిగి మరణిస్తే,రూ .25 లక్షల బీమా చెల్లించాలని, పని కోసం దరఖాస్తు చేసుకున్న వారికి పని ఇవ్వకుంటే చట్ట ప్రకారం నిరుద్యోగ భృతి చెల్లించాలని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన సోషల్ ఆడిట్ కమిటీలో వ్యవసాయ కార్మిక సంఘం ప్రతినిధులకు కూడా అవకాశం కల్పించాలని, గత ఎనిమిది సంవత్సరాలుగా ఒకే మండలంలో పనిచేస్తున్న ఏపీఓ లను వెంటనే మార్చాలని, ఖాళీగా ఉన్న ఏ పీ ఓ పోస్టులను భర్తీ చేయాలని జిల్లా కలెక్టర్ కి ఇచ్చిన వినతి పత్రం ద్వారా ప్రభుత్వాన్ని నర్సింహ డిమాండ్ చేసినారు.

# కోమినేని అరెస్ట్ ముమ్మాటికి రాజకీయ కక్షే

### నిర్మల్ జిల్లా కేంద్రంలో టి యు డబుల్ జే ఐ జే యు ఆధ్వర్యంలో గాంధీ విగ్రహం ముందు నిరసన




**నిర్మల్ టౌన్ /జూన్ 10/తెలంగాణ సేన న్యూస్ :** సీనియర్ జర్నలిస్ట్ కోమినేని శ్రీనివాసరావుని అరెస్టు చేయడం మూమ్మాటికి ఇది రాజకీయ కక్షేన్నాని టీయూడబ్ల్యూజేయు జిల్లా ప్రధాన కార్యదర్శి వేంక గారి భూమయ్య అన్నారు. మంగళవారం రోజున నిర్మల్ జిల్లా కేంద్రంలో ర్యాలీగా వెళ్లి గాంధీ విగ్రహం ముందు నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజురోజుకు పత్రికలపై మీడియాపై జరుగుతున్న దాడి ఇది ఏమైనా చర్యనని, జర్నలిస్టుపై అక్రమ కేసులు పెడుతూ భయాందోళన గురి చేయడం ప్రజాస్వామ్యాన్ని బంధి చేయడమే అవుతుందన్నారు. రాజకీయ కక్ష సాధింపుల కోసం విశ్లేషణ చేసిన జర్నలిస్టులపై అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేయడం ఎంతవరకు సమంజసం అని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కోమినేని శ్రీనివాస్ని వెంటనే విడుదల చేయాలని లేని పక్షంలో తీవ్రస్థాయిలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. రెడ్ బుక్కులు తయారు చేసుకొని అమలు చేయడం ఏమిటని..? రెండు బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారని ప్రశ్నించారు. ప్రజా సమయంలో ప్రభుత్వాలు ప్రజలకు చేసే కార్యక్రమాలపై విశ్లేషణలు చేస్తూ వివరించడం తప్పేనా అని ప్రశ్నించారు. పత్రికలలో ఛానల్ లో విశ్లేషణ చర్చ నడిపే జర్నలిస్టులకు ఆపదించడమే విచిత్రంగా ఉంది అన్నారు. ఇప్పటికైనా ప్రజాస్వామ్యాన్ని రక్షించాలంటే జర్నలిస్టులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేసి కోమినేని శ్రీనివాసరావును వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ యూనియన్ నాయకులు ఉపాధ్యక్షులు గుమ్మల అశోక్, పోశెట్టి, వేణు, జిల్లా కోశాధికారి ప్రశాంత్ ,సంయుక్త కార్యదర్శి జల్ద మనోజ్, రాజు, కైలాస్, జిల్లా నాయకులు రవి, పూర్ణచంద్, ప్రచార కార్యదర్శి రాజేశ్వర్ వివిధ రిపోర్టర్లు సాక్షి స్టాఫ్ రిపోర్టర్ శ్రీధర్, అల్లం అశోక్, మహేష్ శివ, రామేశ్వర్, రాహుల్ గౌడ్, రంజిత్, రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇరుకుల్ల రామకృష్ణ సేవలు అభినందనీయం జగ్గయ్యగారి శేఖర్

### గజ్వేల్ లో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఇరుకుల్ల రామకృష్ణ జన్మదిన వేడుకలు

### ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలు








**తెలంగాణ సేన న్యూస్: :** వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఆర్యవైశ్య మహాసభ యువజన అధ్యక్షుడు ఇరుకుల్ల రామకృష్ణ జన్మదినం సందర్భంగా మంగళవారం సిద్ధిపేట జిల్లా గజ్వేల్ లో వాసవి క్లబ్ గజ్వేల్ ప్రజ్ఞాపూర్, ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ముందుగా అంగడిపేట హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు అర్చనలు నిర్వహించి, దాదాపు 500 మందికి పులిహోర పంపిణీ చేసి అనంతరం మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న గజ్వేల్ ప్రజ్ఞాపూర్ వాసవి క్లబ్ అధ్యక్షుడు జగ్గయ్యగారి శేఖర్, గజ్వేల్ మాజీ ఉప సర్పంచ్ నంగునూరి సత్యనారాయణ, మాట్లాడుతూ మానవ సేవే మాధవ సేవ అని వాసవి క్లబ్ ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఇరుకుల్ల రామకృష్ణ జన్మదినం సందర్భంగా వారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు, ఈ కార్యక్రమంలో సిద్ది బిక్షపతి, అత్తెల్లి లక్ష్మయ్య,గంగిశెట్టి వెంకటేశం, గౌరీ శంకర్, కాశీనాథ్,ఉప్పల కృష్ణమూర్తి, అత్తెల్లి రాజేశం, కైలాస ప్రశాంత్, ఉమేష్, బల్లి నాగరాజు, సిద్దేశ్వర్, శ్రీహరి , ఉప్పల చంద్ర శేఖర్, గందే సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## గవర్నర్ పర్యటన కు పకడ్బందీ ఏర్పాట్లు

### జూన్ 12 న పోచంపల్లికి విష్ణుదేవ్ వర్మ



**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్ ,జూన్ 10 :** గవర్నర్ పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అధికారులను , కలెక్టర్ హనుమంతరావు ఆదేశించారు. మంగళవారం జూమ్ మీటింగ్ ద్వారా వివిధ శాఖల అధికారులతో రాష్ట్ర గవర్నర్ పోచంపల్లి.కి రానున్న సందర్భంగా అన్ని ఏర్పాట్లు త్వరగా తిన పూర్తి చేయాలని సమీక్షించారు. రెవెన్యూ , పోలీస్,చేనేత జౌళి శాఖ, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ,జిల్లా ఉద్యాన శాఖ, డి. ఎం సివిల్ సప్లైస్, జిల్లా వైద్య శాఖ, జిల్లా ఫైర్ ఆఫీసర్, జిల్లా పౌర సంబంధాల శాఖ,జిల్లా అటవీ శాఖ, ఫుడ్ సేఫ్టీ,జిల్లా పౌర సరఫరాల శాఖ, పోలీస్, మున్సిపల్ కమిషనర్ పోచంపల్లి ,తదితర శాఖల ఏర్పాట్ల పై అధికారుల తో కలెక్టర్ మాట్లాడారు. వివిధ శాఖల అధికారులు సంపూర్ణ సమన్వయంతో ఏర్పాట్లను పకడ్బందీగా సకాలంలో పూర్తి చేయాలన్నారు. హ్యాండ్ లూం టెక్స్ టైల్స్ సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు.భద్రత ఏర్పాట్లు, శాంతి భద్రతలు, పూర్తి స్థాయిలో చేయాలని పోలీస్ శాఖ అధికారులను, అగ్నిమాపక పరికరాల సేవలను అందుబాటులో ఉంచాలని అగ్నిమాపక శాఖను, అవసరమైన వైద్య ఏర్పాట్లు చేయాలని ఆరోగ్య శాఖను, శానిటేషన్ చేయించాలని, సంబంధిత శాఖల ఏర్పాట్ల పై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. జూమ్ మీటింగ్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## చుచుంద్ లో బడి బాట కార్యక్రమం




**బైంసా/జూన్ 10/తెలంగాణ సేన న్యూస్.:** ఈ నెల 12 నుండి పాఠశాలలు ప్రారంభం కాబోతున్న సందర్భంగా విద్యార్థులందరికీ అవగాహన కల్పిస్తూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని నిర్వహిస్తున్న బడి బాట కార్యక్రమము అన్ని గ్రామాలలో విజయవంతంగా జరుగుతుంది. ఈ సందర్భంగా బైంసా మండలం చూచుంద్ గ్రామంలోని ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు అడ్మిషన్ కొరకు ఇంటింటికి తిరుగుతూ బడి బాట కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు మంతెన వెంకటేష్, ఉపాధ్యాయులు పెద్దకాపు గజ్జరం, ముతన్న, గంగాధర్. గౌతంలు పాల్గొన్నారు.

## నర్సంపేట పట్టణ టిఆర్ఎస్ పార్టీ సమావేశం



**నర్సంపేట తెలంగాణ సేన :** బిఆర్ఎస్ పట్టణ పార్టీ అధ్యక్షుడు నాగల్లి వెంకట్ నారాయణ గౌడ్ అధ్యక్షతన సిటిజెన్ క్లబ్ లో నర్సంపేట పట్టణ వార్డు ముఖ్యులు, క్లస్టర్ బాధ్యులతో పార్టీ మీటింగ్ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ రాష్ట్ర రైతు సమన్వయ మాజీ డైరెక్టర్ రాయిడి రవీందర్ రెడ్డి హాజరై మాట్లాడారు..నర్సంపేట మున్సిపాలిటీని అభివృద్ధి చేసింది బిఆర్ఎస్ పార్టీ మాత్రమే..మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి తెచ్చిన నిధులతోనే నర్సంపేట పట్టణంలో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నవి.. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలు 420 హామీలను నెరవేర్చలేదు. రేవంత్ రెడ్డి సర్కార్ పట్ల ప్రజలు తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారు. స్థానిక కాంగ్రెస్ నాయకుల అరాచకాలను ప్రజలలోకి తీసుకెళ్లాలి.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 18 నెలలు గడిచిన మున్సిపాలిటీ అభివృద్ధికి ఒక రూపాయి నిధులు కూడా తీసుకురాలేదు.. అశాస్త్రీయంగా గ్రామాలను మున్సిపాలిటీలో కలిపారు ప్రజలతో ఎలాంటి అభిప్రాయం తీసుకోలేదు. రాజకీయంగా ఎదుర్కోలేక కుట్ర పూరితంగా వార్డుల విభజన చేసారు. ప్రజల అభిప్రాయాలకు భిన్నంగా వార్డుల విభజన జరిగింది. వార్డుల వారీగా కేటాయించిన ఓటర్ల సంఖ్యలో తీవ్ర వ్యత్యాసం కనిపిస్తుంది. అధికారులు,అధికార పార్టీ నాయకుల ఒత్తిళ్లకు లోను కాకుండా విభజనను పునఃసమీక్షించి శాస్త్రీయ పద్ధతిలో వార్డుల విభజన జరగాలని కోరుతున్నాము. నిజమైన పేదలకు అర్హులకు సంక్షేమ పథకాలు అందడం లేదు, పేదలను మభ్యపెట్టి లబ్ధి పొందాలనుకుంటున్నారు. భవిష్యత్తులో పార్టీ కార్యకర్తలు నాయకులు సమిష్టిగా కలిసికట్టుగా పనిచేసి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని కోరుతున్నాము.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు లెక్కల విద్యాసాగర్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు నామాల సత్యనారాయణ, క్లస్టర్ బాధ్యులు మోతే జయపాల్ రెడ్డి,మచ్చిక నరసయ్య,బండి రమేష్ ,రాంప్రసాద్,కడారి కుమారస్వామి,బండి ప్రవీణ్,పట్టణ ప్రధాన కార్యదర్శి వెన్నుముద్దల శ్రీధర్ రెడ్డి,మహిళా విభాగం అధ్యక్షురాలు వాసం కరుణ,మాజీ కౌన్సిలర్స్,పట్టణ కమిటీ బాధ్యులు,వార్డు అధ్యక్షులు,యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అల్పాహార పంపిణీ



**తెలంగాణ సేన :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రభుత్వ దవాఖాన వద్ద లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత అల్పాహార పంపిణీ మంగళవారం 4 సంవత్సరం 346వ రోజుకు చేరుకుంది ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ అధ్యక్షులు మల్లేశం గౌడ్ మాట్లాడుతూ మానవసేవే మాధవసేవ అని లయన్స్ క్లబ్ సభ్యుల సహకారంతో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా ఈ రోజు నుండి వచ్చి 15 రోజుల వరకు కీర్తిశేషులు దుబకుంట గాలయ్య జ్ఞాపకార్థం వారి కుమారుడు దూబకుంట లచ్చలు కుటుంబ సభ్యుల సహకారంతో అల్పాహారం పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు, ఈ కార్యక్రమంలో లయన్ నేతి శ్రీనివాస్, లయన్ దొంతుల సత్యనారాయణ, లయన్ విజయభాస్కర్, దూబకుంట లచ్చులు,రాము తదితరులు పాల్గొన్నారు

# జె ఈ ఈ ర్యాంకర్ కు సన్మానం



**కుంటాల/జూన్ 10/తెలంగాణ సేన న్యూస్ :** కుంటాల మండల కేంద్రానికి చెందిన అట్టోలి సంజీవ్ కుమార్,ప్రభ దంపతుల కుమారుడు రుతిక్ కుమార్ జేఈఈ అడ్వాన్స్ ఆల్ ఇండియా ఓబిసి 137 ర్యాంకు సాధించిన సందర్భాన్ని స్మరించుకొని మంగళవారం కుంటాల కు చెందిన ఫ్రెండ్స్ అసోసియేషన్ బాల్యమిత్రులు విద్యార్థిని ఘనంగా సన్మానించారు, ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత అవకాశాలను అందిపుచ్చుకోవాలని ఈ ఆకాంక్షించారు, ఈ కార్యక్రమంలో గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం డివిజన్ అధ్యక్షులు మోహన్, వ్యవసాయ విస్తీర్ణ అధికారి జుట్టు జైపాల్, ఫ్రెండ్స్ అసోసియేషన్ అధ్యక్షులు వెంగళరావు, గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు,

# సీడ్స్ షాపును సందర్శించిన డడిబిఆర్పి ఇమ్మడి బాబు



**నర్సంపేట తెలంగాణ సేన :** దళిత బహుజనుల రాజ్యాధికారం కోసం పోరాటం డిబిఆర్పి వ్యవస్థాపక అధ్యక్షులు ఇమ్మడి బాబు నర్సంపేట లోని పలు సీడ్స్ సప్లై షాపులను సందర్శించి గవర్నమెంట్ రేటు ఎంత ఉన్నదని అడిగితెలుసుకోవడం జరిగింది. మరి వర్షాకాలము ముందుగా రావడంతో రైతులు ఎంతో ఉత్సాహంగా విత్తనాలు వేసుకోవాలని షాపులకు వచ్చి విత్తనాలు కొనుగోలు చేసుకుంటున్నారు కానీ గత సంవత్సరం చూసుకుంటే మంగళసూదు కంపెనీ మూలాన రైతులకు దిగుబడి రాక నష్టాలు జరిగినవి ఈ సంవత్సరం కలెక్టర్ కల్తీ విత్తనాల అమ్మిన బ్లాకులో రేటు ఎక్కువ అమ్మిన సీడ్స్ సప్లై షాపులను సీజ్ చేసి వారిపై చట్టపరమైన కేసు పెట్టాలని చెప్పినారు మరి ఒక నర్సంపేట నే కాదు ఏదో ఒకచోట బ్లాక్ లో అమ్మడం కల్తీ విత్తనాలు ఇవ్వడం జరుగుతూనే ఉన్నది. కానీ అగ్రికల్చర్ అధికారులు చూచి చూడనట్టే వ్యవహరిస్తున్నారు ఇలాంటి బ్లాక్ ల మీద కల్తి విత్తనాలు అమ్మిన షాపులను లైసెన్సులు వెంటనే రద్దు చేయాలని డిబిఆర్పి సంఘమును డిమాండ్ చేయుచున్నాము.

# అర్చకులను ఆదుకునేందుకు ప్రభుత్వం ముందుకు రావడం హర్షనీయం

## మునుగోడు నియోజకవర్గం బ్రాహ్మణ సంఘ అధ్యక్షుడు, డిడిఎన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చిరువెల్లి ప్రవీణ్ శర్మ



**చండూరు, తెలంగాణ సేన :** తెలంగాణ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ అర్చక ఉద్యోగులకు మరియు డిడిఎన్ అర్చకుల సంక్షేమం కొరకు ప్రభుత్వం అర్చక సంక్షేమ నిధి నుండి విద్య వైద్యము వివాహ గ్రాండ్ ఉపనయన గ్రాంటు దహన ఖర్చులు, గ్రాడ్యుటి మరియు అంగ వికలాంగులైన వారికి ఆర్థిక సహాయం అందించుటకు ముందుకు రావడం చాలా హర్షనీయమని మునుగోడు నియోజకవర్గం బ్రాహ్మణ సంఘ అధ్యక్షుడు, డిడిఎన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చిరువెల్లి ప్రవీణ్ శర్మ మంగళవారం అప్పుడు ప్రకటనలో అన్నారు. మారుతున్న కాలాన్ని బట్టి అర్చకుల యొక్క ఆర్థిక పరిస్థితి మెరుగుపడాలని ముందుకు రావడం చాలా సంతోషకరమని ప్రభుత్వానికి మునుగోడు నియోజకవర్గం మరియు డిడి అర్చకుల తరఫున ధన్యవాదాలు తెలిపారు.

# తుమ్మలపల్లి జాతర లెక్కల పై అనుమానాలు....!

## దేనికి ఎంత ఖర్చు చేసింది స్పష్టత ఇవ్వని అధికారులు?

**చండూరు, తెలంగాణ సేన:** నల్గొండ జిల్లా చండూరు మండలం తుమ్మలపల్లి లోని ప్రసిద్ధ రామలింగేశ్వర స్వామి జాతరకు సంబంధించి ఆదాయ వ్యాయాలపై పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఎంత ఆదాయం వచ్చింది ఎంత ఖర్చు చేసింది స్పష్టత లేదని గ్రామస్తులు సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దేనికి ఎంత ఖర్చు చేసింది అనాపైసాతో సహా లెక్కలు బయటికి చెప్పాలని డిమాండ్ చేస్తున్నారు. ఏర్పాట్ల విషయంలో ఎక్కువ మొత్తంలో చెల్లింపులు చేసి కమిషన్లు పొందారు అనే ఆరోపణలు కూడా వినపడుతున్నాయి. బంగారం, వెండి ఎంత వచ్చింది వాటిని ఎక్కడ భద్రపరిచిందనే విషయం పైన పొంతన లేని సమాధానాలు వస్తున్నాయని గ్రామానికి చెందిన కొందరు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు ఈ విషయం పైన దృష్టి సారించి. లెక్కలను బహిర్గతం చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

# తేనెటీగల దాడిలో 8 మంది రైతులకు అస్వస్థత

## పత్తి విత్తనాలు విత్తుతుండగా దాడి చేసిన తేనెటీగలు

## తానూర్ మండలంలోని ఝూరీ తండాలో ఘటన

## బాధితులను చికిత్స కోసం భైంసా ఏరియా ఆసుపత్రికి తరలింపు



**తనూర్/జూన్ 10/తెలంగాణ సేన న్యూస్ :** వ్యవసాయ క్షేత్రంలో పత్తి విత్తనాలు విత్తుతున్న రైతులపై తేనెటీగలు దాడి చేసిన ఘటన తానూర్ మండలంలోని ఝూరీ తాండలో చోటు చేసుకుంది. మంగళవారం గ్రామానికి చెందిన గోవర్ధన్ అనే రైతు వ్యవసాయ భూమిలో అక్కడి ప్రాంత రైతులు, కూలీలు పత్తివిత్తనాలను విత్తే చర్యలు చేపట్టారు. ఈక్రమంలో అక్కడి ప్రాంతంలో ఆటలాడుకుంటున్న చిన్నారులు బంతి విసరడంతో అక్కడి చెట్టుపై ఉన్న తేనెతుట్టకు తగిలింది. దీంతో తేనెటీగలు ఒక్కసారిగా పత్తి విత్తనాలు విత్తుతున్న రైతులపై దాడి చేశాయి. తేనెటీగల దాడి నుంచి తప్పించుకునేందుకు గాను రైతులు పరిగెత్తారు. అప్పటికే ఎనిమిది మందికిపై గా రైతులపై తేనెటీగలు దాడి చేయడంతో వారందరు అస్వస్థకు చేరారు. బాధితులను 108 అంబులెన్సులో వైద్య సేవల నిమిత్తం భైంసా ఏరియాసుపత్రికి తరలించారు.

# ఘనంగా శ్రీ బంగారు మైసమ్మ ద్వితీయ వార్షిక వేడుకలు



**తెలంగాణ సేన న్యూస్ :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ తూప్రాన్ రోడ్ లోని పురాతన ఆలయం మర్రిచెట్టు శ్రీ బంగారు మైసమ్మ దేవాలయం ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు మంగళవారం వైభవంగా నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు మహా అన్న ప్రసాదం అందజేశారు, అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, ఎఫ్ డి సి మాజీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ భాస్కర్, పుర ప్రముఖులు ఈ సందర్భంగా తాజా మాజీ కౌన్సిలర్ తలకొక్కుల భాగ్యలక్ష్మి దుర్గాప్రసాద్ మాట్లాడుతూ, శ్రీ బంగారు మైసమ్మ తల్లి అనుగ్రహంతో అందరూ బాగుండాలని, కోరిన కోర్కెలు నెరవేర్చే మర్రిచెట్టు శ్రీ బంగారు మైసమ్మ తల్లి దేవాలయం పునర్నిర్మానం చేసి రెండు సంవత్సరాలు పూర్తయిందని ఈరోజు వార్షికోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహించి ఆలయంలో హోమం నిర్వహించడం జరిగిందని అమ్మ అనుగ్రహంతో అందరూ బాగుండాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ తలకొక్కుల లక్ష్మణ్, కమిటీ సభ్యులు దుర్గా ప్రసాద్,మధు సూధన్, కృష్ణమూర్తి, వెంకటలక్ష్మి, సరోజిని దేవి,శ్రీరాములు, శోభారాణి, తలకొక్కుల భాగ్యలక్ష్మి స్వరూప శ్రీలత, మణికాంత్, డాక్టర్ కృష్ణ కాంత్, తదితరులు పాల్గొన్నారుద.

# ప్రజలకు ఉచితంగా వైద్యం అందించడం

# ప్రజాస్వామిక వ్యవస్థలో ప్రభుత్వాల కనీస బాధ్యత...

## హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి సందర్శనలో బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి...







**తెలంగాణ సేన హుజురాబాద్ ప్రతినిధి జూన్ 10 :** నిరుపేదలకు పూర్తిగా ఉచితంగా వైద్యం అందించడం ప్రజాస్వామిక వ్యవస్థలో ప్రభుత్వాల కనీస బాధ్యతని , ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రులలో నాణ్యమైన వైద్యం అందించినప్పుడే సర్కార్ ధావాఖానాలపై నమ్మకం ఏర్పడుతుందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం రోజున హుజురాబాద్ పట్టణ బిజెపి శ్రేణులతో కలిసి స్థానిక ప్రభుత్వాసుపత్రిని గంగాడి కృష్ణారెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలపై, రోగుల సమస్యల గురించి ఆయన ఆరా తీశారు.అనంతరం ఆసుపత్రి సిబ్బంది, వైద్యులను కలిసి ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ సర్కార్ ప్రజల ఆరోగ్య భద్రత పట్ల నిర్లక్ష్యం చూపుతుందన్నారు. ముఖ్యంగా నిరుపేద ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రులలో సరైన వైద్య సదుపాయాలు అందే పరిస్థితి లేదని ఆరోపించారు, పలు వైద్య విభాగాల సేవలు అరకొరగా అందే దుస్థితి లు ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వాసుపత్రిలో వైద్య సేవలు సరిగా లభించకపోవడంతో, నిరుపేద ప్రజలు ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లి వైద్యం కోసం భూములు ,ఇల్లు , వాకిలి అమ్ముకునే పరిస్థితుల్లో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే ప్రజలకు ప్రభుత్వాసుపత్రిలో, అన్ని రకాల వైద్య సేవల తో నాణ్యమైన వైద్యం అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాసుపత్రులలో మౌలిక వసతుల కల్పన కోసం తగిన చర్యలు చేపట్టాలన్నారు. . ముఖ్యంగా హుజురాబాద్ ప్రధాన ఆసుపత్రిలో అన్ని రకాల వైద్య సేవలు లభించే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఇక్కడి ఆసుపత్రిలో రోగులు పలు వైద్య సేవల విషయంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులను నమ్ముకుని వస్తున్న ప్రజలకు, రోగులకు మెరుగైన వైద్య సేవలను అందించడానికి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. కేంద్ర ప్రభుత్వం ప్రజా ఆరోగ్య భద్రత కోసం పెద్దపీట వేసిందని , ఆదిశగా రాష్ట్ర ప్రభుత్వం కూడా ఆరోగ్య భద్రత కోసం ఆలోచించి తగిన నిర్ణయాలు చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ బిజెపి పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈనుకొండ నాగేశ్వర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు గంగిశెట్టి ప్రభాకర్ ,జిల్లా కౌన్సిలింగ్ మెంబర్ రావుల వేణు, మాజీ కౌన్సిలర్ పైళ్ల వెంకటరెడ్డి, మహిళా మోర్చా అధ్యక్షురాలు ఓడ్నాల చంద్రిక, బిజెపి సీనియర్ నాయకులు ఎంసా ని శశిధర్, తిప్పబత్తిని రాజు, సబ్బని రమేష్ ,యల సంజీవరెడ్డి, అంకతీ వాసు, వడ్నాల విజయ్, గంట సంపత్ కొల్లిపాక వెంకటేష్, పోతుల సంజీవ్, బోరగాల సారయ్య , వృత్తిక్ , దేవేంద్ర ,మాధవి, బూత్ అధ్యక్షులు ఆవుల సదయ్య , గుడిపాటి కొండల్ రెడ్డి ,యాట రాజేష్, కన్నా క్యాష్ వెంకటేష్ గుర్రం సంతోష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# మంత్రి సీతక్క ఆదేశాల మేరకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు



**కొత్తగూడ తెలంగాణ సేన :** లబ్ధిదారులకు నూతన ఇండ్ల నిర్మాణ కోసం శ్రీకారం చుట్టిన అధికారులు ప్రారంభమైన భూమి పూజ నిర్మాణ ముగ్గులు పండుగ వాతావరణంలో ఏజెన్సీ ప్రాంతాలు ప్రతి నిరుపేద కుటుంబానికి సొంతింటి కల నెరబోతుంది. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహాలక్ష్మి పథకంలో భాగంగా సోనియమ్మ ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రంలో అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబాలకు విడతల వారీగా ఐదు లక్షల రూపాయల గల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు ములుగు అసెంబ్లీ మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండల కేంద్రం గుండం పల్లి లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య నేతృత్వంలో... మంత్రి సీతక్క ఆదేశాల మేరకు లబ్ధిదారులకు ఇంటి స్థలంలో ఇందిరమ్మ ఇండ్లు ముగ్గులు ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బిట్ల శ్రీనివాస్ ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ సర్కార్ కు ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి గారికి, తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ గ్రామీణ అభివృద్ధి శాఖ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు డాక్టర్ అనసూయ సీతక్క కి, గృహ నిర్మాణ %ు% రెవెన్యూ శాఖ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి, కాంగ్రెస్ పార్టీ మండల కమిటీకి ప్రత్యేకంగా లబ్ధిదారులు ధన్యవాదములు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ నాయకులు గ్రామ కమిటీ సభ్యులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఖరీఫ్ పంటను నెల ముందుగా నాట్లు వేయాలి

## తద్వారా రబీ సీజన్ పంటలో వర్షాలు రాకముందే ధాన్యం ఉత్పత్తి, కొనుగోలు పూర్తి అవుతుంది.

## ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి.








**నర్సంపేట తెలంగాణ సేన :** నర్సంపేట నియోజకవర్గం ఖానాపూర్ మండల కేంద్రంలో ప్రొ.జయశంకర్ వ్యవసాయ యూనివర్సిటీ, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించగా ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కలెక్టర్ శ్రీమతి సత్యశారద పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ రబీ సీజన్ లో నాట్లు బాగా ఆలస్యంగా వేయడంతో ఖానాపూర్ మండలంలో ధాన్యం కోతకు ఆలస్యంగా వస్తుందని తద్వారా అకాల వర్షాలతో రైతులు నష్టపోతున్నారని, కొనుగోలు కేంద్రాలలో కూడా ఇబ్బందులు జరుగుతున్నాయని అన్నారు.వీటిని అధిగమించాలంటే ఖరీఫ్ సీజన్ లోనే నాట్లు ముందుగా వేసి పంటలను ముందుకు జరిపి వేయాలని రైతులను కోరారు.జూలై మొదటి వారంలో నాట్లు వేసేందుకు అనుగుణంగా సాగునీటిని విడుదల చేయాలని ఇరిగేషన్ అధికారులను ఎమ్మెల్యే గారు ఆదేశించారు.కార్యక్రమంలో యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ అల్దాస్ జనయ్య ,మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# దంతాలు విపరీతమైన నొప్పిగా ఉన్నాయా..?

# ఈ ఇంటి చిట్కాలను పాటించండి..!



దంతాల నొప్పి అనేది సహజంగానే చాలా మందికి తరచూ వస్తుంటుంది. ఇందుకు అనేక కారణాలు ఉంటాయి. దంత క్షయం, చిగుళ్ల వ్యాధి, విరిగిన దంతాలు లేదా ఇన్‌ఫెక్షన్ వంటి కారణాల వల్ల దంతాల నొప్పి వస్తుంది. కొందరికి నొప్పి తక్కువగా ఉంటుంది. ఇంకొందరికి నొప్పి భరించలేనంతగా ఉంటుంది. దంతాల నొప్పి ఉంటే ఏ ఆహారాలను కూడా తినలేకపోతుంటారు. అయితే సాధారణ దంతాల నొప్పి అయితే పలు ఇంటి చిట్కాలను పాటిస్తే తగ్గిపోతుంది. అదే దంత క్షయం, ఇన్‌ఫెక్షన్, విరిగిన దంతాల వల్ల నొప్పి వస్తుంటే మాత్రం కచ్చితంగా డెంటిస్ట్‌ను కలవాల్సి ఉంటుంది. సాధారణ దంతాల నొప్పిని తగ్గించుకునేందుకు పలు ఇంటి చిట్కాలు అందుబాటులో ఉన్నాయి. అవేమిటంటే..

**ఉప్పు నీళ్లు..**

అర టీస్పూన్ ఉప్పును ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిలో వేసి బాగా కలిపి నోట్లో పోసుకుని పుక్కిలించాలి. ఇలా రోజులో వీలున్నన్ని సార్లు చేస్తుంటే నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది. ఉప్పు నీళ్లను పుక్కిలించడం వల్ల ఇది సహజసిద్ధమైన డిసిన్‌ఫెక్టెంట్‌గా పనిచేస్తుంది. దంతాల మధ్యలో చిక్కుకుని నొప్పికి కారణం అయ్యే ఆహార పదార్థాల అవశేషాలను తొలగిస్తుంది. దీంతో వాపు తగ్గి నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది. ఒక శుభ్రమైన వస్త్రంలో కొన్ని ఐస్ క్యూబ్స్ వేసి బాగా చుట్టి కోల్డ్ ప్యాక్‌ను తయారు చేయాలి. దీన్ని సమస్య ఉన్న చోట బయటి వైపు దవడ లేదా బుగ్గపై పెట్టాలి. కనీసం 15 నుంచి 20 నిమిషాల పాటు ఇలా చేయాలి. రోజులో ఇలా వీలున్నన్ని సార్లు చేస్తుంటే దంతాల నొప్పి తగ్గిపోతుంది. చల్లదనం వల్ల రక్త నాళాలు కుచించుకుపోతాయి. దీంతో వాపు తగ్గుతుంది. నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది.

**లవంగాలు..**

లవంగాల నూనెను 2 లేదా 3 చుక్కలు ఒక కాటన్ బాల్‌పై వేసి దాన్ని నేరుగా నొప్పి ఉన్న దంతంపై పెట్టాలి. దీన్ని కొన్ని నిమిషాల పాటు అలాగే ఉంచాలి. తరువాత తీసేయాలి. ఇలా రోజులో వీలున్నన్ని సార్లు చేయాలి. లవంగాల నూనెలో యూజినాల్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది యాంటీ సెప్టిక్, అనస్థెటిక్ గుణాలను కలిగి ఉంటుంది. నొప్పి నుంచి ఉపశమనాన్ని అందిస్తుంది. వాపును తగ్గిస్తుంది. లవంగాల నూనెకు బదులుగా నేరుగా లవంగాలనే ఉంచవచ్చు. 1 లేదా 2 లవంగాలను నొప్పి ఉన్న దంతంపై పెట్టాలి. కొద్దిగా ఉమ్మి వచ్చే వరకు ఉండాలి. అనంతరం లవంగాలను కొద్దిగా కొరకాలి. దీంతో లవంగాల్లో ఉండే మిశ్రమం బయటకు వస్తుంది. ఇది దంతాలపై చేరుతుంది. ఈ సమయంలో లవంగాలను 30 నిమిషాల పాటు అలాగే ఉంచాలి. ఇదే స్టెప్స్‌ను రిపీట్ చేస్తుండాలి. దీని వల్ల కూడా దంతాల నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది.

**వెల్లుల్లి..**

ఒక వెల్లుల్లి రెబ్బను దంచి మెత్తగా చేసి దాన్ని నేరుగా నొప్పి ఉన్న దంతంపై అప్లై చేయాలి. అందులో కొద్దిగా ఉప్పు కూడా కలుపుకోవచ్చు. కొన్ని నిమిషాల పాటు అలాగే ఉంచి తీసేయాలి. తరువాత నోటిని శుభ్రం చేసుకోవాలి. ఇలా చేస్తుంటే దంతాల నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది. వెల్లుల్లిలో సహజసిద్ధమైన యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు ఉంటాయి. ఇవి హానికర బ్యాక్టీరియాను నాశనం చేస్తాయి. దీంతో వాపు తగ్గి నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది. వాడిన పెప్పర్ మింట్ టీ బ్యాగ్‌ను తీసుకుని చల్లారిన తరువాత దాన్ని నొప్పి ఉన్న దంతంపై 20 నిమిషాల పాటు ఉంచాలి. పెప్పర్ మింట్‌లో యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. ఇవి నొప్పి నుంచి ఉపశమనాన్ని అందిస్తాయి. ఇలా పలు ఇంటి చిట్కాలను పాటిస్తే దంతాల నొప్పి నుంచి బయట పడవచ్చు.

# ఈ ఆహారాలు థైరాయిడ్ ఔషధాలు



మన శరీర జీవక్రియలు సక్రమంగా సాగడంలో థైరాయిడ్ గ్రంధిది కీలకపాత్ర. పోషకాహార లోపం, మారిన జీవనశైలి వల్ల ఎంతోమంది థైరాయిడ్ సమస్యల బారినపడుతున్నారు. అందువల్ల థైరాయిడ్ ఆరోగ్యానికి అండగా నిలిచే కొన్ని రకాల పదార్థాలను మన రోజువారీ ఆహారంలో భాగం చేసుకోవాలి.

**ఉసిరి:** ఇందులో విటమిన్ సి ఎక్కువ. థైరాయిడ్ ఆరోగ్యానికి ఉసిరి గొప్ప ఉపకారి. ఇది వెంట్రుకలకు మంచి టానిక్ కూడా. చుండ్రును నివారిస్తుంది. కుదుళ్లను బలోపేతం చేస్తుంది. మాడుకు రక్త ప్రసరణ మెరుగుపరుస్తుంది. అలా వెంట్రుకల పెరుగుదలకు దోహదపడుతుంది.

**కొబ్బరి:** థైరాయిడ్ రోగులకు కొబ్బరి ఉత్తమమైన ఆహారం. మందకొడిగా సాగే జీవక్రియల క్రమాన్ని కొబ్బరి మెరుగుపరుస్తుంది. ఇందులో మీడియం చైన్ ఫ్యాటీ ఆమ్లాలు (ఎంసీఎఫ్ఏ), మీడియం చైన్ ట్రై గ్లిజరైడ్స్ (ఎంటీసీ) పుష్కలం. ఇవి జీవక్రియ రేటు మెరుగుపడటంలో సహాయపడతాయి.

**గుమ్మడి గింజలు:** గుమ్మడి గింజల్లో జింక్ సమృద్ధిగా ఉంటుంది. మన శరీరం విటమిన్లు, మినరల్స్‌ను గ్రహించడంలో జింక్‌ది కీలకపాత్ర. శరీరంలో థైరాయిడ్ హార్మోన్‌ను సమన్వయం చేయడంలో, సమతూకంలో ఉంచడంలో సహాయకారిగా ఉంటుంది.

తెలంగాణ సేన

బుధవారం 11 - 06 - 2025

# తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, బ్రాహులి.. ప్రాచీన ద్రవిడ భాష ఏది?



గతవారం నటుడు కమల్ హాసన్ తమిళం నుంచి కన్నడ భాష పుట్టిందని ప్రకటించి ఒక పెద్ద వివాదానికి తెరదీశారు. ఏ భాష ప్రాచీనమైనది? అన్న ప్రశ్న 20వ శతాబ్దపు మధ్యనాటి నుంచి ఈ గడ్డపై రాజకీయంగా వేడి పుట్టిస్తూనే ఉన్నది. ఈ జాతీయత ఆగ్రహావేశాల అడుగున పురావృక్షశాస్త్రవేత్తలు, భాషా చరిత్రకారులు, పురావస్తు శాస్త్రవేత్తలు కనిపెట్టిన అబ్బురపరిచే విషయాలు ఎన్నో దాగున్నాయి. అంతరించిపోయిన గంగా మైదానపు 'లాంగ్వేజ్ ఎక్స్' నుంచి ఆగ్నేయాసియా భాషల మూలాలు, మూల ద్రవిడ భాషీయుల ప్రాదేశికత వరకు లోతుగా తరచి చూస్తే చరిత్ర పూర్వ భారతీయ భాషలు ఇప్పటిలాగే ఎంతో వైవిధ్యంతో కూడుకొని ఉన్నట్టు స్పష్టమైపోతుంది. అసలు ద్రవిడ భాషలు ఎక్కడి నుంచి వచ్చాయి? ఈ రోజుల్లో ద్రవిడియన్ లేదా ద్రవిడ అనే మాటను భారతదేశంలోని దక్షిణాది రాష్ట్రాలకు సంబంధించి ఉపయోగిస్తున్నారు. ఇది జాతీయత, సంస్కృతి, రాజకీయాలతో ముడిపడి ఉంది. కానీ, నేను ఇక్కడ భాషాపరమైన అర్థంలో మాత్రమే దీన్ని ఉపయోగిస్తున్నాను. ద్రవిడియన్ భాషలపై భద్రిరాజు కృష్ణమూర్తి రాసిన 'ద్రవిడియన్ లాంగ్వేజేస్' (2003) ప్రకారం భారతదేశపు దక్షిణాగ్రం నుంచి మధ్య భారతం వరకు ఈ భాషలను మాట్లాడుతారు. ఒకే ఒక ఉలిపికట్టె ద్రవిడభాష.. బ్రాహుయీ ప్రస్తుత పాకిస్థాన్‌లోని బలూచిస్థాన్ పశ్చిమ ప్రాంతంలో ఉంది. పురామానవ శాస్త్రవేత్త, చరిత్రకారుడు థామస్ ట్రావుట్మన్ 'ద్రవిడియన్ కిన్‌షిప్' (1981) పుస్తకంలో మహారాష్ట్రలోని అనేక స్థలనామాల్లో ద్రవిడియన్ పదాలు అంతర్లీనంగా ఉన్నాయని, అంతేకాకుండా ద్ర విడియన్ సాంస్కృతిక ఆచారాలు.. మేనరికపు పెండ్లిళ్ల వంటివి కూడా అక్కడ విస్తారంగా ఉ న్నాయని రాశారు. ఆ మాటకు వస్తే సింధ్, గుజరాత్ ప్రాంతాల్లో కూడా ఈ ప్రభావాలున్నాయని ఆయన చెప్పారు. ద్రవిడ భాషలు మాట్లాడేవారు భారత్‌లో అత్యంత విస్తారంగా ఉన్నారని దీన్ని బట్టి మనకు అర్థమవుతున్నది. ఈ సువిశాలమైన భౌగోళిక విస్తృతిని గమనిస్తే 'అసలైన' ద్రవిడ భాషీయులు ఎవరు? వారు ఎలా విస్తరించారు? ఎందుకు విస్తరించారు? అనే ప్రశ్న సహజంగానే ముందుకొస్తుంది. అన్ని ద్రవిడ భాషల తొలినాళ్ల సామ్యాలను పరిశీలిస్తే మనం నేటి భాషలన్నిటి ఆవిర్భావానికి మూలమైన ఒక ఆది-ద్రవిడియన్ భాషను ఊహించుకోవచ్చు. అప్పటివాళ్లు చూసిన మొక్కలు ఏవో, జంతువులు ఏవో, వారు బతికిన వాతావరణ పరిస్థితులు ఎలాంటివో, వారి రాజకీయాలేమిటో, వారి ఇండ్లు ఎలా ఉండేవో అంచనా వేసుకోవచ్చు. ఆ తర్వాత ఉపఖండ పర్యావరణం, పురావస్తు తవ్వకాల్లో వెలుగుచూసిన విషయాలను బేరీజు వేసుకొని పోలికలు చూసుకోవచ్చు. సుప్రసిద్ధ భాషాశాస్త్రవేత్త ఫ్రాంక్లిన్ సి సౌత్‌వర్త్ తన 'ప్రొటో ద్రవిడియన్ అగ్రికల్చర్' (2005) అనే పరిశోధన పత్రంలో కనిపించకుండాపోయిన పాతకాలపు ప్రపంచాన్ని శ్రమకోర్చి పునర్నిర్మించారు. మూలద్రవిడ భాష మాట్లాడేవారు రాజును ఉద్దేశించిన పదాన్నే మట్టి గుడిసెకు, మొత్తంగా ఊరికీ వాడేవాళ్లు. అంటే చిన్నచిన్న గూడేలు ఉండటం, అందులో దగ్గరి బంధువులు నివసించడం అందుకు కారణం కావచ్చు. వారికి ఎన్నో వ్యవసాయ, వేట పనిముట్ల గురించి, అనేక అడవి జంతువుల గురించిన జ్ఞానం ఉండేది. క్రీ.పూ. 3వ సహస్రాబ్దిలో సింధునది లోయలో హరప్పా నాగరికత వెల్లివిరుస్తున్న రోజుల్లో మూల ద్రవిడులకు అనేక పంటల గురించి, ముఖ్యంగా జొన్నలు, కొర్రలు, పప్పు ధాన్యాల వంటి అనేక పంటల గురించి బాగా తెలుసు. పశువుల కొట్టాలు, గొర్రెలు, మేకల పెంపకం గురించిన ప్రత్యేకమైన పదాలు వారు ఉపయోగించేవారు. ఇక చివరగా ప్రాచీన వృక్షశాస్త్రవేత్త డోరియన్ క్యూ ఫుల్లర్ తన 'నాన్ హ్యూమన్ జెనెటిక్స్: అగ్రికల్చరల్ ఆరిజిన్స్ అండ్ హిస్టారికల్ లింగ్విస్టిక్స్ ఇన్ సౌత్ ఏషియా' (2007)లో మూల ద్రవిడభాషలు పొడినేలల్లో, చిట్టడవుల మధ్య ఎక్కువకాలం నివసించిన సమాజాల నుంచి వచ్చాయని చెప్పారు. ఈ వర్గీకరణలన్నిటికీ చక్కగా సరిపోయే ప్రాంతం ఒకటి ఉంది. ఆధునిక ద్రవిడ భాషా కుటుంబాలు ఉత్తరాది, మధ్య భారతం, దక్షిణ మధ్య భారతం, దక్షిణాది.. ఒకదానితో ఒకటి కలగాపులగం అయిపోయిన ప్రాంతం అది. బహుశా ఇప్పటి భాషలన్నిటి ఆవిర్భావానికి అదే మూలస్థానమై ఉంటుందని దక్షిణాది నవీన శిలాయుగ దశకు చెందిన పురాతత్వ ప్రదేశాల్లో చిన్నచిన్న మట్టి ఇండ్లు, అటవీ, పెంపుడు జంతువులు, పంటల అవశేషాలపై విస్తారంగా జరిగిన పురాతత్వ పరిశోధనల ద్వారా తెలుస్తున్నది. సౌత్‌వర్త్ మూల ద్రవిడ భాషలో మొక్కలకు సంబంధించి సూచించిన పదజాలం దక్షిణాది నవీన శిలాయుగ పురావస్తు ప్రదేశాల్లో వినిపించే మాటలతో 73 శాతం సరిపోతున్నది. ప్రస్తుతం దక్షిణ భారత భాషా జాతీయవాద ఘర్షణలు, ఉద్రిక్తతలు జరుగుతున్న ప్రాంతానికి ఇది ఎంతో దూరంలో ఉండటం గమనార్హం. అవి దక్షిణ కర్ణాటక లేదా తమిళనాడు నుంచో రాలేదు. మూల ద్రవిడ భాషలు అభివృద్ధి చెందాయని చెప్పే ప్రాంతం ప్రస్తుత ఉత్తర కర్ణాటక, ఏపీ పరిధిలోకి వచ్చే కృష్ణా-గోదావరి లోయలో ఉండటం విశేషం. అంటే ఒక విషయం ఇక్కడ స్పష్టం చేయాలి. పైన చెప్పిన విషయాల అర్థం అన్ని ద్రవిడ భాషలు కృష్ణా-గోదావరి లోయలోంచి పుట్టుకు వచ్చాయని కాదు. నిజానికి ఎవరు, ఎక్కడి నుంచి వచ్చారు? ఎవరి మూలాలు ఎక్కడున్నాయి? అనేది చాలా క్లిష్టమైన ప్రశ్న. తూర్పు ఆఫ్రికా నుంచి ఆధునిక మానవుడు వచ్చాడనేది మాత్రమే నికరమైన సత్యం. నిజానికి మూలద్రవిడ భాషలోనూ ప్రస్తుతం ఆగ్నేయాసియా యాసలో ఎక్కువగా మాట్లాడే ఆస్ట్రో-ఏషియాటిక్ భాషా కుటుంబానికి చెందిన, భారత్‌లో వాటి ప్రతినిధులైన ఒడిశా, ఛత్తీస్‌గఢ్‌లోని 'ముండా' భాషలకు చెందిన కొన్ని పదాలుండేవి. తొలి దశ ద్రవిడులు సైతం కృష్ణా-గోదావరి లోయకు వేరే ఎక్కడి నుంచో, దారిలో ఇతర భాషల పదాలు గ్రహిస్తూ, వలస వచ్చారని ఇది సూచిస్తున్నది. కొన్ని జన్యుపరమైన, భాషా పరమైన సిద్ధాంతాలు ద్రవిడియన్ భాషలు ఇరాన్ పీఠభూమి నుంచి, హరప్పా నాగరికత నుంచి వచ్చాయని సూచిస్తాయి. కానీ, అది ప్రస్తుతం చర్చనీయాంశం కాదు. ఆసక్తికరమైన విషయం ఏమంటే.. మూల ద్రవిడభాష దక్షిణాది నవీన శిలా యుగపు తవ్వకాలకు అచ్చుగుద్దినట్టు సరిపోయేదేమీ కాదు. దక్షిణాది నవీన శిలాయుగపు మనుషులు కుండల్లో ఖననం చేసే ఆచారాన్ని పాటించేవారు. అయితే మూల ద్రవిడంలో ఆ ఖననానికి సంబంధించిన పదజాలం లేదు. అదేవిధంగా హరప్పా నాగరికతకు సంబంధించిన అంశాలతోనూ అవి సరిపోవు. హరప్పా నగరాలను చూస్తే వారికి ఇంజినీరింగ్, జామెట్రీకి సంబంధించి బోలెడు పదజాలం ఉండవచ్చని అనిపిస్తుంది. కానీ, మూల ద్రవిడంలో అలాంటి పదాలేవీ లేవు. మూల ద్రవిడంలో 'ఖడ్గమృగం' అనేదానికి సమాన పదం లేదు. హరప్పా ముద్రలపై ఈ ప్రాణి తరచుగా కనిపించడం తెలిసిందే. అంటే ద్రవిడియన్ మాట్లాడేవాళ్లు హరప్పా నగరాల్లో లేరని దీన్నిబట్టి చెప్పడానికి వీల్లేదు. అంతటి విస్తృతమైన నాగరికతలో బహుళ భాషలు ఉండే అవకాశం ఉంది. అంటే ఇప్పుడు అంతరించిపోయిన ద్రవిడ కుటుంబానికి చెందిన ఓ భాష అక్కడ ఉపయోగించి ఉంటారు. తర్వాత కాలంలో మూల ద్రవిడం నుంచి విడిగా అది పరిణామం చెంది ఉంటుంది. మూల ద్రవిడ భాషలో పంటలకు సంబంధించి, ముఖ్యంగా గోధుమ గురించిన పదాలున్నాయి. వీటి మూలాలు హరప్పాలో ఉండవచ్చు. అంటే వ్యవసాయపరమైన ఇచ్చిపుచ్చుకోవడాలను ఇది సూచిస్తున్నది. నిజమైన ద్రవిడ మాతృభూమి ఏది? అనేది ఇప్పటికీ అస్పష్టమే. క్రీస్తుపూర్వం మూడవ సహస్రాబ్దిలో మూల ద్రవిడం మాట్లాడేవారు దక్షిణ భారత ద్వీపకల్పంలో వ్యవసాయం చేసేవారు. క్రీస్తుపూర్వం 11వ శతాబ్ది ప్రాంతంలో వారి జనాభా ఒక్కసారిగా పెరగడంతో భారత ఉపఖండమంతటా తెరలు తెరలుగా వారు వ్యాపించారు. స్థూలంగా చెప్పాలంటే, చిరుధాన్యాలు, పప్పులు, దుంపల పొడినేలల సేద్యం అనేది మూల ద్రవిడ వ్యవసాయ విధానాలుగా ఉండేవి. క్రీస్తుపూర్వం మొదటి సహస్రాబ్దిలో పత్తి, చెరకు వంటి వాణిజ్య పంటలతో పాటు ఆరుతడి వరి సేద్యం కూడా వచ్చిచేరింది. ఏతావాతా వరి అనేది కీలక స్థానంలోకి వచ్చి చేరింది. శతాబ్దాల క్రమంలో ద్రవిడ భాషీయులు జంతువులు, పంటలకు సంబంధించిన మాటలను ఉత్తర భారతదేశం మాత్రమే కాకుండా ఆగ్నేయాసియా భాషల నుంచి కూడా ఇచ్చిపుచ్చుకున్నారు. అందులో ఒక శాఖ దక్షిణాభిముఖంగా వెళ్లి దక్షిణాది ద్రవిడ భాషల అభివృద్ధికి దోహదం చేసి ఉంటుంది. కొన్ని బృందాలు నీలగిరి కొండల్లోకి పాకాయి. దీంతో ఇరుళ, తోడా వంటి భాషలు ఆవిర్భవించాయి. కోస్తా మైదాన ప్రాంతాల్లో కన్నడ, తమిళ, మలయాళ భాషలు ఆవిర్భవించాయి. ఇప్పుడు తమిళంగా పరివర్తన చెందిన భాష సుమారు క్రీస్తుపూర్వం 600 నాటికి ప్రత్యేక శాఖగా అభివృద్ధి చెంది ఉంటుందని కృష్ణమూర్తి 'ద్రవిడ భాషలు' గ్రంథంలో రాశారు. మూడు శతాబ్దాల తర్వాత అది పాత తమిళంగా అభివృద్ధి చెందింది. మొట్టమొదటిసారిగా వర్ణమాల కలిగిన, రాయదగ్గ భాషగా పరివర్తనం చెందింది. పాత తమిళం అనేక యాసలతో కూడి ఉండేది. కాలక్రమంలో అది మధ్య తమిళం, ఆధునిక తమిళంగా రూపుదిద్దుకుంది. క్రీస్తుపూర్వం 800-1200 మధ్యకాలంలో కొన్ని తమిళ యాసలు కలిసి మలయాళ శాఖగా మారిపోయాయి. కన్నడ భాష మూలం తమిళంలో లేదని మనం నమ్మకంగా చెప్పవచ్చు. కన్నడ అనేది ఇక్కడ నీలగిరుల నుంచి పాత తమిళం దాకా సంబంధం ఉన్న దక్షిణ ద్రవిడ భాష. అయితే దాని మూలరూపాలు మనకు ఇప్పుడు కనిపించకుండాపోయాయి. దురదృష్టవశాత్తు అతి ప్రాచీన కన్నడ లిపి అనేది 450 క్రీస్తు శకం నాటిది మాత్రమే లభిస్తున్నది. దీంతో అంతకు మునుపటి శతాబ్దాల్లో ఈ భాష ఎలా పరిణామం చెందిందనేది మనకు తెలియరావడం లేదు. తర్వాత కాలంలోనూ కన్నడలో అనేక ప్రాంతీయ యాసలు పుట్టుకువచ్చి అవి పాత కన్నడం, మధ్య కన్నడం, నవీన కన్నడంగా పరిణామం చెందాయి. ఉత్తర కర్ణాటకలో కన్నడ యాసల్లో మరాఠీ వంటి ఎన్నో ఆర్యన్ భాషల నుంచి వచ్చిచేరిన పదాలూ కనిపిస్తాయి. అందులోనూ ద్రవిడ అంతర్లీన లక్షణాలు కలిగిన పదాలే అధికం. ఈ భాషాపరమైన అరువులు, పరిణామాలు, వలసలు, మార్పిడులు అనే సంక్లిష్ట మిశ్రమాలే భారతీయుల కథగా, ఆ మాటకు వస్తే యావత్తు మానవాళి గాథగా అంతకంతకూ మనకు స్పష్టమవుతున్నది. రుగ్వేద సంస్కృతం మరో ఉదాహరణ. క్రీస్తుపూర్వం 1500 నాటికే తొలినాళ్ల ఇండో-ఆర్యన్ భాషలు పంజాబ్ ప్రాంతంలోని అంతరించిపోయిన ఆస్ట్రో-ఏషియాటిక్ భాషల నుంచి గణనీయ స్థాయిలో పదాలను సంతరించుకున్నాయని భాషా శాస్త్రవేత్త, వేదపండితుడైన ప్రొఫెసర్ మైకేల్ విట్జెల్ 'సబ్‌స్ట్రేట్ లాంగ్వేజెస్ ఇన్ ఓల్డ్ ఇండో-ఆర్యన్' అనే పుస్తకంలో (1999)లో రాశారు. అందులో ఊహాత్మకమైన సింధ్ ప్రాంతపు హరప్పా భాష 'మెలుహాన్', గంగా మైదానాల్లోని నవీన శిలాయుగపు రైతులు మాట్లాడిన 'లాంగ్వేజ్ ఎక్స్' అనే మరో భాష ఉన్నాయి. కొన్ని శతాబ్దాల తర్వాత క్రీస్తుపూర్వం 800 నాటికి వేదాల్లో ద్రవిడ పదాలు కనిపించడం మొదలైంది. ప్రస్తుతం అంతరించిపోయిన ఉత్తర ద్రవిడ భాషలు బహుశా అందుకు కారణం కావచ్చు. పైన వివరించినట్టుగా తమిళ సాహిత్యం, లిఖిత భాష క్రీస్తుపూర్వం 300 నుంచి మనకు కనిపిస్తున్నది. తొట్టతొలి తమిళ సాహిత్యం కవుల సమ్మేళనాల్లో రూపొందించిన 'సంగం' కవిత్వం రూపంలో లభిస్తున్నది. 'సంగం' అనే మాటే ఇండో-ఆర్యన్ భాషల నుంచి తీసుకున్నట్టు భాషా శాస్త్రవేత్తల ఏకాభిప్రాయంగా ఉంది. పాత తమిళ కవులకూ వైదిక మతాచారాలు తెలుసుననేదీ స్పష్టమే. ఈలోగా అదే సమయంలో ఉత్తరాదిలో ప్రాకృత సాహిత్యం వికాసం పొందింది. మతంలో, యజ్ఞయాగాదుల్లో సంస్కృతంపై అది పైచెయ్యి సాధించింది. బహుశా ప్రస్తుతం అంతరించిపోయిన ప్రాంతీయ ద్రవిడ భాషలు మాట్లాడేవారు ఉత్తరాది ప్రధాన స్రవంతిలో కలిసిపోవడం వల్ల ప్రాకృతం అభివృద్ధి చెందిందని భద్రిరాజు కృష్ణమూర్తి (ద్రవిడ భాషలు) అభిప్రాయం. ఇక క్రీస్తు శకం 600 నుంచి మొదలయ్యే మధ్యయుగాల్లో కన్నడ, తమిళం సహా దక్షిణాది ప్రధాన ద్రవిడ భాషలు అప్పటికే పునరుజ్జీవనం పొందిన ప్రాచీన భాష సంస్కృతం నుంచి రాజకీయ, వ్యాకరణ, మతపరమైన పదాలను అరువు తీసుకున్నాయి.

# ఓటు చైతన్య ప్రజ్వలనం




పద్యం ప్రాచీనం. ఎన్నికలు ఆధునికం. సాహితీ ప్రవీణుడైన కవి ఏనుగు నరసింహారెడ్డి ఈ రెండింటికీ తన కవితా ప్రతిభతో వారధి కట్టి ప్రజలను చైతన్య శిఖరపు అంచులదాకా నడిపిస్తాడు. ప్రజల భాషలో పద్యాలను సరికొత్తగా మెరిపిస్తాడు. తన తెలంగాణ మట్టితల్లి మాటల నుడికారపు సొంపులతో ప్రజాస్వామ్యానికి మూలాధారమైన ఓటు విలువను బోధపరుస్తాడు.'ఏడుకోలల బాయి' అనే ఎన్నికల శతకంలోకి పాఠకులను దింపి వారి హృదయాల్లో చైతన్య జల్లులను కురిపిస్తాడు. సాధారణంగా కవి కంటి ముందు కదలాడిన దృశ్యం, ఆ కవి అనుభవంలోని ఒక విషయ ప్రభావం పద్యం, కథ, కవిత లేదా ఇతర ఏదైనా సాహితీ రూపకంగా ఆవిర్భవిస్తుంది. అంతటితో ఆగిపోక ఆ సాహితీ రూపకం ప్రభావం సంఘం మీద కూడా పడుతుంది. తద్వారా అజ్ఞానావస్థలో ఉన్న ప్రజానీకంలో జ్ఞానాన్ని ప్రజ్వలిస్తుంది. కవిగా, ప్రజాసేవకుడిగా, అడిషనల్ కలెక్టర్‌గా ఎదిగిన క్రమంలో ఏనుగు నరసింహారెడ్డి తన అనుభవంలోకి వచ్చిన వివిధ అంశాల నుంచి వారిలో పెంపొందిన భావ సముదాయం శక్తివంతమైనది. అది కవి చుట్టూ ఉన్న సమాజానికి ఎంతో శ్రేయోదాయకమైనది. ప్రజా సంక్షేమాన్ని కోరుకుంటూ ప్రజలకు, నాయకులకు సరైన దిశా నిర్దేశం చేస్తూ నూతన సమాజ నిర్మాణానికి మార్గం చూపిందీ 'ఏడుకోలల బాయి' ఎన్నికల శతకం. పారిశ్రామిక విప్లవం, జమీందారీ వ్యవస్థను పెకిలించింది. సమాజాన్ని అనేక విధాలుగా ముందుకు తీసుకువెళ్లింది. రాజులు, జమీందారుల కాలం పోయింది. రాజకీయ అధికారం ప్రజలకు, ప్రజలచే ఎన్నుకోబడిన వారి సొంతమైంది. వ్యవసాయరంగం నుంచి పారిశ్రామికరంగం వైపు మానవ వనరుల ప్రయాణం విస్తృతమైంది. పెట్టుబడిదారీ విధానానికి దారులు తెరుచుకున్నాయి. కాకపోతే ఇక్కడ ప్రజల కోసం ఎన్నుకోబడుతున్న ప్రజా ప్రతినిధులు పలురకాల పార్టీలకు చెంది ఉండటం ఫలితంగా ప్రజా ప్రభుత్వం, పార్టీ ప్రభుత్వంగా వ్యవహరించడం సర్వకాలావస్థల్లోనూ చూస్తూ ఉన్నాం. ఫలితంగా ప్రజాస్వామ్య మనుగడ ప్రశ్నార్థకమవుతున్నది. ప్రస్తుత వ్యవస్థలో ఎన్నికలు ఒక ఆట. ప్రజాస్వామ్యం పేరుతో ప్రజల నెత్తిన కుచ్చుటోపీలు పెట్టి, వారిని లాలిస్తుందో, పాలిస్తోందో తెలియని సందిగ్ధకర రాజకీయ పరిస్థితులు నేడు నెలకొని ఉన్నాయి. ఆ ఆవేదనల నుంచి పుట్టుకొచ్చినదే ఈ 'ఏడుకోలల బాయి' ఎన్నికల శతకం. ఈ శతకంలో లేనిదేది ఎన్నికల్లో లేదు. ఒక్కో పద్యాన్ని చదువుకుంటూ పోవడం తప్ప ఇంకేదో కొత్తగా విశ్లేషించాలని విమర్శకుడికీ అనిపించదు. మచ్చుకు ఈ పద్యం చూస్తే%ౌ "ఓటరా! పరికించి ఒకసారి చూడరా/ అభ్యర్థి అనువాడి లభ్యచరిత/ పౌరుడా! క్యాండేటు పల్కులన్ ఆలించు/ సత్యమ్ము ఎంతొ? అసత్యమెంతొ?/ వారు జేసెడి గొప్ప వాగ్దానముల లిస్టు/ ఓర్పుగా చూడోయి తీర్పునివ్వ/ మాటకూ చేతకూ మాలావు దూరాలు/ పెట్టువాడిని కనిపెట్టి చూడు/ మనల జేరిన యపుడన్న మాట తీరు/ మనము వెళ్లిన వేళలో మడత బడుట/ లేని వాడెవ్వడో గాంచు లెక్కలేసి/ అతనికిచ్చేయి నీ ఓటు అదిరిపోవు!/ మాయమాటల హామీల మర్మమెరిగి/ గుర్తులేకుండా ఓటెట్ల గుద్దుతావు?/ ఓరి ఎంకన్న! దోస్తుగా! ఒర్లుబోతు!/ ఒక్కమాటన్న వినవార! తిక్కలోడ!" ఓటరుకు అందించాల్సిన చైతన్యాన్ని అక్షరమక్షరంలో కవి ఒలికించాడు. ఎన్నికలు వచ్చినయంటే నేతలు చెప్పే మాటలకు, చేసే వాగ్దానాలకు అంతూ పొంతూ ఉండదు. కానీ పౌరుడు వివేచించగలగాలని కవి భావించాడు. ఇలాంటి పద్యాలను చదువుతున్నప్పుడు, ఆ భావాన్ని నెమరువేసుకుంటున్నప్పుడు నరసింహారెడ్డిలో దార్శనికుడు, మానవవాది ఎం.ఎన్.రాయ్ కనిపిస్తారు. ఒక విధంగా కవి ఏనుగు కూడా ప్రజాభివృద్ధిని కాంక్షిస్తూ రెండు పార్టీలు చాలదా? ప్రజలు అభివృద్ధి పథంలో నడవడానికి అని ఉద్బోధిస్తాడు. సంఘ సంస్కరణను గట్టిగా సంకల్పిస్తూ నరసింహారెడ్డి రచించిన పద్యాలు పాఠకుల్లోనే కాదు, ఏలికల్లో నూ, ప్రజలందరి హృదయాల్లోనూ నిలిచిపోతాయి. 'కవిత్వం కవిత్వం కోసం కాదు, అది సమాజ హితం కోసం అని నమ్మినవాడు' అని నరసింహారెడ్డిని ఉద్దేశించి గుడిపాటి ప్రస్తావించిన మాటలు, 'ఈ శతకం కవితా మ్యానిఫెస్టో' అన్న ఆచార్య ఎస్.రఘు మాటలు అక్షర సత్యాలు.

# బెంగళూరు తొక్కిసలాట ఘటన.. గాయపడిన వారికి నోటీసులు జారీ

బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వద్ద బుధవారం తొక్కిసలాట జరిగిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో 11 మంది మరణించగా మరో 47 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఈ విషాద ఘటనపై మెజిస్టీరియల్ విచారణకు కర్ణాటక ప్రభుత్వం ఆదేశించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఘటనలో గాయపడిన 45 మందికి బెంగళూరు అర్బన్ జిల్లా డిప్యూటీ కమిషనర్ నోటీసులు జారీ చేశారు. జూన్ 11న తమ ముందు విచారణకు హాజరు కావాలని ఆదేశించారు. ఈ మేరకు నోటీసులు జారీ చేశారు. గాయపడిన వారు ఈనెల 11న ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1:30 గంటల మధ్య బెంగళూరులోని డిప్యూటీ కమిషనర్ కార్యాలయ ప్రాంగణంలో ఉన్న మెజిస్టీరియల్ కోర్టు ఆడిటోరియానికి చేరుకొని తమ వాంగ్మూలాలను నమోదు చేసుకోవాలని నోటీసుల్లో పేర్కొన్నారు. ఆర్‌సీబీ విజయోత్సవ వేడుక సందర్భంగా బుధవారం బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వద్ద తొక్కిసలాట జరిగిన విషయం తెలిసిందే. ఈ దుర్ఘటనలో 11 మంది ప్రాణాలు కోల్పోగా.. 47 మందికిపైగా గాయాలపాలయ్యారు. ఈ విషాద ఘటనపై మెజిస్టీరియల్ విచారణ జరుపుతున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. తొక్కిసలాటకు కారణాలేంటి? తలెత్తిన లోపాలు, జవాబుదారీతనం వంటి అంశాలను పరిశీలించేందుకు డిప్యూటీ కమిషనర్, బెంగళూరు డిస్ట్రిక్ట్ మెజిస్ట్రేట్ 15 రోజుల్లోగా విచారణ చేస్తారని ప్రభుత్వం తెలిపింది.



## సూది లేకుండానే రక్త పరీక్షలు.. ఏఐతో టెస్టులు.. వెంటనే రిపోర్టులు.. ఎక్కడో కాదు మన దగ్గరే..



భారతదేశంలో మొట్టమొదటి సరిగా సూది అవసరం లేకుండానే రక్త పరీక్ష చేసి ఒక్క నిమిషంలోనే రిపోర్ట్ ఇచ్చే ఏఐ బేస్డ్ డయాగ్నొస్టిగ్ టూల్ ను నిలోఫర్‌లో అందుబాటులోకి తెచ్చారు. నిలోఫర్ హాస్పిటల్, సుశేనా హెల్త్ ఫౌండేషన్ తో కలిసి క్విక్ వైటల్స్ దీన్ని అందుబాటులోకి తెచ్చింది. వైద్య శాస్త్రం రోజు రోజుకు అభివృద్ధి చెందుతుంది. కంప్యూటర్‌ల నుండి మొబైల్ ఫోన్‌ల నుండి %జు, వీ=×% మెషీన్‌ల వరకు సాంకేతికత అభివృద్ధి, ఆధునిక అల్ట్రాసౌండ్, ల్యాబ్ పరీక్షలు చేయడంలో అద్భుతమైన కొత్త మార్గాలు శాస్త్రీయ ఆవిష్కరణలు అందుబాటులోకి వస్తున్నాయి.. ఈ క్రమంలోనే.. భారతదేశంలో మొట్టమొదటి సరిగా సూది అవసరం లేకుండానే రక్త పరీక్ష చేసి ఒక్క నిమిషంలోనే రిపోర్ట్ ఇచ్చే ఏఐ బేస్డ్ డయాగ్నొస్టిగ్ టూల్ ను నిలోఫర్‌లో అందుబాటులోకి తెచ్చారు. నిలోఫర్ హాస్పిటల్, సుశేనా హెల్త్ ఫౌండేషన్ తో కలిసి క్విక్ వైటల్స్ దీన్ని అందుబాటులోకి తెచ్చింది. ఫోటోప్లెథిస్మోగ్రఫీ ద్వారా మొబైల్ లో ఫేస్ స్కానింగ్ ద్వారా 20 నుండి 30 సెకన్లలోనే టెస్టులు పూర్తవుతాయి. ఈ పరీక్ష విధానాన్ని మొదట నిలోఫర్ లోకి అందుబాటులోకి తెచ్చి నెక్ట్స్ మహారాష్ట్ర లో ప్రవేశపెడుతున్నాని సంస్థ నిర్వాహకులు తెలిపారు. నిలోఫర్ ఆసుపత్రిలో పిల్లలకు, గర్భిణులకు ఇలాంటి టెస్టుల ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని నిలోఫర్ వైద్యులు తెలిపారు. ఇది పిల్లలు, గర్భిణీ స్త్రీలకు చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. భారతదేశంలో ఈ పరివర్తనాత్మక కార్యక్రమంను అందుబాటులోకి వచ్చింది. అమ్మత్ స్వస్త్ భారత్‌తో ఆరోగ్య పర్యవేక్షణ ఇక సెల్ఫీ తీసుకున్నంత సులభం. మొబైల్ ఫేస్ స్కానింగ్ టెక్నాలజీ కీలకమైన ఆరోగ్య సమాచారాన్ని వేగవంతమైన రీతిలో అందిస్తుంది. దీనితో రక్తపోటు, హార్ట్ రేట్, హీమోగ్లోబిన్ ఏ1సి వంటివి తెలుసుకోవచ్చు. ఈ పరీక్షలు 20 -60 సెకన్ల లోనే పూర్తవుతాయి. త్వరలోనే ఈ సేవలను దేశంలో కూడా అందుబాటులోకి తీసుకురానున్నామని నిర్వాహకులు తెలిపారు.

## తరచుగా బాత్రూంలోకి పరిగెడుతున్నారా..? వామ్మో.. ఆ డేంజర్ వ్యాధుల లక్షణం కావొచ్చు..



నేటి బిజీ జీవితంలో.. మనం తరచుగా మన శరీరం ఇచ్చే సంకేతాలను విస్మరిస్తాము. కానీ తీవ్రమైన వ్యాధులను సూచించే కొన్ని లక్షణాలు ఉన్నాయి. తరచుగా మూత్ర విసర్జన.. థైరాయిడ్ లక్షణాలు కూడా అలాంటి సంకేతాలే.. వీటిని తేలికగా తీసుకోవడం చాలా ప్రమాదకరం.. నేటి బిజీ జీవితంలో.. మనం తరచుగా మన శరీరం ఇచ్చే సంకేతాలను విస్మరిస్తాము. కానీ తీవ్రమైన వ్యాధులను సూచించే కొన్ని లక్షణాలు ఉన్నాయి. తరచుగా మూత్ర విసర్జన.. థైరాయిడ్ లక్షణాలు కూడా అలాంటి సంకేతాలే.. వీటిని తేలికగా తీసుకోవడం చాలా ప్రమాదకరం. మీరు తరచుగా మూత్ర విసర్జన చేయాల్సి వచ్చినా.. అలాగే మీకు చాలా దాహం అనిపించినా.. ఇది యూరిన్ ఇన్ఫెక్షన్ కు సంబంధించిన సమస్య కావచ్చు. దీనికి అనేక కారణాలు, వ్యాధులు ఉండవచ్చు. రోజంతా తరచుగా మూత్ర విసర్జనకు ఏ వ్యాధులు కారణమవుతాయి.. వాటి ప్రధాన లక్షణాలు ఏమిటి..? వైద్య నిపుణులు ఏం చెబుతున్నారో ఈ కథనంలో తెలుసుకోండి.. తరచుగా మూత్ర విసర్జన పలు వ్యాధులను సూచిస్తుంది.. అవేంటో తెలుసుకోండి.. డయాబెటిస్.. మాక్స్ హాస్పిటల్ డాక్టర్ రోహిత్ కుమార్ మాట్లాడుతూ.. మీరు రోజంతా తరచుగా మూత్ర విసర్జన చేయాల్సి వస్తే.. మీకు చాలా దాహం వేస్తే, అది డయాబెటిస్ సంకేతం కావచ్చు. డయాబెటిస్‌లో, శరీరం గ్లూకోజ్‌ను సరిగ్గా ప్రాసెస్ చేయలేకపోతుంది.. దీని కారణంగా మూత్రపిండాలు ఎక్కువ మూత్రాన్ని ఉత్పత్తి చేస్తాయి. మూత్ర మార్గ సంక్రమణ మహిళల్లో ఇది చాలా సాధారణం అని డాక్టర్ రోహిత్ వివరించారు. తరచుగా మూత్ర విసర్జన చేయడం, మూత్ర విసర్జన చేసేటప్పుడు మంట లేదా నొప్పి, దుర్వాసనతో కూడిన మూత్రం, ఇవన్నీ %ఖు×% లక్షణాలు కావచ్చు. దీనికి చికిత్స చేయకపోతే, అది మూత్రపిండాలకు చేరుకుంటుంది. ప్రోస్టేట్ సమస్యలు పురుషులలో, ప్రోస్టేట్ గ్రంథి విస్తరించడం వల్ల మూత్ర నాళంపై ఒత్తిడి పెరుగుతుంది, దీని వలన తరచుగా మూత్రవిసర్జన జరుగుతుంది, ముఖ్యంగా రాత్రి సమయంలో ఇది ఎక్కువగా కనిపిస్తుంది. అతి చురుకైన మూత్రాశయం ఈ స్థితిలో, మూత్రాన్ని బిగ పట్టుకోవడం కష్టం అవుతుంది. మూత్ర విసర్జన చేయాలనే కోరిక కొద్దిగా వచ్చినా, వెంటనే టాయిలెట్‌కి వెళ్లాలి. ఇది నాడీ సంబంధిత కారణాల వల్ల కూడా కావచ్చు. మందులు తీసుకోవడం లేదా చాలా నీరు త్రాగడం.. మూత్రవిసర్జన (మూత్ర విసర్జనను పెంచే మందులు) వంటి కొన్ని మందులు కూడా తరచుగా మూత్రవిసర్జనకు కారణమవుతాయి. వేసవి కాలంలో ఎక్కువ నీరు త్రాగడం వల్ల కూడా ఈ ఫ్రీక్వెన్సీ పెరుగుతుంది. అయితే.. తరచుగా మూత్ర విసర్జన లక్షణాలను గమనిస్తే.. వెంటనే వైద్య నిపుణులను సంప్రదించి వారు సూచించిన విధంగా చికిత్స పొందండి..

## ఉల్లిపాయలు కోసేటప్పుడు కంటి నుంచి నీళ్లు రావద్దంటే ఏం చేయాలి? అద్భుతమైన చిట్కాలు!



సహజంగా ఉల్లిపాయలు కోసేటప్పుడు కళ్ల నుంచి నీళ్లు రావడానికి ప్రధాన కారణంగా అందులో ఉండే ఎంజైమ్‌లు. ఉల్లిపాయను కోసినప్పుడు దానిలో ఉన్న ఈ వాయువులలో ఒకటి బయటకు వస్తుంది. దీని నుంచి దీనిని సై ప్రొపనెథియల్ ఆక్సైడ్ అంటారు. ఉల్లిపాయలు కోసేటప్పుడు కంటి నుంచి నీళ్ల రావడంతో ఇబ్బందలుఉ పడుతుంటారు. మరి నీళ్లు రాకుండా, కంట్లో మంట రాకుండా ఉండాలంటే ఏం చేయాలో తెలుసా? ఈ అద్భుతమైన ట్రిక్స్ ఉపయోగిస్తే ఎలాంటి ఇబ్బంది ఉండదు.

### కన్నీళ్లు ఎందుకు వస్తాయి?

సహజంగా ఉల్లిపాయలు కోసేటప్పుడు కళ్ల నుంచి నీళ్లు రావడానికి ప్రధాన కారణంగా అందులో ఉండే ఎంజైమ్‌లు. ఉల్లిపాయను కోసినప్పుడు దానిలో ఉన్న ఈ వాయువులలో ఒకటి బయటకు వస్తుంది. దీని నుంచి దీనిని సై ప్రొపనెథియల్ ఆక్సైడ్ అంటారు. ఇది కంటి పొరను ఇబ్బంది పెడుతుంది. దీని వల్ల కళ్ళ నుండి కన్నీళ్లు రావడం ప్రారంభమవుతుంది. కొన్ని హోమ్ రెమిడీస్ పాటిస్తే కంటి నీళ్లను నివారించవచ్చంటున్నారు నిపుణులు.

### గాగుల్స్ వాడకం:

ఉల్లిపాయలు కోసేటప్పుడు మీరు గాగుల్స్ ఉపయోగించవచ్చు. కళ్లకు గాలి తగలకుండా ఉండే ప్రత్యేక రకం గాగుల్స్ ఇది. ఈ విధంగా వాయువు మీ కళ్ళకు చేరదు. దీని వల్ల ఉల్లిపాయలు కోసేటప్పుడు కన్నీళ్ల రావు.ఉల్లిపాయలు కోసేటప్పుడు కంటి నుంచి నీళ్లు రావద్దంటే ఏం చేయాలి? అద్భుతమైన చిట్కాలు! సహజంగా ఉల్లిపాయలు కోసేటప్పుడు కళ్ల నుంచి నీళ్లు రావడానికి ప్రధాన కారణంగా అందులో ఉండే ఎంజైమ్‌లు. ఉల్లిపాయను కోసినప్పుడు దానిలో ఉన్న ఈ వాయువులలో ఒకటి బయటకు వస్తుంది. దీని నుంచి దీనిని సై ప్రొపనెథియల్ ఆక్సైడ్ అంటారు. ఇది..

## బరువు తగ్గాలనుకుంటున్నారా? అయితే, మీరు కాఫీ తాగటం ఇలా అలవాటు చేసుకోండి..



కాఫీ అనేది ప్రపంచవ్యాప్తంగా ప్రజలు ఇష్టపడతారు. కాఫీ శరీరానికి సహజమైన శక్తిని అందిస్తుంది. అలాగే, ఇది ఒత్తిడిని తగ్గిస్తుంది. బరువు నియంత్రణలో సహాయపడుతుంది. తియ్యని కాఫీ తాగడం అనేది మీ దినచర్యలో మీరు చేసే ఆరోగ్యకరమైన మార్పు. మీ రోజువారీ ఆహారంలో తీయని కాఫీని చేర్చుకోవటం వల్ల కలిగే ముఖ్యమైన ప్రయోజనాలు కూడా ఉన్నాయి. కాఫీ అనేది ప్రపంచవ్యాప్తంగా ప్రజలు ఇష్టపడతారు. కాఫీ శరీరానికి సహజమైన శక్తిని అందిస్తుంది. అలాగే, ఇది ఒత్తిడిని తగ్గిస్తుంది. బరువు నియంత్రణలో సహాయపడుతుంది. తియ్యని కాఫీ తాగడం అనేది మీ దినచర్యలో మీరు చేసే ఆరోగ్యకరమైన మార్పు. మీ రోజువారీ ఆహారంలో తీయని కాఫీని చేర్చుకోవటం వల్ల కలిగే ముఖ్యమైన ప్రయోజనాలు కూడా ఉన్నాయి. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం..

### బరువు తగ్గండి..

మీరు బరువు తగ్గాలనుకుంటే, కాఫీ మీకు ఉత్తమ ఎంపిక. తీయని కాఫీ తాగడం ద్వారా మీ బరువును అదుపులో ఉంచుకోవచ్చు. అలాగే, కాఫీలో ఉండే కెఫిన్ జీవక్రియను పెంచడానికి, కొవ్వును కాల్చడానికి సహాయపడుతుంది. కెఫీన్ మీ హృదయ స్పందన రేటు, శక్తి వ్యయాన్ని తాత్కాలికంగా పెంచుతుంది. రోజంతా ఎక్కువ కేలరీలను బర్న్ చేయడంలో మీకు సహాయపడుతుంది.

### యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి..

యాంటీఆక్సిడెంట్ల ప్రధాన వనరులలో కాఫీ ఒకటి. క్యాన్సర్, గుండె జబ్బులు, అకాల వృద్ధాప్యంతో సహా అనేక రకాల ఆరోగ్య సమస్యలకు కారణమయ్యే ఫ్రీ రాడికల్స్, సెల్-డ్యామేజింగ్ మాలిక్యూల్స్ హానికరమైన ప్రభావాలతో పోరాడటానికి యాంటీఆక్సిడెంట్లు శరీరానికి సహాయపడతాయి. ఈ యాంటీఆక్సిడెంట్లు కొన్ని వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించగలవు. అలాగే, తియ్యని కాఫీ మీ శరీరం మొత్తం ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి సహాయపడుతుంది. తగిన మోతాదులో కాఫీ తాగితే గుండె సమస్యలు, డయాబెటీస్, స్ట్రోక్స్ తదితర సమస్యల నుంచి రక్షణ లభిస్తుంది. చర్మ, ప్రొస్టేట్ వంటి క్యాన్సర్లు రాకుండా కాపాడుతాయి.

### మూడ్ మెరుగుదల

రోజూ జరిగే కొన్ని విషయాలు మనల్ని బాగా అలసిపోయేలా చేస్తాయి. ఇది మానసిక అలసట, ఒత్తిడికి కారణమవుతుంది. తీయని కాఫీ తాగడం వల్ల మన మానసిక స్థితి మెరుగుపడుతుందని అంటారు. కాఫీలోని కెఫిన్ మన మెదడులో డోపమైన్, సెరోటోనిన్ వంటి హార్మోన్లను విడుదల చేయడానికి సహాయపడుతుంది. కాఫీ సువాసన, దాని రుచి మన మనస్సు శ్రేయస్సుకు సహాయపడుతుంది. రోజుకు రెండు లేదా మూడు కప్పుల కాఫీ తాగేవారు ఎక్కువకాలం జీవిస్తారని ఓ అధ్యయనం స్పష్టం చేసింది. కాఫీ అలవాటు డిప్రెషన్‌ను నియంత్రించడంలో సహాయపడుతుంది. బ్రెస్ట్ క్యాన్సర్ రాకుండా కాపాడుతుంది. యాంటీ ఆక్సిడెంట్లకు అద్భుతమైన మూలం. కాలేయాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. హార్ట్ స్ట్రోక్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. అయితే, కాఫీని మితంగా తాగితేనే మంచిది. అతిగా తాగటం వల్ల కూడా అనారోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంది. ఎక్కువ కాఫీలు తాగటం వల్ల ఆకలి మందగించేలా చేస్తుంది. నిద్ర లేమి సమస్యలను కలిగిస్తుంది. జీర్ణ సమస్యలు కనిపిస్తాయి. ఒత్తిడి పెరుగుతుంది. ఎసిడిటీ సమస్యలు వేధిస్తుంది.

## ఓర్నాయనో.. బ్రెడ్ తినే అలవాటుందా..? అయితే, ఆ సమస్య రావడం పక్కా అంట..



ఉరుకులు పరుగుల జీవితంలో చాలా మంది.. ఏది అందుబాటులో ఉంటే.. అది తింటుంటారు.. కొంతమంది సమయం లేక బ్రెడ్ లాంటి వాటిని తింటారు. ఉదయం వేళ టీతో లేదా.. సాయంత్రం వేళ స్నాక్స్ గా బ్రెడ్ తీసుకుంటారు.. అయితే.. మీరు ప్రతిరోజూ అల్పాహారంగా బ్రెడ్ తింటుంటే, ఈ వార్త మీకు ఉపయోగకరంగా ఉండవచ్చు.. ఉరుకులు పరుగుల జీవితంలో చాలా మంది.. ఏది అందుబాటులో ఉంటే.. అది తింటుంటారు.. కొంతమంది సమయం లేక బ్రెడ్ లాంటి వాటిని తింటారు. ఉదయం వేళ టీతో లేదా.. సాయంత్రం వేళ స్నాక్స్ గా బ్రెడ్ తీసుకుంటారు.. అయితే.. మీరు ప్రతిరోజూ అల్పాహారంగా బ్రెడ్ తింటుంటే, ఈ వార్త మీకు ఉపయోగకరంగా ఉండవచ్చు.. మీరు క్రమం తప్పకుండా బ్రెడ్ తీసుకుంటుంటే జాగ్రత్తగా ఉండాలని.. వైట్ బ్రెడ్ చాలా సమస్యలను కలిగిస్తుందని వైద్య నిపుణులు చెబుతున్నారు. వాస్తవానికి ఇప్పుడు బ్రెడ్ అనేక రకాలుగా లభిస్తుంది. సాధారణంగా, బ్రెడ్‌లో శుద్ధి చేసిన పిండిని కలుపుతారు. వైట్ బ్రెడ్‌లో ఫైబర్ కంటెంట్ అస్సలు ఉండదు. ఇది కాకుండా, బ్రెడ్ పాతబడటం వల్ల చాలా నష్టాలు ఉన్నాయి. ఎక్స్‌పైరి డేట్ అయిపోయిన వాటిని తినడం వల్ల పలు సమస్యలు వచ్చే అవకాశం ఉంది.. అయితే.. బ్రెడ్ తినడం వల్ల మలబద్ధకం వస్తుందా? అది ఆరోగ్యానికి ఎంత మంచిది..? ప్రమాదకరం? నిపుణులు ఏం చెబుతున్నారో తెలుసుకుందాం.. బ్రెడ్ తినడం సాధారణంగా సురక్షితమని భావిస్తారు. బ్రెడ్ సులభంగా జీర్ణమవుతుందని, ఇది కడుపు సంబంధిత వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుందని చెబుతారు. తరచుగా ప్రజలు అనారోగ్యానికి గురైనప్పుడు, వారు రోటీకి బదులుగా బ్రెడ్ తినడం ప్రారంభిస్తారు. కానీ వైద్య శాస్త్రం ఈ విషయాలను సరైనవిగా పరిగణించదని నిపుణులు చెబుతున్నారు.

### బ్రెడ్ మలబద్ధకానికి కారణమవుతుంది..

ఢిల్లీలోని రాజీవ్ గాంధీ హాస్పిటల్ అదనపు ప్రొఫెసర్ డాక్టర్ అజిత్ జైన్ వివరిస్తూ, బ్రెడ్‌లో దాదాపు ఫైబర్ ఉండదు. దీని కారణంగా జీర్ణవ్యవస్థ ప్రభావితమవుతుంది. ఫైబర్ ఆహారాన్ని జీర్ణం చేయడంలో సహాయపడుతుంది. ఇది మలవిసర్జనను సులభతరం చేస్తుంది. ఫైబర్ లేకపోవడం వల్ల మలవిసర్జనలో ఇబ్బంది ఏర్పడుతుంది. మీరు బ్రెడ్‌ను క్రమం తప్పకుండా తింటే, శరీరానికి తగినంత ఫైబర్ అందదు.. దీని కారణంగా ఆహారాన్ని జీర్ణం చేయడంలో ఇబ్బంది ఏర్పడుతుంది.. మలబద్ధకం సంభవించవచ్చు. బ్రెడ్‌ను క్రమం తప్పకుండా తినడం వల్ల జీర్ణవ్యవస్థ కూడా బలహీనపడుతుంది. దీనితో పాటు, బ్రెడ్ కారణంగా అపానవాయువు, గ్యాస్, ఆమ్లత్వం సమస్య కూడా వస్తుంది.

### బ్రెడ్.. క్యాన్సర్‌కు కారణమవుతుందా?

నేషనల్ లైబ్రరీ ఆఫ్ మెడిసిన్ ప్రకారం.. బ్రెడ్ వినియోగం %-% క్యాన్సర్ పై అనేక అధ్యయనాలు జరిగాయి.. కానీ బ్రెడ్ కడుపు లేదా మరే ఇతర క్యాన్సర్ మధ్య ప్రత్యక్ష సంబంధం కనుగొనబడలేదు. బ్రెడ్ తినే వ్యక్తులు ఏదైనా ప్రత్యేకమైన క్యాన్సర్‌ను అభివృద్ధి చేయలేదు కానీ.. బ్రెడ్ ఖచ్చితంగా మలబద్ధకానికి కారణమవుతుంది.

### బ్రౌన్ బ్రెడ్ తినవచ్చా లేదా?

అల్పాహారంగా బ్రెడ్ తినే అలవాటు ఉంటే, బ్రెడ్ ఎంచుకోవడంలో జాగ్రత్తగా ఉండాలని డాక్టర్ మాన్సి అంటున్నారు. వైట్ బ్రెడ్ కు బదులుగా బ్రౌన్ బ్రెడ్ తినవచ్చు. బ్రౌన్ బ్రెడ్ పిండితో తయారు చేయబడింది.. ఇది తగినంత ఫైబర్ కలిగి ఉంటుంది. బ్రౌన్ బ్రెడ్ తినడం ద్వారా, శరీరానికి తగినంత ఫైబర్ లభిస్తుంది.. ఆహారం జీర్ణం కావడం సులభం అవుతుంది.

## చేదు అని చిన్నచూపు చూడకండి.. వేపతో వెలకట్టలేనన్ని ప్రయోజనాలు











వేపాకు అనేది అందరికీ సులభంగా దొరకుతుంది. ఇది ఆరోగ్యానికి కూడా చాలా మేలు చేస్తుందని చెబుతుంటారు. అనేక ఔషధ గుణాలు ఉన్న ఈ మొక్క రుచి చేదుగా ఉన్నప్పటికీ ఆరోగ్యానికి మాత్రం అనేక ప్రయోజనాలు కలిగిస్తుందంట. కాగా, అవి ఏవో ఇప్పుడు మనం వివరంగా తెలుసుకుందాం. వేపాకులో అనేక ఔషధ గుణాలు ఉంటాయి. అంతే కాకుండా దీనిని ఇప్పటికీ కూడా ఆయుర్వేదంలో ఉపయోగిస్తుంటారు. ముఖ్యంగా చర్మ వ్యాధులకు ఇది బెస్ట్ మెడిసన్. వేప చెట్టు చాలా రకాల రసాయన సమ్మేళనాలు కలిగి ఉంటుంది. వేప బెరడు నుంచి ఆకులు, పండ్లు, చివరకు వేరు వరకు ప్రతి ఒక్కటీ వివిధ వ్యాధుల నుంచి మానవులను కాపాడుతుందంట. అనేక రకాల చికిత్సలో వీటిని ఉపయోగిస్తారు. కాగా వేపతో కలిగే ప్రయోజనాలు చూద్దాం. వేపాకులో అనేక ఔషధ గుణాలు ఉంటాయి. అంతే కాకుండా దీనిని ఇప్పటికీ కూడా ఆయుర్వేదంలో ఉపయోగిస్తుంటారు. ముఖ్యంగా చర్మ వ్యాధులకు ఇది బెస్ట్ మెడిసన్. వేప చెట్టు చాలా రకాల రసాయన సమ్మేళనాలు కలిగి ఉంటుంది. వేప బెరడు నుంచి ఆకులు, పండ్లు, చివరకు వేరు వరకు ప్రతి ఒక్కటీ వివిధ వ్యాధుల నుంచి మానవులను కాపాడుతుందంట. అనేక రకాల చికిత్సలో వీటిని ఉపయోగిస్తారు. కాగా వేపతో కలిగే ప్రయోజనాలు చూద్దాం.

వేప క్యాన్సర్ కణాలను చంపడంలో ముందుంటుందంట. ప్రతి వ్యక్తి శరీరంలో క్యాన్సర్ కణాలు ఉండటం అనేది కామన్. అయితే అవి శరీరంలో వాటి స్థానంలో అవి ఉంటే ఎలాంటి సమస్య ఉండదు. కానీ కొన్ని పరిస్థితులు, తీసుకుంట్ను ఆహారం వలన అవి అన్ని ఒక్కచోట చేరడతో అది తీవ్రమైన సమస్యగా మారుతుంది. అయితే వేపాకు తీసుకోవడం వలన ఇది శరీరంలోని క్యాన్సర్ కణాలు పెరగకుండా, నిర్ధిష్టపరిమితిలో ఉంచుతుందంట. దీని వలన క్యాన్సర్‌కు అడ్డుకట్టపడుతుంది. వేప క్యాన్సర్ కణాలను చంపడంలో ముందుంటుందంట. ప్రతి వ్యక్తి శరీరంలో క్యాన్సర్ కణాలు ఉండటం అనేది కామన్. అయితే అవి శరీరంలో వాటి స్థానంలో అవి ఉంటే ఎలాంటి సమస్య ఉండదు. కానీ కొన్ని పరిస్థితులు, తీసుకుంట్ను ఆహారం వలన అవి అన్ని ఒక్కచోట చేరడతో అది తీవ్రమైన సమస్యగా మారుతుంది. అయితే వేపాకు తీసుకోవడం వలన ఇది శరీరంలోని క్యాన్సర్ కణాలు పెరగకుండా, ని ర్ధి ష్ట ప రి మి తి లో ఉంచుతుందంట. దీని వలన క్యాన్సర్‌కు అడ్డుకట్టపడుతుంది.

శరీరంలోని చెడు బ్యాక్టీరియాను నశింప చేయడంలో వేప ముందుం ఉంటుందంట.దీని ఆకులను మెత్తగా రుబ్బి ఆ పేస్ట్‌ను శరీరానికి రుద్ది కాసేపటి తర్వాత నీటితో కడిగి వేయాలి. దీని వలన చర్మసమస్యలు దూరం అవ్వడమే కాకుండా కాంతివంతంగా చేస్తుందంట. అలాగే ఇది యాంటీ బాక్టీరియల్ క్లెన్సర్ గా పని చేస్తుందంట. అంతే కాకుండా వేపాకు నీటితో స్నానం చేయడం వలన కూడా శరీరంలో బ్యాక్టీరియా నశిస్తుందని చెబుతున్నారు వైద్యనిపుణులు. శరీరంలోని చెడు బ్యాక్టీరియాను నశింప చేయడంలో వేప ముందుం ఉంటుందంట.దీని ఆకులను మెత్తగా రుబ్బి ఆ పేస్ట్‌ను శరీరానికి రుద్ది కాసేపటి తర్వాత నీటితో కడిగి వేయాలి. దీని వలన చర్మసమస్యలు దూరం అవ్వడమే కాకుండా కాంతివంతంగా చేస్తుందంట. అలాగే ఇది యాంటీ బాక్టీరియల్ క్లెన్సర్ గా పని చేస్తుందంట. అంతే కాకుండా వేపాకు నీటితో స్నానం చేయడం వలన కూడా శరీరంలో బ్యాక్టీరియా నశిస్తుందని చెబుతున్నారు వైద్యనిపుణులు.

ఇక వేపాకును రసం చేసుకొని తాగడం వలన జీర్ణక్రియ సాఫీగా సాగుతుందంట. దీని వలన ఇది శరీరంలోని చెడు కొవ్వును కరిగిస్తుంది. అంతే కాకుండా మలబద్ధకం, గ్యాస్ , ఎసిడిటీ సమస్య నుంచి కూడా ఉపశమనం కలిగిస్తుంది. అలాగే వేపలో ఉండే యాంటీ బాక్టీరియల్ చెడు బ్యాక్టీరియాను తొలగించి, రక్తాన్ని శుద్ధి చేస్తుందంట. అయితే వేపాకు రసంతో ఇన్ని ప్రయోజనాలు ఉన్నప్పటికీ దీనిని ఎక్కువమోతాదులో కాకుండా, మితంగా తీసుకోవాలని సూచిస్తున్నారు వైద్యులు. ఇక వేపాకును రసం చేసుకొని తాగడం వలన జీర్ణక్రియ సాఫీగా సాగుతుందంట. దీని వలన ఇది శరీరంలోని చెడు కొవ్వును కరిగిస్తుంది. అంతే కాకుండా మలబద్ధకం, గ్యాస్ , ఎసిడిటీ సమస్య నుంచి కూడా ఉపశమనం కలిగిస్తుంది. అలాగే వేపలో ఉండే యాంటీ బాక్టీరియల్ చెడు బ్యాక్టీరియాను తొలగించి, రక్తాన్ని శుద్ధి చేస్తుందంట. అయితే వేపాకు రసంతో ఇన్ని ప్రయోజనాలు ఉన్నప్పటికీ దీనిని ఎక్కువమోతాదులో కాకుండా, మితంగా తీసుకోవాలని సూచిస్తున్నారు వైద్యులు.

అదే విధంగా వేప గింజలు కూడా ఆరోగ్యానికి చాలా మంచివంట. వీటిని తినడం వలన ఇవి కడుపులోని నులిపురుగులను నశింపచేయడమే కాకుండా, పేగు ఆరోగ్యానికి మేలు చేస్తుంది. అలాగే వేపాకు చర్మవ్యాధులు, కాలియన గాయాలు, జుట్టుసంరక్షణ, తలలోని పేలు వంటి సమస్యల నుంచి బయటపడేలా చేస్తుంది. అదే విధంగా వేప వేర్లలో కూడా అనేక ఔషధ గుణాలు ఉంటాయి, ఇవి క్యాన్సర్ నుంచి పోరాడే శక్తిని ఇస్తుంది. అదే విధంగా వేప గింజలు కూడా ఆరోగ్యానికి చాలా మంచివంట. వీటిని తినడం వలన ఇవి కడుపులోని నులిపురుగులను నశింపచేయడమే కాకుండా, పేగు ఆరోగ్యానికి మేలు చేస్తుంది. అలాగే వేపాకు చర్మవ్యాధులు, కాలియన గాయాలు, జుట్టుసంరక్షణ, తలలోని పేలు వంటి సమస్యల నుంచి బయటపడేలా చేస్తుంది. అదే విధంగా వేప వేర్లలో కూడా అనేక ఔషధ గుణాలు ఉంటాయి, ఇవి క్యాన్సర్ నుంచి పోరాడే శక్తిని ఇస్తుంది.


## ఫోన్ ఎక్కువగా చూడటం వలన బ్రెయిన్ ట్యూమర్ వస్తుందా?












ప్రస్తుతం బ్రెయిన్ ట్యూమర్ కేసులనేవి విపరీతంగా పెరిగిపోతున్నాయి. తీసుకుంటున్న ఆహారం, జీవన శైలి, వర్క్ ప్రెషర్ ఇలా చాలా కారణాల వలన అనేక మంది బ్రెయిన్ ట్యూమర్ బారిన పడుతున్నారు. మెదడులో కణితి కనిపించడాన్ని బ్రెయిన్ ట్యూమర్ అంటారు. కాగా, నేడు ప్రపంచ బ్రెయిన్ ట్యూమర్ దినోత్సవం. కాబట్టి అసలు బ్రెయిన్ ట్యూమర్ అంటే ఏంటి? ఎక్కువగా ఫోన్ వాడితే బ్రెయిన్ ట్యూమర్ వస్తుందా అనే విషయాల గురించి తెలుసుకుందాం. బ్రెయిన్ ట్యూమర్ అనేది తీవ్రమైన వ్యాధి. మెదడులో కణితి కనిపిస్తే దాన్ని బ్రెయిన్ ట్యూమర్ అంటారు. కొంత మంది ఆరోగ్యంగా ఉన్నప్పటికీ ఒక్కసారిగా దీని లక్షణాలు బయటపడుతుంటాయి. కాగా, దాని గురించే ఇప్పుడు మనం తెలుసుకుందాం. బ్రెయిన్ ట్యూమర్ అనేది తీవ్రమైన వ్యాధి. మెదడులో కణితి కనిపిస్తే దాన్ని బ్రెయిన్ ట్యూమర్ అంటారు. కొంత మంది ఆరోగ్యంగా ఉన్నప్పటికీ ఒక్కసారిగా దీని లక్షణాలు బయటపడుతుంటాయి. కాగా, దాని గురించే ఇప్పుడు మనం తెలుసుకుందాం.

బ్రెయిన్ ట్యూమర్ ఉన్న వ్యక్తికి తల నొప్పి అనేది వస్తూ పోతూ ఉంటుంది. అంతే కాకుండా కొన్ని సార్లు విపరీతంగా తలనొప్పి వస్తుంటుంది. అలాగే ఇంకొన్ని సార్లు తలనొప్పితో పాటు వికారం, వాంతులు కూడా రావచ్చు. అలాగే దృష్టి, మాట,వినికిడి మారే ఛాన్స్ ఉంటుందంటున్నారు నిపుణులు. బ్రెయిన్ ట్యూమర్ ఉన్న వ్యక్తికి తల నొప్పి అనేది వస్తూ పోతూ ఉంటుంది. అంతే కాకుండా కొన్ని సార్లు విపరీతంగా తలనొప్పి వస్తుంటుంది. అలాగే ఇంకొన్ని సార్లు తలనొప్పితో పాటు వికారం, వాంతులు కూడా రావచ్చు. అలాగే దృష్టి, మాట,వినికిడి మారే ఛాన్స్ ఉంటుందంటున్నారు నిపుణులు.

అంతే కాకుండా బ్రెయిన్ ట్యూమర్ ఉన్న వ్యక్తి రోజులు గడిచే కొద్దీ,మానసిక స్థిరత్వాన్ని కోల్పోతారంట, జ్ఞాపకశక్తి తగ్గతుండటంతో గందరగోళానికి గురి అవుతారంట. తీవ్రమైన అలసట, వినికిడి లోపానికి గురికావడం జరుగుతుందంట. అంతే కాకుండా తల తిరగడం, కాళ్లు కదపలేకపోవడం వంటి సమస్యలు కూడా తలెత్తుతాయని చెబుతున్నారు వైద్యులు. అంతే కాకుండా బ్రెయిన్ ట్యూమర్ ఉన్న వ్యక్తి రోజులు గడిచే కొద్దీ,మానసిక స్థిరత్వాన్ని కోల్పోతారంట, జ్ఞాపకశక్తి తగ్గతుండటంతో గందరగోళానికి గురి అవుతారంట. తీవ్రమైన అలసట, వినికిడి లోపానికి గురికావడం జరుగుతుందంట. అంతే కాకుండా తల తిరగడం, కాళ్లు కదపలేకపోవడం వంటి సమస్యలు కూడా తలెత్తుతాయని చెబుతున్నారు వైద్యులు.

బ్రెయిన్ ట్యూమర్ అనేది ఎక్కువగా వంశపారం పర్యంగా వస్తుందంట. కొన్ని సార్లు వయసుతో సంబంధం లేకుండా ఎవరికైనా వచ్చే ప్రమాదం లేకపోలేదని చెబుతున్నారు నిపుణులు. అంతే కాకుండా ఎక్కువ సేపు రేడియేషన్ కు గురైన వ్యక్తులకు కూడా బ్రెయిన్ ట్యూమర్ వచ్చే ఛాన్స్ ఉంటుందంట. బ్రెయిన్ ట్యూమర్ అనేది ఎక్కువగా వంశపారం పర్యంగా వస్తుందంట. కొన్ని సార్లు వయసుతో సంబంధం లేకుండా ఎవరికైనా వచ్చే ప్రమాదం లేకపోలేదని చెబుతున్నారు నిపుణులు. అంతే కాకుండా ఎక్కువ సేపు రేడియేషన్ కు గురైన వ్యక్తులకు కూడా బ్రెయిన్ ట్యూమర్ వచ్చే ఛాన్స్ ఉంటుందంట.

అయితే కొంత మందికి ఒక డౌట్ ఉంటుంది. అతిగా సెల్ ఫోన్ వాడితే బ్రెయిన్ ట్యూమర్ వస్తుందా అని. కాగా, దాని గురించి నిపుణులు ఏమంటున్నారంటే? ఎక్కువ సేపు సెల్ ఫోన్ వాడుతున్నా బ్రెయిన్ ట్యూమర్ వచ్చే ఛాన్స్ 60 శాతం ఉంది అని చెప్తున్నారు. అందువలన చాలా వరకు సెల్ ఫోన్‌కు దూరంగా ఉండటం చాలా మంచిదంట. అయితే కొంత మందికి ఒక డౌట్ ఉంటుంది. అతిగా సెల్ ఫోన్ వాడితే బ్రెయిన్ ట్యూమర్ వస్తుందా అని. కాగా, దాని గురించి నిపుణులు ఏమంటున్నారంటే? ఎక్కువ సేపు సెల్ ఫోన్ వాడుతున్నా బ్రెయిన్ ట్యూమర్ వచ్చే ఛాన్స్ 60 శాతం ఉంది అని చెప్తున్నారు. అందువలన చాలా వరకు సెల్ ఫోన్‌కు దూరంగా ఉండటం చాలా మంచిదంట.

## స్టార్ హొటళ్లలో చెఫ్‌లు తెల్ల టోపీలు ఎందుకు ధరిస్తారు? అసలు కారణం ఇదే!



నేటి కాలంలో, ఈ తెల్ల టోపీలు గౌరవ చిహ్నంగా మిగిలిపోయాయి. కానీ నేడు చెఫ్‌లు వారి పని వాతావరణం, వ్యక్తిగత ప్రాధాన్యతలకు అనుగుణంగా వివిధ రకాల తలపాగాలను ధరిస్తారు. నేటి చెఫ్‌లు టోక్స్ బ్లాంచ్‌లతో పాటు బెరెట్‌లు.. స్టార్ హొటళ్ళు, రెస్టారెంట్లలో వివిధ వంటకాలు తయారు చేసే చెఫ్‌లు పూర్తి అర్హతలు ఉండే ఆ ఉద్యోగానికి వస్తారు. చెఫ్‌గా ఉండటం కూడా ఒక వృత్తి.. ఇలా ఎందుకు ధరిస్తారోనని మీరెప్పుడైనా ఆలోచించారా?

### చెఫ్‌లు తెల్లటి టోపీలు ఎందుకు ధరిస్తారు?

చెఫ్‌లు ధరించే తెల్ల టోపీని పాక కళకు చిహ్నంగా భావిస్తారు. దీనిని ధరించడం కేవలం ఒక సంప్రదాయం కాదు, ఇది ఒక ఫ్యాషన్. దీని వెనుక అనేక నిర్దిష్ట కారణాలు ఉన్నాయి. అవి చెఫ్‌లు ధరించే ఈ తెల్ల టోపీని టోక్ లేదా టోక్ బ్లాంచ్ అంటారు. 100 మడతలు ఉన్న టోపీ పాక నైపుణ్యాన్ని సూచిస్తుంది. మొత్తంమీద మడతలు ఉన్న ఈ స్థూపాకార టోపీని చెఫ్ వృత్తికి చిహ్నంగా చెబుతారు.

**రోజుకు కేవలం రూ.50 పెట్టుబడితో మీ చేతికి రూ.**

**35 లక్షలు**

మరో సంచలనం సృష్టించేందుకు సిద్ధమవుతున్న అంబానీ.. జియో సర్‌ప్రైజ్! మోడీ సర్కార్ బంపర్ ఆఫర్..కేవలం 4 శాతం వడ్డీకే రూ. 3 లక్షల రుణం ఉల్లిపాయలు కోసేటప్పుడు కంటి నుంచి నీళ్లు రావద్దంటే ఏం చేయాలి?

**ఇలా చేస్తే ఏసీ విద్యుత్ బిల్లు సగానికి తగ్గించుకోవచ్చు: కేంద్రం**

**తెల్ల టోపీ చరిత్ర:**

టోక్ బ్లాంచ్ ధరించే చెఫ్‌ల ఆచారం 18వ శతాబ్దంలో ఫ్రాన్స్‌లో ఉద్భవించింది. ప్రసిద్ధ చెఫ్ మేరీ-ఆంటోయిన్ కారమ్ చెఫ్ టోక్ అనే తెల్లటి కోటును ప్రవేశపెట్టారు. గతంలో ఫ్రెంచ్ చెఫ్‌లు కాస్క్ ఎ మాచే అనే స్టాకింగ్ క్యాప్‌ను ధరించేవారు. తరువాత వంటగది పరిశుభ్రతకు సంబంధించిన కారణాల వల్ల వారు తెల్లని దుస్తులు ధరించడం ప్రారంభించారు. ఆ తర్వాత నైపుణ్యం, వృత్తి నైపుణ్యాన్ని సూచించడానికి చెఫ్‌లు 18-అంగుళాల తెల్లని టోపీలను ధరించడం ప్రారంభించారు.

**ఈ ఆధార్ కార్డు 5 సంవత్సరాలు మాత్రమే చెల్లుతుంది.. ఎందుకో తెలుసా?**

**ఆరోగ్య కారణాల వల్ల తెల్ల టోపీ:**

చెఫ్‌లు టోపీలు ధరిస్తారు. సంప్రదాయం కోసం మాత్రమే కాదు. ఇది ఒక ఫ్యాషన్ స్టేట్‌మెంట్. వంట చేసేటప్పుడు భద్రత, పరిశుభ్రతను కాపాడుకోవడంలో కూడా ఇది ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. వంటగది పరిశుభ్రత కారణాల వల్ల చెఫ్‌లు ఈ పొడవైన తెల్లటి టోపీలను ధరిస్తారు. ఇది ఆహారంలోకి జుట్టు రాకుండా నిరోధిస్తుంది. ఇది శుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించడానికి వీలు కల్పిస్తుంది. మరొక కారణం ఏమిటంటే ఈ టోపీలు చెమటను పీల్చుకునే లక్షణాలను కలిగి ఉంటాయి. వంట చేసేటప్పుడు శరీరం వేడిగా ఉంటుంది. దీనివల్ల చెమట పడుతుంది. అందువల్ల చెమటను పీల్చుకునే లక్షణాలను కలిగి ఉన్న ఈ టోపీలను చెఫ్‌లు పరిశుభ్రత కారణాల వల్ల ధరిస్తారట. ఇది చెఫ్‌లు పనిలో వృత్తి నైపుణ్యం, క్రమశిక్షణను కొనసాగించడానికి సహాయపడుతుంది.

**మరో సంచలనం సృష్టించేందుకు సిద్ధమవుతున్న అంబానీ.. జియో సర్‌ప్రైజ్‌తో మార్కెట్ షేక్!**

అయితే, నేటి కాలంలో, ఈ తెల్ల టోపీలు గౌరవ చిహ్నంగా మిగిలిపోయాయి. కానీ నేడు చెఫ్‌లు వారి పని వాతావరణం, వ్యక్తిగత ప్రాధాన్యతలకు అనుగుణంగా వివిధ రకాల తలపాగాలను ధరిస్తారు. నేటి చెఫ్‌లు టోక్స్ బ్లాంచ్‌లతో పాటు బెరెట్‌లు, పిల్‌బాక్స్ టోపీలు, బేస్‌బాల్ క్యాప్‌లను ధరిస్తారు.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
బుధవారం 11 - 06 - 2025

# రియల్ ఎస్టేట్ లాభాల రహస్యం..
# హౌస్ ఫ్లిప్పింగ్ అంటే ఏంటి దీంతో డబ్బులెలా సంపాదించొచ్చు?



రియల్ ఎస్టేట్ ను వ్యాపారంగా మార్చుకుని డబ్బులు సంపాదిస్తున్నవారు ఎంతో మంది ఉన్నారు. ఇందులో కొత్త పోకడలు ఎన్నో వచ్చాయి. బడ్జెట్‌తో కూడిన హౌస్ ఫ్లిప్పింగ్ అనేది ఒక తెలివైన పెట్టుబడి వ్యూహం. ఇది ఎక్కువ డబ్బు ఖర్చు చేయకుండా గణనీయమైన లాభాలను సంపాదించడంలో సహాయపడుతుంది. అయితే అసలు బడ్జెట్ ఫ్లిప్పింగ్ అంటే ఏమిటి? ఇది ఎలా పనిచేస్తుంది? దీని ద్వారా డబ్బులు ఎలా సంపాదించుకోవచ్చు అనే విషయాలను పరిశీలిద్దాం. నిపుణుల అభిప్రాయం ప్రకారం.. సాధారణంగా ఇల్లు కొనడం దాన్ని మంచి ధర పలికినప్పుడు తిరిగి అమ్మేయడం అనే పద్ధతి ఇటీవల మంచి పెట్టుబడి అవకాశంగా పరిగణించబడుతుంది. భారతదేశంలో, హౌస్ ఫ్లిప్పింగ్ అనేది చాలా తక్కువ మందికి మాత్రమే తెలుసు. అంటే తక్కువ విలువ కలిగిన ఇళ్లను లేదా ఆస్తులను కొనుగోలు చేయడం, వాటిని మరమ్మత్తు చేయడం, ఆపై లాభానికి విక్రయించడం అనే పెట్టుబడి పద్ధతి చాలా దృష్టిని ఆకర్షిస్తోంది. సాంప్రదాయకంగా ధనవంతుల వ్యాపారంగా భావించినప్పటికీ, ఆలోచనాత్మకంగా, వ్యూహాత్మకంగా చేస్తే తక్కువ బడ్జెట్‌లో కూడా ఇళ్లను ఫ్లిప్ చేయడం సాధ్యమే. తక్కువ డిమాండ్ ఉన్న స్థలాలకు, ఇళ్ళకు చిన్నపాటి మరమ్మతులు, ఇంటీరియర్ వంటి సౌకర్యాలు కల్పించి దానికి భారీ డిమాండ్ ను కల్పించవచ్చు. స్వల్ప మరమ్మత్తు పనులు మాత్రమే అవసరమయ్యే, తక్కువ ఖర్చుతో కూడిన గృహ మెరుగుదలలు భారీ లాభాలను తెస్తాయి.

### సరైన ఆస్తిని కనుగొనడం

తక్కువ ఖర్చుతో హౌస్ ఫ్లిప్పింగ్‌లో విజయానికి ముఖ్యమైన నియమం సరైన పెట్టుబడి ఆస్తులను ఎంచుకోవడం. బడ్జెట్-ఫ్రెండ్లీ ఫ్లిప్పింగ్‌లో, తక్కువ ధర ఉన్న ప్రాంతంలో, భవిష్యత్తులో అభివృద్ధి చెందుతుందని నమ్మకం ఉన్న ఇంటిని కొనుగోలు చేయడం ఉత్తమ సందర్భం. ఇండోర్, జైపూర్, కోయంబత్తూర్ వంటి టైర్ 2, టైర్ 3 నగరాలకు డిమాండ్ పెరుగుతోంది. ఇతర ప్రముఖ నగరాలతో పోలిస్తే వాటి ధరలు తక్కువగా ఉండటమే దీనికి కారణం. బ్యాంకులు విక్రయించే ఆస్తులు లేదా ఇంటి యజమానులు స్వయంగా అమ్మకానికి ఉంచే ఆస్తుల ద్వారా వాస్తవిక ఒప్పందాలు బడ్జెట్‌లో కొనుగోలుదారులకు అవకాశాలను సృష్టిస్తాయి. కాంట్రాక్టర్‌లు లేదా రియల్ ఎస్టేట్ ఏజెంట్లతో జాయింట్ వెంచర్లు చేయడం వల్ల ఆర్థిక భారంపై కొంత రిస్క్‌ను తగ్గించుకోవచ్చు, ఎందుకంటే వారికి అధిక ముందస్తు పెట్టుబడి అవసరం లేదు అని నిపుణులు చెప్తున్నారు.

### తక్కువ ఖర్చుతో కూడిన వ్యూహాలు

సాధారణంగా హౌస్ ఫ్లిప్పర్లు ముఖ్యమైన నిర్మాణ మార్పులు చేయకుండా, కాస్మెటిక్ మార్పులపై దృష్టి పెట్టడం ద్వారా లాభాలను సంపాదిస్తారు. మెరుగైన లైటింగ్, తాజా ఇంటీరియర్ పెయింట్, అప్‌గ్రేడ్ చేసిన ఫ్లోర్‌లు, ప్రాథమిక మరమ్మత్తులు వంటి సాధారణ పునరుద్ధరణలు ఆస్తి రూపాన్ని మెరుగుపరచడంలో చాలా సహాయపడతాయి. ఈ సాధారణ, సరసమైన మార్పులు హౌస్ ఫ్లిప్పర్‌లకు తక్కువ ఆర్థిక పెట్టుబడితో వేగవంతమైన పునఃవిక్రయాన్ని సాధించడానికి వీలు కల్పిస్తాయి. పునరుద్ధరణ ఖర్చులను కనిష్టంగా ఉంచుతూ ఆస్తి రూపాన్ని మెరుగుపరచడం లక్ష్యం.

### భారత మార్కెట్‌లో సవాళ్లు

ఏ ఇతర ప్రయత్నం వలెనే, భారతదేశంలో హౌస్ ఫ్లిప్పింగ్‌కు దాని స్వంత సవాళ్లు ఉన్నాయి. అతిపెద్ద సమస్యలలో ఒకటి నిధులు, ఎందుకంటే బ్యాంకులు ఫ్లిప్పింగ్ ప్రయోజనాల కోసం గృహ రుణాలను ఇవ్వడానికి విముఖత చూపుతాయి. ఇది చాలా మంది పెట్టుబడిదారులను తమ వ్యక్తిగత పొదుపులను ఉపయోగించుకోవడానికి లేదా ప్రైవేట్ ఫైనాన్సింగ్ కోసం వెతకడానికి బలవంతం చేస్తుంది. చట్టపరమైన సమస్యల సంక్లిష్టత యాజమాన్య వివాదాలు, భూమి టైటిల్ సమస్యలను నివారించడానికి తగిన శ్రద్ధ వహించాల్సిన అవసరాన్ని పెంచుతుంది. అంతేకాకుండా, ముఖ్యంగా మెట్రోపాలిటన్ నగరాల్లో మార్పులు చేయడానికి రెగ్యులేటరీ అనుమతి పొందడానికి సమయం పడుతుంది. ఇది మొత్తం వ్యయానికి తోడవుతుంది. అదనంగా, మార్కెట్ యొక్క అనూహ్యత, ఆర్థిక మందగమనాలు పునఃవిక్రయ విలువ, లాభ మార్జిన్‌ల విషయంలో ప్రమాదకరంగా మారవచ్చు.

### లాభదాయకమైన హౌస్ ఫ్లిప్పింగ్ వైపు మార్గం

అనేక సవాళ్లు ఉన్నప్పటికీ, వ్యూహాత్మకంగా చేస్తే లాభం కోసం ఇళ్లను ఫ్లిప్ చేయడం సాధ్యమే. మంచి మార్కెట్ పరిజ్ఞానం, సమర్థవంతమైన ఆస్తి ఎంపిక, పునరుద్ధరణ అమలు ఉన్న పెట్టుబడిదారులు గొప్ప లాభాలను సాధించగలరు. భారతదేశంలో రియల్ ఎస్టేట్ మార్కెట్ అభివృద్ధి చెందుతున్నందున, తక్కువ ఖర్చుతో కూడిన హౌస్ ఫ్లిప్పింగ్ రియల్ ఎస్టేట్ పెట్టుబడిలో ప్రారంభకులకు గొప్ప అవకాశం.

# మీరు బంగారం అమ్ముతున్నారా? ఈ ముఖ్యమైన విషయాలు తెలుసుకోండి

వినియోగదారులు ఆభరణాలు లేదా బంగారు కడ్డీలు వంటి భౌతిక బంగారాన్ని విక్రయించడానికి వెళ్ళినప్పుడు, వారికి తరచుగా మార్కెట్ ధర కంటే తక్కువ రేటును అందిస్తారు. బ్రాండెడ్ ఆభరణాల వ్యాపారులు కూడా కొన్నిసార్లు మేకింగ్ ఛార్జీల పేరుతో, కొన్నిసార్లు వెయిటేజీ..భారతదేశంలో బంగారం కేవలం పెట్టుబడి సాధనమే కాదు, ఒక సంప్రదాయం కూడా. ప్రజలు దీనిని సురక్షితమైన ఆస్తిగా భావిస్తారు. అవకాశం వచ్చినప్పుడు మంచి లాభాలు ఆర్జించాలని ఆశిస్తారు. కానీ నేటి కాలంలో బంగారం ధర రికార్డు స్థాయికి చేరుకున్నప్పటికీ దానిని అమ్మడం ఇప్పటికీ సులభం కాదు. అధిక ధరకు బంగారాన్ని కొనుగోలు చేసిన చాలా మందికి, ఇప్పుడు లాభం సంపాదించడానికి సరైన సమయం వచ్చినప్పుడు మార్కెట్లో తదనుగుణంగా ధర లభించడం లేదు.

### బంగారం అమ్మేటప్పుడు సమస్య ఏమిటి?

వినియోగదారులు ఆభరణాలు లేదా బంగారు కడ్డీలు వంటి భౌతిక బంగారాన్ని విక్రయించడానికి వెళ్ళినప్పుడు, వారికి తరచుగా మార్కెట్ ధర కంటే తక్కువ రేటును అందిస్తారు. బ్రాండెడ్ ఆభరణాల వ్యాపారులు కూడా కొన్నిసార్లు మేకింగ్ ఛార్జీల పేరుతో, కొన్నిసార్లు వెయిటేజీ పేరుతో తగ్గిస్తారు. ఇది కాకుండా మీ వద్ద బిల్లు లేదా సర్టిఫికేట్ లేకపోతే మీరు పొందే ధర ఇంకా తక్కువగా ఉండవచ్చు.


మరో సంచలనం సృష్టించేందుకు సిద్ధమవుతున్న అంబానీ.. జియో సర్‌ప్రైజ్!

మోడీ సర్కార్ బంపర్ ఆఫర్..కేవలం 4 శాతం వడ్డీకే రూ. 3 లక్షల రుణం

ఉల్లిపాయలు కోసేటప్పుడు కంటి నుంచి నీళ్లు రావద్దంటే ఏం చేయాలి?

ఇలా చేస్తే ఏసీ విద్యుత్ బిల్లు సగానికి తగ్గించుకోవచ్చు: కేంద్రం

**ఈ ఆధార్ కార్డు 5 సంవత్సరాలు మాత్రమే చెల్లుతుంది.. ఎందుకో తెలుసా?**



బంగారం అమ్మే ముందు ఈ విషయాలను గుర్తుంచుకోండి:

మణిపాల్ ఫిన్‌టెక్ పూజా సింగ్ మాట్లాడుతూ.. "బంగారాన్ని విక్రయించే ముందు వినియోగదారులు తమ బంగారం హాల్‌మార్క్ చేయబడిందని, కొనుగోలుకు సంబంధించిన పత్రాలు అందుబాటులో ఉన్నాయని నిర్ధారించుకోవాలి.

పాత ఆభరణాలను విక్రయించడానికి వినియోగదారులు పాత బిల్లులు, పత్రాలు, స్వచ్ఛత ధృవీకరణ పత్రం, బంగారం దొంగిలించలేదని ఒక ప్రకటన తీసుకురావాలని ఇండియా బులియన్ అండ్ జ్యువెలర్స్ అసోసియేషన్ జాతీయ కార్యదర్శి సురేంద్ర మెహతా అన్నారు.

### బంగారం అమ్మడం ద్వారా లాభం ఎలా పొందాలి?

హాల్‌మార్క్ తప్పనిసరి: ఇది బంగారం స్వచ్ఛతకు రుజువు.

బిల్లులు, పత్రాలను సిద్ధంగా ఉంచుకోండి: కొనుగోలు రసీదు, పత్రాలు, వీలైతే, వాల్యుయేషన్ రిపోర్ట్ ఉండాలి.

మీరు కొనుగోలు చేసిన అదే ఆభరణాల వ్యాపారి దగ్గరికి వెళ్లండి: ఇది పారదర్శకత, నమ్మకాన్ని నిర్ధారిస్తుంది.

వంటి సర్టిఫైడ్ ప్లాట్‌ఫామ్‌లను లేదా తో అనుబంధించిన ఇతర ప్లాట్‌ఫామ్‌లను ఎంచుకోండి.

మీకు మార్కెట్లో సరైన ధర లభించకపోతే, మీకు డబ్బు అవసరమైతే బంగారాన్ని అమ్మడం ఒక్కటే మార్గం కాదు. మీరు బంగారు రుణం ఎంపికను కూడా చూడవచ్చు. దీనిలో మీరు మీ బంగారాన్ని తాకట్టు పెట్టి వెంటనే నగదు పొందవచ్చు. తరువాత దానిని తిరిగి పొందవచ్చు. ఈ పద్ధతి మరింత సురక్షితమైనదని, అవసరమైనప్పుడు లాభదాయకమైన ఒప్పందంగా నిరూపించబడుతుందని నిపుణులు విశ్వసిస్తున్నారు.

# రైలు ఇంజిన్ అసలు పేరు ఏమిటో తెలుసా?
# చాలా మందికి తెలియని విషయం!





భారతీయ రైల్వేలు లోకోమోటివ్‌లలో అనేక మార్పులు చేశాయి. నైట్రోజన్‌తో నడిచే లోకోమోటివ్‌ను కూడా సిద్ధం చేశారు. హర్యానాలో దీని కోసం ఒక ప్లాంట్ నిర్మిస్తున్నారు. త్వరలో నైట్రోజన్ రైళ్లు కూడా నడుస్తాయి. సీఎన్‌జీ లోకోమోటివ్ కూడా తయారు చేశారు.. రైలులో ప్రయాణం సరదాగా ఉంటుంది. అందుకే చాలా మంది విమానంలో కాకుండా రైలులో ప్రయాణించడానికి ఇష్టపడతారు. ఇప్పుడు సెమీ హైస్పీడ్ రైలు అంటే వందే భారత్ ఎక్స్‌ప్రెస్ కూడా ప్రారంభమైంది. ఈ రైలు అత్యంత ఆధునిక రైలు. దీనిలో ప్రయాణించడం ఆనందాన్ని కలిగి ఉంది. అన్ని రకాల రైళ్లను వాటి గమ్యస్థానానికి తీసుకెళ్లడానికి ఇంజిన్ ప్రత్యేకమైనది. వేర్వేరు రైళ్లలో వివిధ రకాల ఇంజిన్లు అమర్చబడి ఉంటాయి. కానీ చాలా మందికి తెలియని విషయం ఏమిటంటే రైలు ఇంజిన్ అసలు పేరు ఏమిటి? చాలా మంది ఇంజిన్ పేరుతోనే తెలుసు.

**ఈ తప్పులు చేస్తే మీ క్రెడిట్ స్కోరు 100 పాయింట్లు తగ్గవచ్చు.. జాగ్రత్త!**

సాధారణ భాషలో దీనిని ఇంజిన్ అని పిలుస్తారు. కానీ రైల్వే మాన్యువల్ ప్రకారం.. దీనిని లోకోమోటివ్ అని పిలుస్తారు. సంక్షిప్తంగా దీనిని లోకో అని కూడా పిలుస్తారు. వ్యావహారిక భాషలో దీనిని ఇంజిన్ అని పిలుస్తారు కాబట్టి, సాధారణ ప్రజలు దీనిని ఇంజిన్ పేరుతో కూడా పిలుస్తారు. చాలా తక్కువ మందికి దాని అసలు పేరు తెలిసి ఉంటుంది. దాని అసలు పేరు తెలుసుకోవాలి. భవిష్యత్తులో ఎవరైనా మిమ్మల్ని అడిగితే, మీరు త్వరగా సమాధానం ఇవ్వవచ్చు. మరో సంచలనం సృష్టించేందుకు సిద్ధమవుతున్న అంబానీ.. జియో సర్‌ప్రైజ్! మోడీ సర్కార్ బంపర్ ఆఫర్..కేవలం 4 శాతం వడ్డీకే రూ. 3 లక్షల రుణం ఉల్లిపాయలు కోసేటప్పుడు కంటి నుంచి నీళ్లు రావద్దంటే ఏం చేయాలి? ఇలా చేస్తే ఏసీ విద్యుత్ బిల్లు సగానికి తగ్గించుకోవచ్చు: కేంద్రం 13 వేలకు పైగా లోకోమోటివ్‌లు: ప్రస్తుతం దాదాపు 13 వేల ప్యాసింజర్ రైళ్లు నడుస్తున్నాయి. గూడ్స్ రైళ్లను కూడా కలుపుకుంటే ఈ సంఖ్య 23 వేలకు చేరుకుంటుంది. ప్యాసింజర్ రైళ్లలో లోకల్ రైళ్లు, లు ఉన్నాయి. వీటికి ప్రత్యేక ఇంజిన్ లేదు. ఇంజిన్ కోచ్‌కు అనుసంధానించబడి ఉంటుంది. ఆధునిక రైలు వందే భారత్ ఈ కోవకు చెందినది. దేశంలో మొత్తం ఇంజిన్ల సంఖ్య 13 వేలకు పైగా ఉంది. ఎలక్ట్రిక్ లోకోమోటివ్‌గా.. భారతీయ రైల్వేలు నెమ్మదిగా జీరో కార్బన్ వైపు పయనిస్తున్నాయి. దీన్ని దృష్టిలో ఉంచుకుని డీజిల్ ఇంజన్లు నెమ్మదిగా విద్యుత్ ఇంజిన్లుగా మారుతున్నాయి. ప్రస్తుతం 10 వేలకు పైగా విద్యుత్, దాదాపు నాలుగు వేల డీజిల్ ఇంజన్లు ఉన్నాయి. ఈ విధంగా 63 శాతం ఇంజన్లు విద్యుత్. అలాగే 37 శాతం డీజిల్ ఇంజిన్లు ఉన్నాయి. లోకోమోటివ్‌లు కూడా.. భారతీయ రైల్వేలు లోకోమోటివ్‌లలో అనేక మార్పులు చేశాయి. నైట్రోజన్‌తో నడిచే లోకోమోటివ్‌ను కూడా సిద్ధం చేశారు. హర్యానాలో దీని కోసం ఒక ప్లాంట్ నిర్మిస్తున్నారు. త్వరలో నైట్రోజన్ రైళ్లు కూడా నడుస్తాయి. సీఎన్‌జీ లోకోమోటివ్ కూడా తయారు చేశారు. (ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ మొదటిసారిగా కంప్రెస్డ్ నేచురల్ గ్యాస్ తో నడుస్తున్న బహుళ యూనిట్లను ప్రవేశపెట్టింది. అత్యంత శక్తివంతమైన లోకోమోటివ్, దాని లక్షణాలు: భారతదేశంలో అత్యంత శక్తివంతమైన ఎలక్ట్రిక్ లోకోమోటివ్, 12,000 హార్స్‌పవర్. ఇది 6,000 టన్నులకు పైగా లాగగలదు. గరిష్టంగా గంటకు 120 కి.మీ వేగాన్ని అందుకుంటుంది. దీనిని బీహార్‌లోని మాధేపురాలో ఫ్రెంచ్ కంపెనీ ఆల్‌స్టోమ్‌తో నిర్మించారు. ఇది డెడికేటెడ్ ఫ్రైట్ కారిడార్ కోసం రూపొందించబడింది. అలాగే హెల్త్‌హబ్ టెక్నాలజీని కలిగి ఉంది. ఇది కండిషన్-బేస్డ్ మెయింటెనెన్స్‌ను అనుమతిస్తుంది.

# అదృష్టం అంటే ఇదే.. 30 ఏళ్ల క్రితం రూ.1లక్ష పెట్టుబడి పెడితే.. రూ.80 కోట్లు లాభం!




ఓ వ్యక్తికి ఇంట్లో బీరువాలో దాచిన పాత పేపర్ల రూపంలో ధనలక్ష్మి వరించింది. ఎప్పుడో 90%లో అతని తండ్రి కొన్న స్టాక్ మార్కెట్ షేర్ తాలూకు పేపర్లు ఇప్పుడు ఏకంగా కోట్ల ధర పలికాయి. అంతే ఒక్కసారిగా ఎగిరిగంతేశాడు. 30 ఏళ్ల తర్వాత సదరు షేర్ పేపర్ల మార్కెట్ విలువ ఒకటి కాదు రెండు కాదు ఏకంగా.. సౌరవ్ దత్తా అనే వ్యక్తి సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లో పెట్టిన పోస్టు ఒకటి ప్రస్తుతం వైరల్‌గా మారింది. అతని వివరాలు పూర్తిగా తెలియనప్పటికీ సౌరవ్ పోస్టు సర్వత్రా చర్చణీయాంశంగా మారింది. దీంతో ఈ పోస్టు ఏ మాత్రం అనుభవంలేని పెట్టుబడిదారుల దృష్టిని ఆకర్షించింది. సౌరవ్ తన దివంగత తండ్రి నుంచి స్టీల్ షేర్లను వారసత్వంగా పొందానని, ఇది ఊహించని విధంగా కోట్ల లాభం తెచ్చిపెట్టిందని పేర్కొంటూ ఎక్స్ ఖాతాలో శనివారం (జూన్ 7, 2025) పోస్ట్ చేశారు. 1990లలో కేవలం రూ.1 లక్షకు కొనుగోలు చేసిన ఈ షేర్లు 30 యేళ్ల తర్వాత ప్రస్తుతం దాదాపు రూ. 80 కోట్ల మార్కెట్ విలువకు పెరిగాయని తెలిపాడు. ఈ పోస్ట్ నెట్టింట వైరల్‌గా మారింది. ఈక్విటీ మార్కెట్లలో దీర్ఘకాలిక పెట్టుబడుల ప్రయోజనాలకు ఈ సంఘటన ఓ నిదర్శనం. సరైన సమయంలో నాణ్యమైన కంపెనీలలో పెట్టుబడి పెట్టడం దీర్ఘకాలంలో ప్రయోజనాలను అందిస్తుంది. నెటిజన్లు ఈ పోస్టుపై భిన్నంగా స్పందిస్తున్నారు. అధిక మంది దీర్ఘకాలిక పెట్టుబడులకు మద్దతు ఇస్తున్నారు. బలమైన వ్యాపారాలలో వాటాలను విక్రయించడానికి తొందరపడటం కంటే, పెట్టుబడిదారులు సమయానికి రాబడిని ఉత్పత్తి చేయడానికి అవకాశం ఇవ్వాలని ఓ నెటిజన్ అభిప్రాయపడ్డాడు. అయితే ప్రస్తుత టాపిక్ పెట్టుబడి గురించి మాత్రమే కాదు.. ఇది ఆర్థిక వారసత్వాలను నిర్మించడం గురించి కూడా అని ఒక నెటిజన్ పేర్కొన్నారు. కొనండి.. మర్చిపోండి.. అంటూ ఇంకో నెటిజన్, నాణ్యమైన స్టాక్‌లను కొనుగోలు చేయడం, రోజువారీ లావాదేవీలు విస్మరించడం అద్భుతాలు చేస్తుందని మరో నెటిజన్ కామెంట్ సెక్షన్‌లో పేర్కొన్నారు. స్టాక్ స్ప్లిట్‌లు, బోనస్ ఇష్యూలు, డివిడెండ్ చెల్లింపులు వంటి కార్పొరేట్ చర్యలు సంచిత ప్రభావం సంపద సృష్టికి గణనీయంగా దోహదం చేస్తాయని ఇంకొకరు రాసుకొచ్చారు. ఆమెకు 90.. అతడికి 95ఏళ్లు.. 70ఏళ్లుగా సహజీవనం!.. విచిత్ర ప్రేమ కథ అడవిలో 3 రోజులుగా ఆగి ఉన్నకారు.. దగ్గరికెళ్లి చూడగా షాకింగ్ సీన్! మేడిగడ్డ బ్యారేజీలో ఆరుగురు యువకుల గల్లంతు! అంతా 20 ఏళ్లలోపు వారే జూబ్లీహిల్స్ మాగంటి గోపీనాథ్ కన్నుమూత.. ఇక ప్రస్తుత స్టాక్ మార్కెట్‌లో స్టీల్ బలమైన ట్రాక్ రికార్డ్‌ను ప్రతిబింబిస్తుంది. గత షేర్ ధర రూ.1,004.50 వద్ద ముగిసింది. ఇది మునుపటి సెషన్ ముగింపు రేటు రూ.968.65కు 3.70% పెరుగుదలను సూచిస్తుంది. 1996లో కంపెనీ పబ్లిక్ లిస్టింగ్ అయినప్పటి నుండి %జీూఔ% స్టీల్ షేర్ విలువ ఏకంగా 4,865 శాతానికిపైగా పెరిగింది. అప్పట్లో షేర్లు ఒక్కొక్కటి కేవలం రూ.20 కంటే తక్కువ ధరకు ట్రేడ్ అయ్యేవి.

# ఈ ఆధార్ కార్డు 5 సంవత్సరాలు మాత్రమే చెల్లుతుంది.. ఎందుకో తెలుసా?




నేటి కాలంలో ఆధార్ కార్డు చాలా ముఖ్యమైన పత్రం. దేశంలోని దాదాపు ప్రతి పౌరుడి వద్ద ఆధార్ కార్డు ఉంటుంది. ఆధార్ కార్డు గుర్తింపు కార్డుగా పనిచేస్తుంది. దీనితో పాటు, భారతదేశంలో అనేక ప్రభుత్వ సౌకర్యాలు, పథకాలకు ఇది.. నవజాత శిశువుల నుండి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరికీ ఆధార్ కార్డు పొందడం చాలా ముఖ్యం.చేసుకోవడం చాలా ముఖ్యం. ఇది భారతీయ పౌరులకు గుర్తింపు కార్డుగా పనిచేస్తుంది. ఏది ఏమైనప్పటికీ, నేటి కాలంలో ఆధార్ కార్డు చాలా ముఖ్యమైన పత్రం. దేశంలోని దాదాపు ప్రతి పౌరుడి వద్ద ఆధార్ కార్డు ఉంటుంది. ఆధార్ కార్డు గుర్తింపు కార్డుగా పనిచేస్తుంది. దీనితో పాటు, భారతదేశంలో అనేక ప్రభుత్వ సౌకర్యాలు, పథకాలకు ఇది అవసరం. అటువంటి పరిస్థితిలో ఇంకా ఆధార్ కార్డు తీసుకోని వ్యక్తి చాలా అరుదు. కానీ సాధారణ ఆధార్ కార్డు కాకుండా, నీలి ఆధార్ కార్డు కూడా ఉందని మీకు తెలుసా..? దీనితో పాటు సాధారణ ఆధార్ కార్డుతో పాటు నీలి ఆధార్ కార్డును పొందడం కూడా అవసరం. దేశంలో 5 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలకు నీలి ఆధార్ కార్డులు జారీ చేస్తారు. కార్డును బాల్ ఆధార్ అని కూడా పిలుస్తారు. నీలి ఆధార్ కార్డును తయారు చేయడానికి బయోమెట్రిక్స్ అవసరం లేదు. ఈ బాల్ ఆధార్ కార్డులను బిడ్డ పుట్టిన సమయంలో జనన ధృవీకరణ పత్రం, తల్లిదండ్రుల ఆధార్ కార్డు ద్వారా తయారు చేస్తారు.

### రోజుకు కేవలం రూ.50 పెట్టుబడితో మీ చేతికి రూ. 35 లక్షలు

మరో సంచలనం సృష్టించేందుకు సిద్ధమవుతున్న అంబానీ.. జియో సర్‌ప్రైజ్! మోడీ సర్కార్ బంపర్ ఆఫర్..కేవలం 4 శాతం వడ్డీకే రూ. 3 లక్షల రుణం ఉల్లిపాయలు కోసేటప్పుడు కంటి నుంచి నీళ్లు రావద్దంటే ఏం చేయాలి? ఇలా చేస్తే ఏసీ విద్యుత్ బిల్లు సగానికి తగ్గించుకోవచ్చు: కేంద్రం బ్లూ ఆధార్ కార్డ్ చెల్లుబాటు: ఈ బ్లూ ఆధార్ కార్డును భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ కూడా జారీ చేస్తుంది. ఇది 12 అంకెల ప్రత్యేక సంఖ్య. ఈ నీలి రంగు ఆధార్ కార్డు 5 సంవత్సరాలు లేదా అంతకంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లల కోసం జారీ చేస్తారు. ఈ ఆధార్ కార్డు 5 సంవత్సరాలు చెల్లుతుంది. దీని తరువాత ఈ ఆధార్ కార్డును అప్‌డేట్ చేయాలి. ఈ నీలి రంగు ఆధార్ కార్డును 5 సంవత్సరాల వయస్సు తర్వాత ఉపయోగించలేరు. ఈ ఆధార్ కార్డులో పిల్లల ఫోటో మాత్రమే ఉంటుంది.

**రైలు ఇంజిన్ అసలు పేరు ఏమిటో తెలుసా? చాలా మందికి తెలియని విషయం!**

**బ్లూ ఆధార్ కార్డు కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోండి:**

ఆన్‌లైన్‌లో నీలిరంగు ఆధార్ కార్డు పొందడానికి మీరు ముందుగా వెబ్‌సైట్‌ను సందర్శించాలి. దీనిలో తల్లిదండ్రులు ఆధార్ రిజిస్ట్రేషన్‌లో పిల్లల అవసరమైన సమాచారాన్ని ఇవ్వడంతో పాటు వారి నంబర్‌ను నమోదు చేయాలి. రిజిస్ట్రేషన్ ప్రక్రియ కోసం నమోదు కేంద్రాన్ని బుక్ చేసుకోవాలి. ఇక్కడ తల్లిదండ్రుల ఆధార్ కార్డు, చిరునామా రుజువు, పిల్లల జనన ధృవీకరణ పత్రం వంటి అవసరమైన పత్రాలను తనిఖీ చేస్తారు. దీని తర్వాత ఆధార్ కార్డు 60 రోజుల్లోపు జారీ చేస్తారు అధికారులు. ఇది పోస్ట్ ద్వారా ఇచ్చిన చిరునామాకు అందుతుంది. 5 సంవత్సరాల తర్వాత దీనిని అప్‌డేట్ చేసుకోవాలి.

# భారతదేశంలో త్వరలో స్టార్ లింక్ సేవలు కిట్ ధర తెలిస్తే షాక్




భారతదేశంలో డేటా వినియోగం భారీగా ఉంటుంది. ముఖ్యంగా దేశంలో జియో రాకతో ప్రతి ఒక్కరికీ ఇంటర్నెట్ అనేది తప్పనిసరి అవసరంగా మారింది. అయితే ఏళ్లుగా భారతీయులు ఎలోన్ మస్క్ తీసుకొచ్చిన స్టార్ లింక్ సేవలపై ఆసక్తి చూపుతున్నారు. ఈ నేపథ్యంలో త్వరలోనే స్టార్ లింక్ సేవలు దేశంలో అందుబాటులోకి రానున్నాయని నిపుణులు చెబుతున్నారు. ఎలోన్ మస్క్‌కు చెందిన స్టార్ లింక్ భారతదేశంలో ఉపగ్రహ కమ్యూనికేషన్ (సాట్కామ్) సేవలకు లైసెన్స్ పొందింది. స్టార్ లింక్‌కు 15 నుంచి 20 రోజుల్లో ట్రయల్ స్పెక్ట్రం మంజూరు చేసే అవకాశం ఉంది. అయితే భారతీయ వినియోగదారులు స్టార్‌లింక్ సేవలను పొందేందుకు ఎంత ఖర్చు చేయాలి? అని ఆలోచిస్తున్నారు. గతంలో నెలకు రూ.3,000-రూ.7,000 వరకు ఉంటుందని నిపుణులు అంచనా వేయగా ప్రమోషనల్ అన్‌లిమిటెడ్ డేటా ప్లాన్‌లతో ప్రారంభమవుతుందని 10 డాలర్ల కంటే తక్కువగా స్టార్ లింక్ సేవలను పొందవచ్చని తెలుస్తుంది. అంటే భారతీయ కరెన్సీలో దాదాపు రూ.850 మాత్రమే. అయితే స్టార్‌లింక్ సేవలను భారతదేశంలో నిర్ణీత మొత్తంలో అందుబాటులోకి తీసుకొస్తారని గతంలో అంచనా వేయగా, ఇప్పుడు సాంప్రదాయ బ్రాడ్‌బ్యాండ్ సేవలతో పోటీ పడేలా అందరికీ అందుబాటులోకి తీసుకొచ్చే అవకాశం ఉందని చెబుతున్నారు. వినియోగదారులు ప్లాన్ ధరతో సంబంధం లేకుండా స్టార్‌లింక్ హార్డ్‌వేర్ కిట్‌ను కొనుగోలు చేయాల్సి ఉంటుంది. ఇందులో శాటిలైట్ డిష్, వైఫై రూటర్ ఉంటాయి. ఈ కిట్ ధర రూ.20,000 నుంచి రూ.35,000 వరకు ఉంటుందని అంచనా. స్టార్ లింక్ సేవలను యాక్సెస్ చేయడానికి ఒకేసారి పెట్టుబడి అవసరం అవుతుంది. అయితే ఈ గణాంకాలు ఊహాజనితమైనవి ఎందుకంటే కంపెనీ ఇంకా అధికారికంగా భారతదేశం కోసం దాని తుది ధరల నిర్మాణాన్ని ప్రకటించలేదు. స్టార్‌లింక్ భూమికి కేవలం 550 కి.మీ ఎత్తులో ఉన్న తక్కువ భూమి కక్ష్యలో ఉపగ్రహాల సమూహాన్ని నిర్వహిస్తుంది. సాంప్రదాయ జియోస్టేషనరీ ఉపగ్రహాల కంటే చాలా దగ్గరగా వేగవంతమైన ఇంటర్నెట్ సదుపాయాన్ని అందిస్తుంది. స్టార్ లింక్ సేవలు ఇప్పటికే 70 కి పైగా దేశాల్లో అందుబాటులో ఉన్నాయి. ప్రపంచవ్యాప్తంగా అత్యంత మారుమూల, విపత్తు-ప్రభావిత ప్రాంతాలకు విస్తరించాలని లక్ష్యంగా భారత్‌లో స్టార్ లింక్ సేవలను అందుబాటులోకి తీసుకురావాలని భావిస్తున్నారు. స్పేస్‌ఎక్స్ ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా దాదాపు 7,000 ఎల్ఈఓ ఉపగ్రహాలను మోహరించింది. వీటి సంఖ్యను 40,000 కు పెంచాలని లక్ష్యంగా పెట్టుకుంది. సంఘర్షణ ప్రాంతాల నుంచి విపత్తు ప్రభావిత ప్రాంతాల వరకు అత్యంత మారుమూల, సవాలుతో కూడిన భూభాగాలలో కూడా ఇంటర్నెట్ సదుపాయాన్ని కల్పిస్తుంది. అయితే స్టార్ లింక్‌కు దేశంలో ముందస్తు స్పెక్ట్రమ్ ఛార్జీలు ఉండకపోవచ్చని నిపుణులు చెబుతున్నారు. స్టార్‌లింక్ వంటి సేవలకు ఆర్థిక ప్రవేశ అడ్డంకిని సులభతరం చేసేలా ట్రాయ్ ఈ తరహా చర్యలు తీసుకుంది.

# ఏంటి తమ్ముడు ఈ గోల హీరోయిన్లతో ట్రైలర్ డేట్ అనౌన్స్‌మెంట్!

ఇటీవల టాలీవుడ్ మూవీ ప్రమోషన్లలో డిఫరెంట్‌గా ట్రై చేస్తున్నారు. అందరికంటే



కాస్త భిన్నంగా చేస్తూ ఆడియన్స్‌ను ఆకట్టుకుంటున్నారు. తాజాగా నితిన్ హీరోగా నటిస్తోన్న చిత్రం 'తమ్ముడు' మేకర్స్ అదే అలానే ట్రై చేశారు. గతంలో మూవీ రిలీజ్ డేట్‌ను అనౌన్స్ చేసేందుకు కొత్తగా ట్రై చేశారు. తాజాగా ట్రైలర్ అపేడేట్ ఇ?చ్చేందుకు మరోసారి అదే స్టైల్‌నే ఫాలో అయ్యారు. హీరోయిన్లు హడావుడి చేస్తూ ట్రైలర్ డేట్ ప్రకటించారు. దీనికి సంబంధించిన వీడియోను నిర్మాణ సంస్థ సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. ఆ వీడియోలో 'నేను అడగడం వల్లే ఈ మూవీ రిలీజ్ డేట్ ప్రకటించారు. ఇప్పుడు ట్రైలర్ విషయంలోనూ అంతే' అంటూ వర్ష బొల్లమ్మ ఫోన్‌లో మాట్లాడుతూ కనిపించింది. అయితే మేము చెప్తాం అంటూ అక్కడే ఉన్న హీరోయిన్ సప్తమీ గౌడ, స్వాసిక చెబుతారు. ఈ మాట విన్న లయ అసలు మీరిద్దరు ఎవరు? అని ప్రశ్నిస్తుంది. వేరే సినిమాలో నటించి.. తమ్ముడు అనుకున్నారా? అంటూ వర్ష బొల్లమ్మ నవ్వులు పూయిస్తుంది. చివర్లో డైరెక్టర్ ఎంట్రీ ఇచ్చి.. ఏంటి మీ గోల? మీ డౌట్స్ క్లారిఫై అవ్వాలంటే ట్రైలర్ చూడండి అని అనడంతో వీడియో ముగుస్తుంది. టాలీవుడ్ హీరో నితిన్ హీరోగా నటిస్తోన్న తమ్ముడు ట్రైలర్‌ను జూన్ 11న సాయంత్రం 5 గంటలకు విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. కాగా.. ఈ సినిమాలో సప్తమి గౌడ, లయ, వర్ష బొల్లమ్మ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమాకు శ్రీరామ్ వేణు దర్శకత్వం వహించారు. ఈ మూవీ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. ఈ చిత్రంలో సౌరభ్ సచ్‌దేవా, హరి తేజ, శ్రీకాంత్ అయ్యంగార్, టెంపర్ వంశీ, చమ్మక్ చంద్ర కీలక పాత్రల్లో నటించారు.



# ఆకట్టుకునేలా 'అఖండ 2' టీజర్

బాలకృష్ణ, బోయపాటి కాంబోలో వచ్చిన 'అఖండ' సూపర్ హిట్. 2021 డిసెంబరులో రిలీజైన ఈ సినిమాకు ప్రస్తుతం సీక్వెల్ తీస్తున్నారు. షూటింగ్ చాలావరకు పూర్తి చేశారు. జూన్ 10న అంటే రేపటి రోజున బాలకృష్ణ పుట్టినరోజు. ఈ సందర్భంగా తాజాగా టీజర్ రిలీజ్ చేశారు. తొలి భాగానికి ఏ మాత్రం తగ్గకుండా ఈసారి కూడా సినిమాని ప్లాన్ చేస్తున్నారు. టీజర్ చూస్తుంటే ఆ విషయం అర్థమవుతోంది. తొలి భాగంతో పోలిస్తే ఈసారి బాలకృష్ణ లుక్‌లో చిన్నపాటి మార్పులు చేశారు. పొడవాటి జుత్తుతో పాటు పొడుగు గడ్డంతో బాలకృష్ణ సరికొత్తగా కనిపించారు. మంచు కొండల్లో ఆయన్ని పరిచయం చేస్తూ.. ఓ ఫైట్ సీన్ చూపించారు. 'నా శివుడి అనుమతి లేనిదే ఆ యముడైనా కన్నెత్తి చూడడు. నువ్వు చూస్తావా? అమాయకుల ప్రాణాలు తీస్తావా?' అంటూ విలన్‌కి వార్నింగ్ ఇచ్చే ఓ డైలాగ్ కూడా ఉంది. మంచు కొండల్లో బాలయ్య నడుచుకుంటూ వస్తున్న విజువల్స్ కాస్త కృత్రిమంగా అనిపించాయి. అలానే విలన్ ఎవరనేది రివీల్ చేయలేదు. ఎప్పటిలానే తమన్ తన బ్యాక్ గ్రౌండ్ స్కోర్‌తో ఆకట్టుకున్నాడు. సెప్టెంబరు 25న సినిమాని థియేటర్లలోకి తీసుకొస్తున్నట్లు ప్రకటించారు. మరి అది తేదీకి పవన్ 'ఓజీ' కూడా రిలీజ్ కానుంది. ఇద్దరూ వస్తారా? లేదంటే ఎవరైనా తప్పుకొంటారా అనేది చూడాలి? ఈ సినిమాకు బోయపాటి దర్శకుడు కాగా.. 14 రీల్స్ సంస్థతో పాటు బాలకృష్ణ చిన్న కూతురు తేజస్విని ఓ నిర్మాతగా వ్యవహరిస్తోంది. 'అఖండ' నుంచి సక్సెస్ ట్రాక్‌లోకి వచ్చిన బాలయ్య.. తర్వాత వీరసింహారెడ్డి, భగవంత్ కేసరి, డాకు మహారాజ్ చిత్రాలతో వరస హిట్స్ అందుకున్నారు. తాజాగా రిలీజైన 'అఖండ 2' టీజర్ చూస్తుంటే మరోసారి ప్రేక్షకుల్ని అలరించడం ఖాయమనిపిస్తోంది.

# పరువాలతో పిచ్చెక్కిస్తున్న ప్రగ్యాజైస్వాల్





# కవలలను టార్గెట్ చేసి చంపే సైకో కిల్లర్.. ఓటీటీలో ఇంటెన్స్ క్రైమ్ థ్రిల్లర్..

ఎప్పటిలాగే ఈ వారం కూడా థియేటర్లలో పలు కొత్త సినిమాలు రిలీజవుతున్నాయి. అలాగే ఓటీటీలోనూ పలు కొత్త సినిమాలు, వెబ్ సిరీస్ లు స్ట్రీమింగ్ కు రానున్నాయి. ఈ వారం ఓటీటీల విషయానికి వస్తే.. సమంత శుభం, మలయాళం సినిమా జింఖానా, అలాగే రానా నాయుడు లాంటి ఆసక్తికర సినిమాలు,వెబ్ సిరీస్ లు స్ట్రీమింగ్ కు వస్తున్నాయి. అయితే వీటితో పాటు ఓ ఇంట్రెస్టింగ్ క్రైమ్ థ్రిల్లర్ మూవీ కూడా స్ట్రీమింగ్ కు వస్తోంది. గత నెలలో థియేటర్లలో విడుదలైన ఈ సినిమాకు సూపర్ రెస్పాన్స్ వచ్చింది. సస్పెన్స్, థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ పుష్కలంగా ఉండడంతో ఈ సినిమా జనాలకు బాగా నచ్చేసింది. ఒక పట్టణంలో సీరియల్ కిల్లింగ్స్ జరుగుతూ ఉంటే వాటిని అడ్డుకునేందుకు పోలీసులు ఎలాంటి ప్లాన్ వేశారు అనేది ఈ మూవీలో చక్కగా చూపారు. ఇక ఐఎమ్‌డీబీ కూడా ఈ సినిమాకు 7.9 రేటింగ్ ఇవ్వడం విశేషం. సినిమా కథ విషయానికి వస్తే.. వైజాగ్‌లో వరుస హత్యలు జరుగుతుంటాయి. తొలుత ఈ కేసును ఏసీసీ డీల్ చేస్తాడు. అయితే విచారణ మధ్యలోనే అతనికి యాక్సిడెంట్ అవుతుంది. దీంతో సిన్సియర్ పోలీసాఫీసర్ అయిన హీరో చేతికి ఈ కేసు వస్తుంది. ఈ హత్యల విచారణలో విస్తుపోయే విషయాలు వెలుగులోకి వస్తాయి. చనిపోయినవారంతా కవలలు అని, ఇద్దరిలో ఒకరిని మాత్రమే చంపుతున్నారని హీరో తెలుసుకుంటాడర. మరి ఈ హత్యలు చేస్తున్న సీరియల్ కిల్లర్ ఎవరు? ట్విన్స్‌లో ఒకరిని మాత్రమే ఎందుకు చంపుతున్నాడు? వారితో సీరియల్ కిల్లర్‌కు ఉన్న సంబంధం ఏంటి? పోలీసులు ఈ కేసును సాల్వ్ చేశారా? చివరకు హంతకుడిని పట్టుకున్నారా? లేదా? అనేది తెలియాలంటే ఈ సినిమా చూడాల్సిందే. ఈ ఇంటెన్స్ ఇన్వెస్టిగేషన్ థ్రిల్లర్ మూవీ పేరు లెవెన్. నవీన్ చంద్ర హీరోగా నటించాడు. రియా హరి, శశాంక్, అభిరామి తదితరులు ఈ చిత్రంలో కీలక పాత్రలు పోషించారు. లోకేశ్ అజిల్స్ దర్శకత్వం వహించారు. ఏఆర్ ఎంటర్‌టైన్ మెంట్ బ్యానర్‌పై అజ్మల్ ఖాన్, రేయా హరి నిర్మించారు. మే 16న థియేటర్లలో విడుదలైన ఈ సినిమాకు మంచి రెస్పాన్స్ వచ్చింది. ఇప్పుడీ సినిమా ఓటీటీలోకి వస్తోంది. ప్రముఖ తెలుగు ఓటీటీ ప్లాట్ ఫామ్ ఆహా లో13 నుంచి లెవెన్ సినిమా స్ట్రీమింగ్ కానున్నట్లు తెలుస్తోంది. క్రైమ్ ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ చిత్రాలను ఇష్టపడేవారికి లెవన్ ఒక మంచి ఛాయిస్ అని చెప్పవచ్చు.

Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad "office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332